అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 23-4-2024
సంపుటి : 10 సంచిక : 113 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50



కేసీఆర్‌ను బండకేసి కొట్టాం.. మోడీనీ అలాగే చేయాలి

ప్రాణహిత, కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తాం

- సీసీఐ, చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తాం
- జీవన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవి
- బిడ్డ బెయిల్ కోసం ఐదు సీట్లు తాకట్టు పెట్టిన కేసీఆర్
- దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో ఉండాలి.. రాముడి పేరుతో ఎన్నాళ్లు ఓట్లడుగుతారు? : ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్ జనజాతర సభల్లో సీఎం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి/నిజామాబాద్‌సిటీ/ హైదరాబాద్ సిటీ బ్యూరో

"ప్రధాని మోడీ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం వెళ్లగక్కుతున్నారు.. ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారు.. ఈ ప్రభుత్వం కూలిపోతే కోట్లాది మంది పేదలకు నష్టం జరుగుతుంది.. ప్రాణహిత, కుప్టి ప్రాజెక్టులు నిర్మిస్తాం.. సీసీఐని తెరిపిస్తాం.. సెప్టెంబర్ 17లోపు నిజామాబాద్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తాం.. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టాం.. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని కూడా అలాగే చేసి సాగనంపాలి.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభల్లో సీఎం ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు బీజేపీ, బీఆర్‌ఎస్‌ల వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

మూతపడే ప్రమాదంలో ఉన్న ఆర్టీసీ సంస్థను కాపాడి 50వేల మంది కార్మికుల కుటుంబాలను ఆదుకున్నామని చెప్పారు. తాము అమలు చేస్తున్న పథకాలను చూసి కడుపు మండిన మోడీ, కేసీఆర్ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో కేసీఆర్ ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టలేదని.. తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.25,500కోట్లు కేటాయించిందని చెప్పారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో ఎందుకు అమలు చేయలేదని అంటున్నారని.. పదేండ్ల పాలనలో పథకాలు అమలు చేయని కేసీఆర్‌ను ఏం చేయాలో ఆలోచించాలని ఓటర్లకు సూచించారు. కేసీఆర్‌ను గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బండకేసి కొట్టారని..రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని అలాగే ఓడించాలని కోరారు. ప్రధాని మోడీ ప్రజలను మోసం చేశారని, బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించలేదని అన్నారు. గుజరాత్‌కు బుల్లెట్‌ప్రూఫ్ రైలు, ...6లో


ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడానికి మందిర నిర్మాణం ఒక సాధనంగా ఉపయోగపడుతుందని బీజేపీ తొలుత భావించింది. కానీ అది ఫలించేలా లేదు. తొలిదశ పోలింగులో తక్కువ ఓటింగ్ శాతం నమోదు కావడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎన్డీయే యేతర పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలతో పోలిస్తే ఎన్డీయే సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలలోనే ఓటింగ్ శాతం బాగా తక్కువగా నమోదైందని, తమ జీవనానికి సంబంధించిన అంశాలకే ఓటర్లు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని దీనివల్ల అర్థమవుతోంది. బీజేపీ నాయకులు, కార్యకర్తల్లో సైతం ఎక్కడా ఉత్సాహం కన్పించడం లేదు. ఈ పరిస్థితుల్లో సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు కష్టమేనని బీజేపీ నాయకత్వానికి అర్థమైపోయింది. అందుకే తన అమ్ముల పొది నుండి మరోసారి మతం కార్డును బయటికి తీసింది. తీవ్రమైన అసహనాన్ని ప్రదర్శిస్తూ ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తోంది. రాజస్థాన్‌లో ఆదివారం నాటి ప్రధాని ఎన్నికల ప్రసంగం దీని తీవ్రతకు అద్దం పడుతోంది.

అసహనం 'బుసలు కొట్టింది

ముమ్మాటికీ కోడ్ ఉల్లంఘనే

రాజస్థాన్‌లో ముస్లింలపై విషం చిమ్మిన మోడీ

- బహు సంతానం కలిగిన సమాజమంటూ ఛీత్కారం
- చొరబాటుదారులంటూ నిందలు
- ప్రధాని వెబ్‌సైటులో కానరాని ఆంగ్ల అనువాద పాఠం
- అభ్యంతరకర పదాలు అదృశ్యం



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్నది సుస్పష్టం. రాజస్థాన్‌లోని భన్‌స్వారా ప్రాంతంలో ఆదివారం నాడు గిరిజనులను ఉద్దేశించి ఆయన చేసిన ఎన్నికల ప్రసంగం ముస్లింలపై విషం చిమ్మింది. గిరిజనుల సంపదను దేశంలోని ముస్లింలకు దోచిపెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. అంతటితో ఆగకుండా బహు సంతానాన్ని కలిగిన సమాజంగా ముస్లింలను అభివర్ణిస్తూ వారిని కించపరిచారు. గిరిజన ఓట్లపై కన్నేసిన మోడీ, గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి ఆయనను కూడా వివాదంలోకి లాగారు. ఒకవేళ కాంగ్రెస్‌ను ఎన్నుకుంటే గిరిజనుల సంపదను 'చొరబాటుదారుల'కు ధారాదత్తం చేస్తుందని హెచ్చరించారు. మైనారిటీ ముస్లింలను బీజేపీ నేతలు తరచూ చొరబాటుదారులుగా అభివర్ణిస్తుంటారన్న విషయం తెలిసిందే. అయితే ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు ...3లో

ఆయనది విషం చిమ్మే భాష

- మోడీ వ్యాఖ్యలపై మండిపడిన రాహుల్
- ఈసీతో కాంగ్రెస్ బృందం భేటీ
- 16 ఫిర్యాదులందజేత

వివరాలు 3లో

నో కామెంట్...

- ప్రధాని ప్రసంగంపై ఈసీ సమాధానం ఇదే 3లో..
- కమిషన్ స్వతంత్రతపై కమ్ముకుంటున్న నీలినీడలు



మోడీపై కఠిన చర్యలు తీసుకోండి

- సుప్రీంకోర్టు, ఈసీకి సీపీఐ(ఎం) విజ్ఞప్తి

వివరాలు 3లో



కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

- మే 2కు రిజర్వ్ చేసిన ట్రయల్ కోర్టు
- ఈడీ కేసులో నేడూ వాదనలు
- కవితను టెర్రరిస్ట్‌గా, కరుడు గట్టిన నేరస్తురాలిగా ట్రీట్ : కవిత లాయర్ సింఘ్వి

వివరాలు 13లో



కేజ్రీవాల్‌ను పరీక్షించేందుకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఆయనకు అవసరమైన వైద్యాన్ని అందించాలి
- జైలు అధికారులకు రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశం

వివరాలు 13లో



రేపు ఇంటర్ ఫలితాలు

- ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న బుర్రా వెంకటేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఆదేరోజు ఉదయం 11 గంటలకు ...13లో

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయకపోతే..

రాజీనామా చేస్తావా?

సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

- రైతుబంధే పూర్తిగా ఇవ్వలేదు.. రుణమాఫీ ఎలా చేస్తారంటూ ఎద్దేవా
- రేవంత్‌రెడ్డి అంటే మాటల కోతలు.. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు
- హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపు



నవతెలంగాణ-కొండాపూర్

ఆగస్టు 15లోపు రూ.39వేల కోట్ల రైతు రుణమాఫీ చేయకపోతే పదవికి రాజీనామా చేస్తావా అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో ...13లో

వాడవాడలా సీపీఐ(ఎం) ర్యాలీలు

భువనగిరి అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

- బీజేపీ మూడోసారి అధికారంలోకొస్తే దేశాన్నే అమ్మేస్తుంది
- అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- ఎర్రజెండాకు పూర్వవైభవం : ముదిరెడ్డి



నవతెలంగాణ-మునుగోడు/చండూరు

పేదల పక్షపాతి, ఎర్రజెండా ముద్దుబిడ్డ.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోరుతూ కార్యకర్తలు, నేతలు కళాకారుల బృందాలతో కలిసి వాడవాడలా జనాన్ని కదిలిస్తున్నారు.. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండా చరిత్రను పోరాటాల గడ్డపై పునరావృతం చేయడానికి కార్మికులు, కర్షకులు ప్రచారంలో ముందుకు కదులుతున్నారు. సోమవారం మునుగోడు, చండూరు మండలాల్లో ర్యాలీలుగా బయలుదేరి ...13లో

మోడీ ద్వేషపూరిత ప్రసంగంపై వెల్లువెత్తుతున్న జనాగ్రహం

ఈసీకి లేఖ రాసిన 2200 మందికి పైగా పౌరులు

- ప్రధానిపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థన



న్యూఢిల్లీ : దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మతాల మధ్య వైషమ్యాలు తీసుకొచ్చేలా ప్రధాని మోడీ ప్రసంగించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన వ్యాఖ్యల పట్ల ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఆయన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ)ని ఉల్లంఘించినందుకు మోడీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 2200 మంది పౌరులు భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కి లేఖ సమర్పించారు. ఆదివారం రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో మోడీ ప్రసంగించారు. అక్కడ కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై ఆరోపణలు చేశారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే పౌరుల సంపదను 'చొరబాటుదారులు', ఎక్కువ సంతానం కలిగిన వారికి పంచాలంటున్నదని ఆరోపించారు. "ఇప్పటికే ఉన్న విభేదాలను తీవ్రతరం చేసే, పరస్పర ద్వేషాన్ని సృష్టించే, మతపరమైన, భాషాపరమైన వివిధ కులాలు, వర్గాల మధ్య ఉద్రిక్తతలను కలిగించేలా ఎలాంటి కార్యక్రమంలోనైనా పార్టీ, అభ్యర్థి ఏ పాల్గొనకూడదని ఎంసీసీ స్పష్టంగా చెప్తున్నది. మోడీ రాజస్థాన్‌లో చేసిన ప్రసంగం.. భారత రాజ్యాంగాన్ని గౌరవించే లక్షలాది మంది ప్రజల మనోభావాలకు భంగం కలిగించింది" అని పౌర బృందం లేఖలో పేర్కొన్నది. ప్రసంగం ప్రమాదకరమైనదనీ, భారత్‌లోని ముస్లింలపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "ప్రధాని నిర్మొహమాటంగా కోడ్ ఉల్లంఘించారు. కేవలం 'మత భావాలను' ఆకర్షించడమే కాకుండా ఒక వర్గంపై హిందువులలో ద్వేషాన్ని రెచ్చగొట్టటం, తీవ్రతరం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రపంచంలో 'ప్రజాస్వామ్య మాతృమూర్తి'గా భారత ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీస్తుంది" అని లేఖ వివరించింది. ఇలాంటి ...13లో

సూరత్ లోక్‌సభ స్థానం బీజేపీ కైవసం

నామినేషన్ల ఉపసంహరణ

- ఎంపీగా ముఖేశ్ దలాల్ ఏకగ్రీవ ఎన్నిక



న్యూఢిల్లీ: 2024 లోక్‌సభ ఎన్నికల్లో సూరత్ నియోజకవర్గ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నిలేశ్ కుంభాని నామినేషన్ పత్రాలను జిల్లా రిటర్నింగ్ అధికారి సౌరభ్ పర్గి తోసిపుచ్చారు. సంతకాల్లో తేడాలు ఉన్న కారణంగా నిలేశ్ అఫడివిట్‌ను కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ సబ్‌స్టిట్యూట్‌గా నామినేషన్ వేసిన సురేశ్ పదసాలా పత్రాలు కూడా చెల్లనట్లుగా ...6లో

పశ్చిమ బెంగాల్‌లో 25,753 మంది ఉపాధ్యాయుల తొలగింపు

- 2016 ఎస్‌ఎల్‌ఎస్‌టి రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేసిన కోల్‌కత్తా హైకోర్టు
- సుప్రీంకోర్టుకు వెళ్తాం : మమతా బెనర్జీ



కోల్‌కత్తా : పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రస్థాయి నియామక పరీక్ష (ఎస్-ఎల్‌ఎస్‌టి) 2016 ద్వారా నియమించబడిన 25,753 మంది ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని తొలగిస్తూ కోల్‌కత్తా హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజిత, ...13లో

ఆర్‌ఆర్‌ఆర్ ఫైనల్..!

ఖమ్మం లోక్‌సభ టిక్కెట్‌పై పూర్తైన కాంగ్రెస్ కసరత్తు

- బెంగళూరులో ఖర్గే సమక్షంలో..మంత్రులు భట్టి,పొంగులేటి, తుమ్మల చర్చలు
- ఎవరికిచ్చేది ప్రకటిస్తామన్న అధ్యక్షులు
- రఘురాంరెడ్డిని ఫైనల్ చేసినట్టు సమాచారం
- రాత్రి లేదా నేడు అధికారిక ప్రకటన





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ టిక్కెట్‌పై నెలకొన్న పీటముడి వీడే సమయం ఆసన్నమైంది. అభ్యర్థి ఎవరనేది సోమవారం రాత్రి లేదా మంగళవారం అధికారిక ప్రకటన చేస్తామని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే జిల్లా మంత్రులకు సూచించారని తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి తనయుడు రామసహాయం రఘురాంరెడ్డి (ఆర్‌ఆర్‌ఆర్) అభ్యర్థిత్వాన్ని అధిష్టానం ఇప్పటికే ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. ఎన్నికల నామినేషన్ల సమయం ఆసన్నమవుతుండటంతో అభ్యర్థిత్వాన్ని తేల్చక తప్పని స్థితిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క సోమవారం బెంగళూరు వెళ్లారు. పార్టీ అధ్యక్షులు ఖర్గే సమక్షంలో ఇరువురు ఉమ్మడిగా.. ...3లో

తాగునీటి సరఫరా పట్ల
అప్రమత్తంగా ఉండాలి

సీఎస్ శాంతికుమారి ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వేసవి నేపథ్యంలో వచ్చే నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్, నీటిపారుదల, పంచాయితీరాజ్ శాఖల అధికారులతో సీఎస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎం ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలనీ, ఆయా ప్రాంతాల్లో



ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలని చెప్పారు. అలాగే మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు సైతం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నాగార్జునసాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే ప్రారంభమైందనీ, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని సీఎస్‌కు వివరించారు. తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. సీడీఎంఏ దివ్య మాట్లాడుతూ మంచినీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నామనీ, లీకేజీలు ఏవైనా ఉంటే వెంటనే సరిచేస్తున్నామని సీఎస్‌కు చెప్పారు. .

ప్రతి మున్సిపాల్టీలో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామనీ, నీటి సరఫరాలో చిన్న అంతరాయం లేకుండా చూస్తున్నామన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిషోర్, పంచాయత్ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, జలమండలి ఎండీ బీ సుదర్శన్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

చాలా మంది సీఎంలను చూశాం

- రేవంత్ రెడ్డినీ కొన్ని రోజులు చూస్తాం : పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామనీ, సీఎం రేవంత్ రెడ్డిని కూడా కొన్ని రోజులు చూస్తామని బీఆర్ఎస్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. సీఎంగా ఎవరున్నా...బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దౌర్భాగ్యపు మాటలు, అబద్ధపు ప్రచారాలు, గ్యారంటీలపై నోరెత్తని సీఎం దేవుళ్లపై ప్రమాణం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో తమ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నించిన బీజేపీ వల్లే.... కాంగ్రెస్ ప్రభుత్వానికి ముప్పు అని అంటే దానికీ రేవంత్ వక్రభాష్యం చెప్పారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కూల్చబోతున్నదంటూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రాగానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సిగ్గు లేకుండా రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పాలనలో వక్ఫ్ భూముల అన్యాక్రాంతం
- డాక్టర్ చిరుమళ్ల రాకేష్ కుమార్

కాంగ్రెస్ పాలనలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని బీఆర్ఎస్ నేత డాక్టర్ చిరుమళ్ల రాకేష్ కుమార్ ఆరోపించారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ నాంపల్లిలో వక్ఫ్ భూమిలో ఉన్న పెద్ద భవనాన్ని ప్రయివేటు వ్యక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. ముస్లిం అనాథ పిల్లల కోసం కేసీఆర్ కష్టపడి నిర్మించిన అనీస్ ఉల్ గుర్బాను కాంగ్రెస్ ప్రభుత్వం వేరే అవసరాల కోసం వినియోగిస్తుండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో చదరపు అడుగు స్థలాన్ని కేవలం రూ.5కే లీజు కు ఇచ్చారని చెప్పారు. మైనారిటీ విద్యా సంస్థలను అనీస్ ఉల్ గుర్బా ప్రాంగణానికి తరలించాల్సిన అవసరమే లేదని స్పష్టం చేశారు. నిజాం కాలం నుంచి ఓ చరిత్ర ఉన్న ప్రదేశపు ప్రాధాన్యతను గుర్తించి అనాథల కోసమే ఆ భవనాన్ని కేటాయించి, లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కాలంలో నిర్మించిన వాటిని దొంగలపాలు చేయొద్దని కోరారు. గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మైనారిటీలు ప్రజలు కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

నాలుగు రోజుల్లో ఐదు సభలు

- నేడు నాగర్ కర్నూల్‌లో సీఎం రేవంత్ పర్యటన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి నుంచి వరుసగా నాలుగు రోజుల పాటు ఐదు సభల్లో పాల్గొననున్నారు. తొలుత మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం కొడంగల్‌లో నిర్వహించే ఎన్నికల సభలో పాల్గొన్న అనంతరం, సాయంత్రం నాగర్ కర్నూల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి ప్రచారంలో పాల్గొంటారు. 24న సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ నామినేషన్ ర్యాలీ అనంతరం, సాయంత్రం వరంగల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. 25న చేవెళ్ల నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. 26న జహీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఈ రకంగా ఆయన నాలుగు రోజుల్లో మొత్తం ఐదు పార్లమెంట్ నియోజక వర్గాల్లో సీఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

బీజేపీపై కాంగ్రెస్ గ్లోబల్ ప్రచారం

- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడీ మూడోసారి ప్రధాని అయితే రాజ్యాంగం మారుస్తారంటూ కాంగ్రెస్ బీజేపీపై గోబెల్స్ ప్రచారం చేస్తోందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జు ఖర్గే, మాజీ మంత్రి చిదంబరం లాంటి కాంగ్రెస్ నేతలు తమ పార్టీపై విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ పాలలోనే రాజ్యాంగాన్ని వంద సార్లు మార్చారని గుర్తు చేశారు. ఇలాంటి వాస్తవాలను పక్కన పెట్టి రాజ్యాంగంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారనీ, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీఏఏపై కూడా ఆ పార్టీ నేతలు తప్పుడు



ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాకిస్థాన్ లాంటి కొన్ని ముస్లీం దేశాల్లో అక్కడి హిందూ మైనార్టీలకు రక్షణలేకుండా పోయిందనీ, ఆ దేశాల నుంచి వలస వచ్చే హిందువుల రక్షణ కోసమే సీఏఏ తెచ్చామే తప్ప ఇక్కడి ముస్లీంలను ఇబ్బంది పెట్టేందుకు కాదని పేర్కొన్నారు.

ఇండియా కూటమి గెలిచేది లేదు, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయిందనీ, ఆ పార్టీ ఖాతా కూడా తెరవదని అన్నారు.

ఓయూ ఫండ్స్ స్వాహా కేసులో ఆరుగురికి ఊరట



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన రూ.1.18 కోట్లను దుర్వినియోగంపై 1993 నాటి కేసులో ఆరుగురు సిబ్బందికి హైకోర్టు తీర్పు ద్వారా ఊరట లభించింది. వారికి జైలు శిక్ష విధిస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. నిధుల దుర్వినియోగానికి సంబంధించి బ్యాంక్ సిబ్బందిని ఒక్కరిని కూడా విచారించలేదనీ, ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్ష్యం నిందితుడి నేరాన్ని నిరూపించేలా ఉండాలని తెలిపింది. వేరే ఉద్యోగులతో కలసి డైరెక్టర్ గోపాలన్ ప్రింటింగ్ మెటీరియల్ కొనుగోలు వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగిందని వర్సిటీ రిజిస్ట్రార్ 1993లో ఏసీబీకి ఫిర్యాదు చేశారు. రూ.1.18 కోట్ల విలువ చేసే ప్రింటింగ్ సామగ్రి, స్టేషనరీ కొనుగోలు అక్రమాల కేసులో ఏసీబీ 11 మందిపై చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రింటింగ్ ప్రెస్ చీఫ్ ప్రాసెస్ ఆపరేటర్ బాలమల్లేశ్వర్‌రావు, కంపోసిటర్ జి.చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అన్వర్, జి.దామోదర్, మిషన్ మ్యాన్ కె.ఎల్. రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ వి.సత్యనారాయణలకు ఏసీబీ కోర్టు 2007లో శిక్ష విధించింది. దీనిని వాళ్లంతా హైకోర్టులో సవాల్ చేయడంతో ఏసీబీ కోర్టు తీర్పును రద్దు చేస్తూ జస్టిస్ కె.సురేందర్ తీర్పు చెప్పారు.

సీఎంను కలిసిన సివిల్స్ టాపర్ అక్షయ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సివిల్స్-2023లో ఆల్ ఇండియా స్థాయిలో196వ ర్యాంకు సాధించిన ఎడవెల్లి అక్షయ్‌కుమార్ సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసారు.

పట్టుదలతో చదివి సివిల్స్ టాపర్‌గా నిలవడం పట్ల సీఎం ఈ సందర్భంగా అక్షయ్‌ను అభినందించారు. వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండకు చెందిన అక్షయ్ బీటెక్‌లో కెమికల్ ఇంజినీరింగ్ చేశారు. క్యాంపస్ ఇంటర్వ్యూలోనే దుబాయిలోని కంపెనీలో రూ.40 లక్షల ప్యాకేజీతో వచ్చిన ఉద్యోగాన్ని వదులుకుని సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు.

టెట్‌కు 48,582 మంది టీచర్ల దరఖాస్తు

- మిగిలిన 2.37 లక్షల మంది నిరుద్యోగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్ సర్వీసు టీచర్లు 48,582 మంది దరఖాస్తు చేశారు. ఉపాధ్యాయ పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) మార్గదర్శకాలను జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో పదోన్నతికి అర్హులైన ఉపాధ్యాయులు టెట్‌కు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 9,756 మంది, పేపర్-2 మ్యాథమెటిక్స్‌కు 22,369 మంది, సోషల్ స్టడీస్‌కు 16,457 మంది కలిపి 48,582 మంది ఉపాధ్యాయులున్నారు. రాష్ట్రంలో 1.04 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో నాలుగు వేల మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (జీహెచ్‌ఎం) ఉన్నారు. వారికి టెట్ అవసరం లేదు. మిగిలిన లక్ష మందిలో సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణులయ్యారు. ఇంకా 70 వేల మంది ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణత కావాల్సి ఉన్నది. వారిలో 48,582 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్‌కు 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారిలో పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,428 మంది ఉన్నారు. దరఖాస్తు చేసిన వారిలో ఇన్ సర్వీసు టీచర్లు 48,582 మంది ఉంటే, మిగిలిన వారు 2,37,804 మంది నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులున్నారు. వచ్చేనెల 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.



కేరళ అభివృద్ధి పథంలో..
టీఎం థామస్ ఐజాక్

- ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయే పథకాల రూపకల్పనకు ఆద్యుడు
- పత్తనంతిట్ట సీపీఐ(ఎం)అభ్యర్థిగా పోటీ

- జె.జగదీష్, నవతెలంగాణ


కేరళలోని పత్తనంతిట్ట లోక్‌సభ అభ్యర్థి టీఎం థామస్ ఐజాక్‌కి కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన, ఉత్సుకత ఎప్పుడూ ఉంటుంది. ఏ ప్రజా సమస్యనైనా కార్మిక వర్గ దృక్పథంతోనే చూస్తారు. జ్ఞాన సముపార్జన ఆయన జీవన విధానం. కాబట్టి ఉపాధ్యాయ-విద్యార్థి సంబంధం ఎల్లప్పుడూ ఆయనతోనే ఉంటుంది. అందువల్ల దేశ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయి. వేలాది మంది గృహిణుల ఆర్థిక స్వావలంబనకు దారితీసిన ప్రాజెక్టులు కుటుంబశ్రీ, జానకీయసూత్రం వంటి వాటితో ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపోయేలా చేశారు. కేరళ అభివృద్ధి పథంలో సాధించిన విజయాల వెనుక టీఎం థామస్ ఐజాక్ ఉన్నారు. గొప్ప ఆర్థికవేత్తగా, ఉపన్యాసకునిగా, అనేక గ్రంథాల రచయితగా, గొప్ప నిర్వాహకుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు.

కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కెఐఎఫ్బీఐ)తో రాష్ట్రంలో రూ.80 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల తయారీకి కూడా ఆయన నాయకత్వం వహించారు. ఆయన నిర్వహిస్తున్న ఏకేజీ స్టడీ రీసెర్చ్ సెంటర్ మైగ్రేషన్ కాన్ క్లేవ్‌తో పాటు, పత్తనంతిట్ట జిల్లాలో ఐదు వేల మందికి ఉపాధి కల్పించేందుకు అవసరమైన చర్యలతో ముందుకు సాగుతోంది. 20 ఏండ్లుగా శాసన సభ్యుడిగా కొనసాగుతున్నప్పటికీ తొలిసారిగా పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పదేండ్లపాటు రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ప్లానింగ్ కమిటీ మెంబర్‌గా కూడా పనిచేశారు. ఆయన 2001-06లో మరారికుల్, 2011-16లో అలప్పుజ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. రెండు నియోజకవర్గాల్లోనూ లెక్కలేనన్ని వినూత్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చేపట్టే ప్రాజెక్టులన్నీ సామాన్యులకు ఏ విధంగా మేలు చేకూరుస్తాయన్న దానిపైనే దృష్టి సారిస్తున్నారు.

మహారాజాస్ కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ తరువాత ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. ఆయన తిరువనంతపురంలోని సెంటర్ ఫర్ స్టడీస్‌లో ఫెలోగా కూడా ఉన్నారు. ఇప్పుడు సీడీఎస్, జీఐఎఫ్టీలో హానరరీ ఫెలోగా ఉన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు థామస్ ఐజాక్ ప్రస్తుతం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు.



అసహనం బుసలు కొట్టింది



(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మోడీ వివాదాస్పద వ్యాఖ్యల ఆంగ్ల అనువాదం ఆయన వ్యక్తిగత వెబ్‌సైటులో కన్పించడం లేదు. రాజస్థాన్‌లోని జలోర్, భన్స్వారాలో మోడీ చేసిన ప్రసంగాల ఆంగ్ల అనువాదాన్ని ఆయన అధికారిక వెబ్‌సైటులో ఉంచారు. రెచ్చగొట్టేలా మోడీ చేసిన ప్రసంగ సారాంశాన్ని చివరి పేరాలో పొందుపరిచారు. అయితే అందులో చొరబాటుదారులు, ముస్లింలు, అధిక సంతానం కలిగిన వారు...వంటి పదాలు లేకుండా జాగ్రత్త పడ్డారు. 'కాంగ్రెస్ పార్టీ మన తల్లులు, సోదరీమణుల మంగళసూత్రాలను సైతం లాక్కొని ముస్లింలకు ఇస్తుంది' అనే రెచ్చగొట్టే వ్యాఖ్యను కూడా తొలగించారు.

నరేంద్ర మోడీని బలమైన నాయకుడిగా చూపేందుకు ఈ వెబ్‌సైట్ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తుంటుంది. కానీ మోడీ చేసే వివాదాస్పద ప్రసంగాలను మాత్రం దీనిలో అప్‌లోడ్ చేయరు. జలోర్‌లో మోడీ హిందీలో చేసిన ప్రసంగాన్ని యధాతథంగా వెబ్‌సైటులో పెట్టారు. భన్స్వాడాలో చేసిన ప్రసంగ భాగాలు మాత్రం కన్పించడం లేదు. ఈ వెబ్‌సైటును సందర్శించే వారికి మోడీ విద్వేషపూరిత ప్రసంగం కన్పించదు. హిందీ భాష తెలిసిన వారు మాత్రమే వీడియోలో కన్పించే పదాలను అర్థం చేసుకోగలుగుతారు. సోమవారం మధ్యాహ్నం వరకూ మోడీ వెబ్‌సైట్ ఛానల్ ఆ ప్రసంగాన్ని అప్‌లోడ్ చేయలేదు. మోడీ ప్రసంగంపై పలువురు రాజకీయ పరిశీలకులు ఆశ్చర్యాన్ని, అసమ్మతిని వ్యక్తం చేశారు. ఎందుకంటే ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత ఆయన ఇప్పటి వరకూ తన ఎన్నికల ప్రసంగాలలో హిందూ ఓట్ల కోసం ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ఇంత నేరుగా ఎప్పుడూ మాట్లాడలేదు.

అప్పటి నుండే విద్వేషం

గుజరాత్‌లో 2002లో జరిగిన అల్లర్ల సమయంలో మోడీ ఇచ్చిన ఓ ప్రకటనను ఇప్పుడు అందరూ గుర్తు చేసుకుంటున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ముస్లింలకు సహాయ శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ఆయన నిరాకరించారు. 'మేము ఇద్దరం...మాకు పాతిక మంది' అని నమ్మే ఓ సమాజానికి ఈ శిబిరాలు సంతాన కేంద్రాలుగా మారడం తనకు ఇష్టం లేదని ఆయన కరాఖండీగా చెప్పారు. ఆనాడు మత ఘర్షణల్లో బాధితులైన ముస్లింలకు వ్యతిరేకంగా ఆయన విద్వేషాలను ఎలా రెచ్చగొట్టారో ఇప్పుడు కూడా భన్స్వారాలో అదే పని చేశారు. ముస్లిం శరణార్థులను చొరబాటుదారులుగా అభివర్ణించారు. ఆయన ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టానికి ఇది విరుద్ధంగా ఉంది. ఈ చట్టం దేశంలోని ముస్లిమేతర శరణార్థులను స్వాగతించడమే కాకుండా వారికి భారత పౌరసత్వాన్ని కల్పిస్తామని గ్యారంటీ ఇచ్చింది.

నో కామెంట్...

- ప్రధాని ప్రసంగంపై ఈసీ సమాధానం ఇదే
- కమిషన్ స్వతంత్రతపై కమ్ముకుంటున్న నీలినీడలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ పర్యటనలో తన వాక్చాతుర్యాన్ని మరోసారి ప్రదర్శించారు. మతాల మధ్య మరోసారి విద్వేషాలను పెంచేందుకు ప్రయత్నించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీ కనబరచిన వ్యవహార శైలిని ఇప్పుడు రాజకీయ పరిశీలకులు గుర్తు చేసుకుంటున్నారు. మత విద్వేషాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ పేరు తెచ్చుకున్నారని ప్రతిపక్షాలు తరచుగా ఆరోపిస్తుంటాయి. రాజస్థాన్‌లో చేసిన ప్రసంగం మళ్లీ ఆ ఆరోపణలను గుర్తుకు తెస్తోంది. మోడీ ప్రసంగంపై ప్రతిపక్షాలు, రాజకీయ విశ్లేషకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ మాత్రం మౌనాన్ని వీడడం లేదు.

మోడీ ప్రసంగంపై మాట్లాడాల్సిందిగా సోమవారం ఉదయం నుండి పలువురు మీడియా ప్రతినిధులు పదేపదే ప్రశ్నించినప్పటికీ ఎన్నికల కమిషన్ ప్రతినిధి నుండి ఒకే ఒక సమాధానం వస్తోంది. అదేమిటంటే 'వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తున్నాము'. ఎన్నికల కమిషన్ ఇంతకుముందు శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేకు నోటీసు ఇచ్చింది. ఆయన తన ఎన్నికల ప్రచారంలో ఉపయోగించిన 'హిందూ', 'జై భవాని' పదాలను ఉపసంహరించుకోవాలని సూచించింది. అయితే అందుకు ఉద్ధవ్ నిరాకరించారు. ముందుగా మోడీకి నోటీసు పంపాలని ఈసీకి సలహా ఇచ్చారు.

అన్నీ ఉల్లంఘనలే

పౌర సమాజ సంస్థలు, ఏడీఆర్ ఎన్నికల పరిశీలకుడు జగదీప్ చక్రవరి ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఓ ఫిర్యాదు పంపారు. మోడీ ప్రసంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తోందని, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123 (3), (3ఏ), 125 సెక్షన్లకు కూడా విరుద్ధంగా ఉన్నదని ఆయన అందులో తెలిపారు. ఐపీసీ సెక్షన్ 153-ఏను కూడా ఇది ఉల్లంఘిస్తోందని వివరించారు. ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనందున ఎలాంటి కాలయాపన లేకుండా వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. అయితే ఇప్పటికే దీనిపై వ్యాఖ్యానించేందుకు నిరాకరించిన ఈసీ, ఏవైనా చర్యలు తీసుకుంటుం దా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. సాక్షాత్తూ ప్రధానమంత్రే హిందూ ఓట్లను దండుకోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తుంటే వాటిని విస్మరిస్తుందా అనేది కూడా చూడాల్సి ఉంది. ఏది ఏమైనా తన స్వతంత్రతపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. తద్వారా ప్రజల దృష్టిలో దానిపై కొంత నమ్మకం ఏర్పడుతుంది.

ఆయనది విషం చిమ్మే భాష

- మోడీ వ్యాఖ్యలపై మండిపడిన రాహుల్
- ఈసీతో కాంగ్రెస్ బృందం భేటీ
- 16 ఫిర్యాదులందజేత

న్యూఢిల్లీ : రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన విద్వేషపూరిత ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే మోడీ కొత్త ఎత్తుగడలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఆయనది విషం చిమ్మే భాష అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి ప్రధాన సమస్యలను ఎదుర్కొంటుంటే మోడీ మాత్రం అంతా బాగానే ఉన్నదని చెబుతున్నారని సోమవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ ఎద్దేవా చేశారు.

కాగా మోడీపై కాంగ్రెస్ పార్టీ మరోసారి ఈసీకి ఫిర్యాదు చేసింది. ప్రధాని వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ఆయన హోదాకు అవి తగవని తెలిపింది. అభిషేక్ మనుసింఘ్వీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఈసీతో సమావేశమైంది. వివాదాస్పద వ్యాఖ్యలు చేయవద్దని మోడీకి సూచించాలని కోరింది. ఇదిలావుండగా ప్రధాని మోడీపై కాంగ్రెస్ పార్టీ మరో 16 ఫిర్యాదులు కూడా అందజేసింది. వీటిపై విచారణ జరపాలని, అధికార బీజేపీపై చర్యలు తీసుకోవాలని కోరింది.

మోడీపై కఠిన చర్యలు తీసుకోండి

- సుప్రీంకోర్టు, ఈసీకి సీపీఐ (ఎం) విజ్ఞప్తి

న్యూఢిల్లీ : రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ఎన్నికల ప్రసంగంపై సీపీఐ (ఎం) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మోడీపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును, ఎన్నికల కమిషన్‌ను కోరింది. మోడీ వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ మౌనాన్ని ఆయన ప్రశ్నించారు. 'మోడీ వ్యాఖ్యలు దారుణం. ఎన్నికల కమిషన్ మౌనం మరింత దారుణం. రెచ్చగొట్టేలా సాగిన మోడీ ప్రసంగం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనే. విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కూడా ఇది ఉల్లంఘిస్తోంది. ఇది కఠిన చర్యలకు, కోర్టు ధిక్కరణకు యోగ్యమైనది' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు.

'ఘర్షణలు రేకెత్తించేలా ఉన్న మోడీ ప్రసంగాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలి. ఆయనకు కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేసి, ఆ తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలి' అని ఏచూరి కోరారు.

కానరాని 'నారీ శక్తి'

మోడీ పాలనలో పెరిగిన లింగ అసమానతలు

- పేద గర్భిణులకు లభించని ఆరోగ్య సేవలు
- పాఠశాల విద్యకు దూరమవుతున్న బాలికలు
- ఉపాధి అవకాశాలూ అంతంతే
- పెరుగుతున్న నేరాలు



న్యూఢిల్లీ : దేశ జనాభాలో యాభై శాతంగా ఉన్న మహిళలు ఇంటి పనికే పరిమితమైతే విజయాలు ఎలా సాధించగలమని గత సంవత్సరం మార్చిలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రశ్నించారు. పోయిన ఏడాది మన దేశంలో జరిగిన జీ-20 సదస్సులో కూడా 'మహిళల నేతృత్వంలో అభివృద్ధి' పై చర్చ జరిగింది. అయితే పాలకుల మాటలకు, చేతలకు ఏ మాత్రం పొంతన ఉండదని గణాంకాలు రుజువు చేస్తున్నాయి. 2022లో విడుదలైన లింగ అసమానతల సూచికలో 193 దేశాల్లో భారత్ 108వ స్థానంలో నిలిచింది.

దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మహిళలు, బాలికల పరిస్థితిని 'న్యూస్‌లాండ్రీ' పోర్టల్ అధ్యయనం చేసింది. గర్భిణులైన పేద మహిళల ఆరోగ్య పరిరక్షణపై పాలకులు ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదు. పేద కుటుంబాల్లో జన్మించిన బాలికలు సెకండరీ స్థాయిని దాటి చదువుకోవడం లేదు. డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతున్నప్పటికీ 16-18 సంవత్సరాల మధ్య వయసున్న బాలికల్లో ప్రతి ఐదుగురిలో ముగ్గురు ఇప్పటికీ పాఠశాల విద్యకు నోచుకోవడం లేదు. ఇక ప్రతి ఐదుగురు మహిళల్లో ముగ్గురికి ఉపాధి లేదు. మహిళలపై నేరాల సంఖ్య పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు.

ఆరోగ్య సేవలకు దూరంగా...

2005-06, 2019-20 మధ్య కాలంలో గర్భిణుల ఆరోగ్య సేవలు మెరుగుపడిన మాట వాస్తవం. అయితే పేద మహిళలకు ఈ సేవలు సరిగా అందడం లేదు. ప్రతి నలుగురు పేద మహిళల్లో ఒకరు ఆరోగ్య కేంద్రంలో పురుడు పోసుకోవడం లేదు. వారిలో చాలా మందికి ఇప్పటికీ ఇంటి వద్దే కాన్పు జరుగుతోంది. పేదలైన గర్భిణుల్లో 42శాతం మంది మాత్రమే వైద్య పరీక్షల నిమిత్తం నాలుగు లేదా అంతకంటే ఎక్కువ సార్లు ఆస్పత్రులకు వెళుతున్నారు. ధనికుల పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటోంది. సంపన్న మహిళలు తరచూ ఆస్పత్రుల్లో ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ, అక్కడే శిశువుకు జన్మనిస్తున్నారు.

పడిపోతున్న లింగ నిష్పత్తి

2014-2020 మధ్యకాలంలో గర్భిణుల మరణాల సంఖ్య తగ్గింది. లక్ష మంది శిశువులకు జన్మనిస్తున్న మహిళల్లో కేవలం 97 మంది మాత్రమే మృత్యువాత పడుతున్నారు. ఆరు సంవత్సరాల కాలంలో గర్భిణుల మరణాలు పాతిక శాతం మేర తగ్గాయి.కానీ అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న మరణాల నిష్పత్తితో పోలిస్తే ఈ ఆరేండ్లలో మన దేశంలో గర్భిణుల మరణాల్లో కేవలం మూడు శాతం తగ్గుదల మాత్రమే కన్పిస్తోంది. 2014-15లో ప్రతి వెయ్యి మంది బాలురకు 918 మంది బాలికలు జన్మించగా 2022 నాటికి ఆ సంఖ్య 934కు పెరిగింది. అయితే బీహార్, హర్యానా, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి పెద్ద రాష్ట్రాల్లో 2021-22లో లింగ నిష్పత్తి పడి పోయింది. బీహార్‌లో ప్రతి వెయ్యి మంది బాలురకు అతి తక్కువగా 898 మంది బాలికలు జన్మించారు. హర్యానా (920), ఢిల్లీ, నాగాలాండ్ (924), గుజరాత్ (927) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మిజోరంలో మాత్రం అత్యధికంగా ప్రతి వెయ్యి మంది బాలురకు 994 మంది బాలికలు జన్మించగా సిక్కిం (981), కేరళ (968) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

అందని ద్రాక్షలా విద్య

సెకండరీ, హయ్యర్ సెకండరీ స్థాయి విద్యలో బాలికల ప్రవేశాలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ 2021-22లో 14-16 సంవత్సరాల మధ్య వయసున్న బాలికల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు పాఠశాలలో చేరలేదు. అదేవిధంగా 16-18 సంవత్సరాల మధ్య వయస్కుల్లో ప్రతి ఐదుగురిలో ఇద్దరు పాఠశాల విద్యకు నోచుకోలేదు.

నేరాలు-ఘోరాలు...

జాతీయ నేర రికార్డుల బ్యూరో సమాచారం ప్రకారం 2015 నుండి మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. 2012లో దేశ రాజధానిలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన (నిర్భయ కేసు) తర్వాత మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు పెరిగాయి. నిందితుల అరెస్టులు, వారికి విధించిన శిక్షలు దుండగులపై ఏ మాత్రం ప్రభావం చూపలేకపోతున్నాయి. 2015లో ప్రతి లక్ష మంది మహిళల్లో 53.9 మందిపై నేరాలు జరగ్గా 2022 నాటికి ఆ రేటు 66.4కు పెరిగింది. ముఖ్యంగా తగిన వయసు రాకుండానే వివాహాలు చేసుకున్న బాలికలపై ఇలాంటి దాష్టీకాలు, అకృత్యాలు ఎక్కువగా జరిగాయి. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల కారణంగా వారికి ఉద్యోగాలు కల్పించేందుకు యాజమాన్యాలు విముఖత ప్రదర్శిస్తున్నాయని మీడియాలో వార్తలు వస్తున్నాయి.

ఉద్యోగాలు అంతంత మాత్రమే

దేశంలో మహిళా ఉద్యోగుల సంఖ్యలో ఏ మాత్రం పెరుగుదల కన్పించడం లేదు. మహిళల్లో కేవలం 37శాతం మంది మాత్రమే ఉద్యోగాలు చేస్తున్నారు. అంటే దీనర్థం ప్రతి ఐదుగురిలో ముగ్గురి కంటే ఎక్కువ మంది పని చేయకపోవడమో లేదా పని కోసం వెతక్కపోవడమో జరుగుతోంది. 2017-18లో మహిళల్లో కేవలం 23.3శాతం మంది మాత్రమే ఉద్యోగులు. 2022-23 నాటికి అది 37శాతానికి పెరిగింది. మహిళల్లో నిరుద్యోగ రేటు తగ్గుతున్నప్పటికీ అది ఆశించిన స్థాయిలో లేదు.

ఆర్ఆర్ఆర్ ఫైనల్..!

(మొదటి పేజీ తరువాయి)

వేర్వేరుగా చర్చలు జరిపారు.

భార్య కోసం భట్టి.. తమ్ముడు, వియ్యంకుని కోసం పొంగులేటి

ఇద్దరు మంత్రులు తాము సూచించిన పేర్లనే ఫైనల్ చేయాలని పట్టుబట్టారు. ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తన భార్య మల్లు నందినికి టిక్కెట్ ఇవ్వాల్సిందిగా కోరారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి పేరు ప్రతిపాదించారు. లేదంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు తన వియ్యంకుడు రామసహాయం రఘురాంరెడ్డి పేరు ఖరారు చేసినా తనకు అభ్యంతరం లేదనట్టుగా మంత్రి పొంగులేటి విన్నవించుకున్నట్టు సమాచారం. ఇద్దరు మంత్రులతో సుమారు రెండు గంటల పాటు చర్చల అనంతరం పార్టీ అధ్యక్షులు తాము సోమవారం రాత్రి లేదా మంగళవారం అభ్యర్థి పేరును వెల్లడిస్తామని సూచించడంతో హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. ఇదే సమయంలో మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావునూ సంప్రదించినట్టు వార్తలు వచ్చాయి. అధిష్టానం నిర్ణయం తీసుకున్న వ్యక్తికి మద్దతిస్తానని తెలిపినట్టు సమాచారం.

గెలుపుపై ఆశలతోనే మంత్రుల పట్టు..

కాంగ్రెస్ బలంగా ఉన్న ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకుంటే గెలుపు 'నల్లేరుపై నడకేనని' భావించి ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తమ కుటుంబసభ్యులకు ఇప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ముగ్గురు మంత్రుల పోటీ నేపథ్యంలో మినిస్టర్ల కుటుంబీకుల్లో ఎవరికీ ఇవ్వబోమని అధిష్టానం తేల్చిచెప్పడంతో తెరమీదకు స్థానికులు, స్థానికేతరుల పేర్లు వచ్చాయి. ఈలోగా కాంగ్రెస్ ఓవర్ కాన్ఫిడెన్స్ కొంపముంచే పరిణామాలు ఉత్పన్నమయ్యే స్థితి కనిపించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యేమార్గంగా రామసహాయం రఘురాంరెడ్డి పేరును తెరమీదకు తెచ్చారు. మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమే కావడం, జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చేగొమ్మ రఘురాంరెడ్డి స్వస్థలం కావడంతో ఆయన పేరును ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది.

గతం నుంచే రామసహాయానికి పోటీపై ఆసక్తి..

గతంలోనే అనేక పర్యాయాలు రామసహాయం రఘురాంరెడ్డి కాంగ్రెస్ తరపున టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేశారు. 1985లో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 1989, 1991లో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా,దీంతోపాటు వరంగల్ జిల్లాలోనే రెండు అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జిగా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో 2012లో రాజ్యసభ, 2014లో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని ఆశించారు. 2014లో పాలకుర్తి, 2018లో పాలేరు అసెంబ్లీ టిక్కెట్ కోసం ప్రయత్నించారు. 2023లో కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చినా వియ్యంకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోసం వదులుకున్నారు.

స్వస్థలం పాలేరు నియోజకవర్గమే..

రామసహాయం రఘురామ్‌రెడ్డిది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమే. ఆయన తల్లిదండ్రులు సురేందర్‌రెడ్డి, జయమాల దంపతులది కూసుమంచి మండలం చేగొమ్మ. 1961 డిసెంబర్ 19న రఘురాంరెడ్డి వీరికి జన్మించారు. నిజాం కళాశాలలో బీకామ్, పీజీ డిప్లొమా పూర్తి చేశారు. వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆయన తండ్రి సురేందర్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు, వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యే, ఎంపీగా ఎన్నికయ్యారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ నర్సింహారావు కుటుంబాలతోనూ వీరి కుటుంబానికి సాన్నిహిత్యం ఉంది. రఘురాంరెడ్డికి ఇద్దరు కుమారులు. వీరిలో పెద్దకుమారుడు వినాయక్‌రెడ్డి సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ పెద్ద కుమార్తె ఆశ్రితను వివాహం చేసుకోగా.. చిన్నకుమారుడు అర్జున్‌రెడ్డికి మంత్రి పొంగులేటి కుమార్తె స్వప్నరెడ్డిని ఇచ్చి వివాహం చేశారు.

బీఆర్ఎస్ అభ్యర్థి నామతోనూ సత్సంబంధాలు..

బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుతోనూ రఘురాంరెడ్డి కుటుంబానికి సత్సంబంధాలు న్నాయి. హైదరాబాద్‌లో వారి ఇండ్లు పక్కనే ఉండటం, ఇద్దరూ ఒకే జిల్లాకు చెందిన వారు కావడంతో మంచి అనుబంధం ఉంది. గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో నామ గెలుపు కోసం సురేందర్‌రెడ్డి కృషి చేసిన సందర్భాలు ఉన్నాయి.



ప్రణతి | సాయి లాస్య | చంద్ర

ఏపీ టెన్త్ ఫలితాల్లో
శ్రీచైతన్య విజయభేరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ మేరకు శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముగ్గురు విద్యార్థులు తన్నీరు ప్రణతి, సిహెచ్‌విఎస్ చంద్ర, పరిమి సాయి లాస్య అత్యధిక మార్కులు 598 సాధించి విజయ కేతనం ఎగరవేశారని తెలిపారు. ఆరుగురు విద్యార్థులు రెండో అత్యధిక మార్కులు 597తోపాటు 15 మంది విద్యార్థులు 596 మార్కులు, 31 మంది 595 మార్కులు, 524 మంది 590 మార్కులు, 2,353 మంది 580 ఆపైన మార్కులు సాధించారని వివరించారు. మ్యాథ్స్ సబ్జెక్టులో వందకు వంద మార్కులు సాధించిన విద్యార్థులు 3,370 మంది, సైన్స్ సబ్జెక్టులో వందకు వంద మార్కులు సాధించిన విద్యార్థులు 945 మంది, తెలుగు సబ్జెక్టులో వందకు వంద మార్కులు సాధించిన వారు 1,745 మంది కలిపి మొత్తం 7,394 మంది వందకు వంద మార్కులు సాధించారని పేర్కొన్నారు. శ్రీచైతన్యలో 98.9 శాతం ఉత్తీర్ణత నమోదైందనీ, 132 బ్రాంచులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాయని తెలిపారు.

ఏపీ పది ఫలితాల్లో
నారాయణ జైత్రయాత్ర


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర కొనసాగింది. 2023-24 ఫలితాల్లో ఎప్పటిలాగే ఆ సంస్థ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. నారాయణ విద్యార్థి సాయి మనస్వి ఎస్ఎస్‌సీ చరిత్రలోనే 599 అత్యధిక మార్కులతో రికార్డు నెలకొల్పింది. 598, 597 మార్కులతో ఆ తర్వాత ర్యాంకులను కూడా సంస్థ దక్కించుకుంది. గణితం సబ్జెక్ట్‌లో 100కు 100 శాతం మార్కులను 15.3 శాతం విద్యార్థులు సాధించినట్టు నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. 64 శాతం బ్రాంచీలలో 100 శాతం పాస్ పర్సెంటేజ్ సాధించినట్టు వివరించారు. ఏటేటా నారాయణ విద్యాసంస్థలు తమ ఫలితాలను తామే అధిగమిస్తున్నాయని వారు గుర్తు చేశారు. గ్రేడ్ పాయింట్ నుంచి మార్కుల వరకు అన్నింటా తమ సంస్థ అత్యుత్త ఫలితాలను సాధిస్తున్నదని పేర్కొన్నారు. పటిష్ట ప్రణాళిక, ఉపాధ్యాయుల అంకుఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. సీవో, స్పార్క్, ఒలంపియాడ్, మెడి స్పార్క్ తదితర అత్యుత్తమ విధానాలతో భోధన చేయడం వల్లే తమ విద్యార్థులు అన్నింటా ముందు వరుసలో నిలుస్తున్నారని కొనియాడారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు.

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో కార్పొరేట్లకే ప్రయోజనం

- జీడీపీలో శ్రామికవర్గం భాగస్వామ్యం ఎక్కడుందో ఆలోచించాలి
- కార్మికులు ఐక్యంగా ఉండి.. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి : సెమినార్‌లో నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థలోకి చేరినా.. దేశంలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ఆర్థిక వ్యవస్థ మెరుగుపడలేదు.. అదానీ, అంబానీల ఆదాయం మాత్రమే పెరిగిందని నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్ అన్నారు. 2027 నాటికి 5 లక్షల కోట్ల డాలర్లతో ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని అభివృద్ధి చేస్తామని మోడీ ప్రభుత్వం చెబుతున్నా.. దానివల్ల కార్పొరేట్ శక్తులకే ఉపయోగం కానీ.. శ్రామిక వర్గానికి ఎలాంటి ఉపయోగమూ లేదన్నారు. సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గోల్కొండ చౌరస్తాలోని ఆ సంఘం కార్యాలయంలో "పార్లమెంట్ ఎన్నికలు-కార్మికవర్గ కర్తవ్యం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాభాస్కర్ మాట్లాడుతూ.. మోడీ బ్రహ్మాండంగా పెరుగుతుందన్న జీడీపీలో ప్రజలందరి ఆదాయం పెరుగుదల ఉండదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దేశంలో పదేండ్లలో బ్యాంకుల ప్రయివేటీకరణతోపాటు బ్యాంకులు, ఎల్ఐసీ, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలే ఇవ్వలేదన్నారు. మరోవైపు ప్రభుత్వరంగ సంస్థలు ప్రయివేటు వారి చేతికి వెళ్లిపోతున్నాయన్నారు. కాంట్రాక్టు, క్యాజువల్ ఉద్యోగాలే తప్ప.. పర్మినెంట్ ఉద్యోగాలు లేవన్నారు. సామాన్యుల జీవితాలు ఇలా ఉన్నప్పుడు జీడీపీలో శ్రామికవర్గం భాగస్వామ్యం ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. మోడీ సర్కారు చెబుతున్న జీడీపీతో పేదలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలతో కాంట్రాక్టు ఉద్యోగాల సంఖ్య పెరగడంతోపాటు వేతనాల మీద పెట్టే ఖర్చు తగ్గుతోందని చెప్పారు. సరళీకృత ఆర్థిక విధానాలు ఘోరంగా విఫలమయ్యాయని పలువురు అర్థశాస్త్రవేత్తలు చెబుతున్నారని, ఈ ఆర్థిక విధానాలు తీసుకొచ్చిన అమెరికా ఇప్పుడు రక్షిత ఆర్థిక వ్యవస్థను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ విధానాలు చూపే మోడీ.. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదన్నారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందన్నారు. కానీ దేశంలోని వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లు కేవలం మోడీ గొప్పతనాన్ని ప్రమోట్ చేసే పనిలో ఉన్నాయని విమర్శించారు. తాజాగా దేశంలో 190 పార్లమెంట్ స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మోడీ సర్కారు ఓడిపోతుందని స్పష్టంగా తెలుస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ నిస్సిగ్గుగా ప్రజల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలకు తెరలేపిందన్నారు.

ఢిల్లీలో నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రైతులే స్ఫూర్తిగా కార్మిక లోకం ఐక్యమై.. కార్మిక వర్గానికి హానికరంగా మారిన ఈ దుర్మార్గపు బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి ఎం.వెంకటేష్, నగర శ్రామిక మహిళాకన్వీనర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ

మనుషుల మధ్య మనుషుల కోసం
బతకడమే మంచితనం - టాల్‌స్టాయ్

మంగళవారం 23 ఏప్రిల్ 2024
www.navatelangana.com

సంపాదకీయం

విద్వేష 'గ్యారంటీ'



వ్యూహాలు, ఎత్తుగడలు ఫలించనప్పుడు సహనం కోల్పోతారు. భావదాడికి బదులు భౌతిక దాడికి దిగుతారు. యుద్ధాలకు కత్తులు నూరుతారు. అల్లర్లు సృష్టిస్తారు. మతం రంగు పులుముతారు. అన్యాయంతో రాజ్యమేలుతారు. మోడీ విద్వేష ప్రసంగాలను చూస్తే దేశంలో అలాంటి పరిస్థితి కొట్టచ్చినట్టు కనిపిస్తున్నది. 'మోడీ గ్యారంటీ' పేరుతో మూడోసారి అధికారంలోకి రావాలని ఉవ్విళ్లూరుతున్న ప్రధాని విద్వేషమే ఎజెండాగా ప్రచారంలో 'దూసుకెళ్తున్నారు.' ఎవరైనా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపుతూ ముందుకు సాగుతారు. కానీ మోడీ మాత్రం దీనికి పూర్తి భిన్నం. ప్రజల మధ్య విద్వేషాలు పెంచడం, ప్రాంతాల ఐక్యతను దెబ్బతీయడం, మతాల పేరుతో చిచ్చుపెట్టడం! ఇంతకన్నా మోడీ- పరివారం ఏదైనా చేస్తే కదా చెప్పుకోవడానికి, ప్రజలకు వివరించడానికి?

మోడీకి ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం, ఒక చోటు అనే తేడా ఏమీ లేదు. ఎక్కడ ప్రచారంలో పాల్గొన్నా మత ఆధారితంగానే మాట్లాడుతున్నాడు. విపక్షాలను టార్గెట్ చేస్తూ బీజేపీకి మతం ఒక రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నాడు. అది బీహార్ అయినా, రాజస్థాన్ అయినా, ఉత్తర ప్రదేశ్ అయినా, ఇండియా కూటమిలో ఉన్న వాళ్లపైనే దాడి ఎక్కుపెట్టాడు. వాస్తవానికి అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ఆహ్వానంపై సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరి పూర్తి క్లారిటీ ఇచ్చారు. మత ప్రాదికన చేసే కార్యక్రమాలకు హాజరుకాబోమని చెప్పారు. అయినా కూడా విపక్షాలపై మోడీ'రామ బాణం' ఓట్ల లబ్ధికి కాకపోతే దేనికి సంకేతం?

ఇటీవల రాజస్థాన్‌లో ఎన్నికల సభలో పాల్గొన్న మోడీ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు పంపిణీ చేస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆ పార్టీ నాయకులు అర్బన్ నక్సల్స్ మనస్తత్వం గలవారని 'మన తల్లులు, సోదరిమణుల మెడలోని మంగళసూత్రాలను కూడా వదలరు' అని అన్నారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ వామపక్షాల కబంధ హస్తాలలో చిక్కుకుందని, దాని మెనిఫేస్టో అతి ప్రమాదకరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఒక ప్రధాని ఎన్నికల సభలో మాట్లాడాల్సిన తీరు ఇదేనా? దేశంలో అత్యధిక మెజార్టీగల హిందువుల సంపదను ముస్లింలు ఏదో కాజేస్తారన్నట్టుగా మాట్లాడటం, వారిని శత్రువులుగా చిత్రీకరించడం చూస్తుంటే విద్వేషం తారాస్థాయికి చేరిందనడానికి ఇదో తార్కాణం.ఇది ఆయన నిరాశ నిస్పృహలకు నిదర్శనం.

పదేండ్లపాటు దేశాన్ని పాలించిన మోడీ తాను ప్రజలకు చేసిన అభివృద్ధి ఇది అని సూటిగా చెప్పలేక పోతున్నాడు. పెరిగిన నిరుద్యోగం, పెచ్చుమీరిన అసమానతలు, మణిపూర్ మంటలు, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం, వ్యవసాయ నల్లచట్టాలు, కార్మికుల శ్రమదోపిడీ, కార్పొరేట్లకు రాయితీ, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ, ఇలా చెప్పుకుంటూపోతే మోడీ పాలనలో వైఫల్యాలే అన్నీ. అందుకే ఇండియా కూటమి నేతలు బీజేపీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల మధ్య ఐక్యత, లౌకికతత్వం, సామరస్యతను పెంచేందుకు పోరాడుతున్నారు. వారిలా ముందుకు సాగితే నాలుగు వందల సీట్ల కల కల్ల అవడం ఖాయమనే భావనతో మోడీ మతాన్ని అడ్డం పెట్టుకుని సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నాడు. ఆయన విద్వేషపూరిత ప్రసంగాల ధోరణి వెనుక ఉన్న ఎజెండా అంతా కూడా ఇలాగే ఉన్నది. ఇది మన రాజ్యాంగ స్ఫూర్తి, ఎన్నికల నిబంధనావళి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకూ కూడా పూర్తి విరుద్ధం. ప్రధాని స్థాయిలో ఉన్న నేత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాల్సింది పోయి విద్వేషపు పునాదులపై 'సార్వత్రిక' సమరం చేయడం పూర్తి అప్రజాస్వామిక చర్య.

మోడీకి ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం, ఒక చోటు అనే తేడా ఏమీ లేదు. ఎక్కడ ప్రచారంలో పాల్గొన్నా మత ఆధారితంగానే మాట్లాడుతున్నాడు. విపక్షాలను టార్గెట్ చేస్తూ బీజేపీకి మతం ఒక రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నాడు. అది బీహార్ అయినా, రాజస్థాన్ అయినా, ఉత్తరప్రదేశ్ అయినా, ఇండియా కూటమిలో ఉన్న వాళ్లపైనే దాడి ఎక్కుపెట్టాడు. వాస్తవానికి అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ఆహ్వానంపై సీపీఐ(ఎం) నేత సీతారాం ఏచూరి పూర్తి క్లారిటీ ఇచ్చారు. మత ప్రాదికన చేసే కార్యక్రమాలకు హాజరు కాబోమని చెప్పారు. అయినా కూడా విపక్షాలపై మోడీ 'రామ బాణం' ఓట్ల లబ్ధికి కాకపోతే దేనికి సంకేతం?

'మసీదులు, చర్చిలు, ఆలయాలు లేదా ఇతర ఆరాధనా స్థలాలను ఎన్నికల ప్రచారాలకు వేదికలుగా ఉపయోగించరాదు.' అని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పేర్కొంటోంది. కానీ అయోధ్యలో రాముడికి గుడి కట్టించి, ప్రాణప్రతిష్ట చేసిన వారికే ఓటు వేయాల్సిందిగా మోడీ తన ప్రసంగాల్లో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమే. ఆవే చేలోకి దిగిన తర్వాత దూడలు రెచ్చిపోవా? ఇంతకాలం ఆధిపత్య హిందూత్వ కార్యచరణను చాపకింద నీరులా తీసుకెళ్లిన కాషాయ నేతలు నేడు బహిరంగంగానే మతపరమైన ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. మొదటి దశకే మోడీ రెచ్చిపోవడం చూస్తే ఆయన, ఆయన పార్టీ ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన సమయమిది. తేడా వస్తే గనుక మోడీ ప్రజలకిచ్చే 'గ్యారంటీ' భవిష్యత్తులో విద్వేషమేనన్న సంగతి మరువకూడదు.

పాఠశాల విద్య గాడిన పడేనా?

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సామాజిక బాధ్యతగా, విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఎలా ఉండాలో సూచిస్తూ ప్రతిపాదనలను నాటి ప్రభుత్వానికి సమర్పించారు.వాటిని ఆనాటి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. కేవలం గురుకుల విద్యా వ్యవస్థను మాత్రమే ప్రోత్సహిస్తూ వచ్చింది. ఫలితంగా అప్పటికే కొనసాగుతున్న పాఠశాల విద్య నిర్లక్ష్యానికి గురైంది.ప్రభుత్వ అధికారిక లెక్కలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు మనకు కనబడుతున్నాయి.13,374 పాఠశాలల్లో 50 మంది లోపే పిల్లలు(పీఎస్, యూపీఎస్, ఐఎస్ అన్ని కలిపి) 5,821 బడుల్లో ఒకే టీచర్, 1213 పాఠశాలలు జీరో బడులు(పిల్లలు లేనివి) ఉన్నాయి.ప్రతి ఏటా ఇవి పెరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వ బడులకు ఆదరణ తగ్గుతుందనే విషయం మనకు అర్థమవుతున్నది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్టుగా రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం గాడి తప్పడానికి అనేక కారణాలు. అందులో ప్రధానంగా అసౌకర్యాల లేమి, టీచర్ల కొరత, పర్యవేక్షణ లోపం,సత్ఫలితాలను ఇవ్వని పథకాల అమలు, బడులకు సరిపోయే బడ్జెట్ కేటాయించకపోవడం వంటివి ఉన్నాయి.



రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో 30 93 368(50.90శాతం), ప్రయివేటులో 29 83705(49.09 శాతం) ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్న చోట విద్యార్థులు లేకపోవడం, విద్యార్థులు ఉన్న బడుల్లో టీచర్లు లేకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.పదిమంది విద్యార్థులకి 8 మంది టీచర్లు ఉన్నారని, 130 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని తరచూ వార్తాపత్రికల్లో వస్తున్న కథనాలు మనం చూస్తున్నాం.ప్రతి విద్యా ఏడాది ఆరంభంలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా అయా జిల్లాలలోని మండలాన్ని యూనిట్‌గా చేసుకొని ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి తాత్కాలికంగా ఉపాధ్యాయుల కొరతను విద్యాశాఖ తీర్చుతుంది. ఉపాధ్యాయులు అందుబాటులో లేని బడుల్లో విద్యా వాలంటీర్లను నియమిస్తుంది.దీనికి శాశ్వతమైన పరిష్కారం ఉపాధ్యాయుల నియామకాలు చేస్తూ, హేతుబద్ధీకరణ చేయడమే. ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాల పెంపు కోసం ప్రతి ఏడాది వృత్యంతర శిక్షణలను ఇస్తూ, పర్యవేక్షణ అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తే సత్ఫలితాలు సాధించవచ్చు. పర్యవేక్షణ అధికారులుగా బోధనా అనుభవం లేని వారిని నియమిస్తే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంటుంది. జిల్లా, మండల స్థాయి పర్యవేక్షణ అధికారులుగా బోధనా అనుభవం గల వారిని మాత్రమే నియమించాలి. క్షేత్రస్థాయి పరిస్థితుల్ని విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకోవాలంటే ఇది తప్పనిసరి.

రాష్ట్రగత బడ్జెట్‌లో విద్యారంగానికి 6.24 శాతం నిధులు కేటాయించగా ఈ సారి 21389 (7.75శాతం) కోట్లు కేటాయించారు. గతేడాదితో పోల్చుకుంటే ఈసారి 1.51శాతం అధిక నిధులు విద్యారంగానికి కేటాయించారు. అయితే దేశంలోని టాప్ 20 రాష్ట్రాలలో తెలంగాణ కేటాయించింది తక్కువ. ఢిల్లీ 21.1శాతం, కర్నాటక 11శాతం, ఆంధ్రప్రదేశ్ (12.6శాతం), కేరళ(14శాతం), తమిళనాడు(14.1శాతం) రాష్ట్రాలు విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకి అత్యధిక నిధులు కేటాయించాయి. ఆ రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్ర విద్యారంగ కేటాయింపులు చాలా తక్కువ.

ప్రతి మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేస్తామని దానికి నిధులు కేటాయించడం సంతోషమే, కానీ ప్రస్తుతం కొనసాగుతున్న పాఠశాలలకు మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలి.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ చేయాలంటే రాష్ట్రస్థాయిలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు, ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులైన టీచర్లతో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి వారి సలహా, సూచనలతో విద్యారంగాన్ని పటిష్టపరుస్తూ పాఠశాల విద్యను సంక్షోభం నుంచి గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయింపు, మౌలిక సౌకర్యాల కల్పన, ఉపాధ్యాయ శిక్షణ, ఉపాధ్యాయ నియామకాలు, పర్యవేక్షణ, ప్రయివేటు బడుల్లో ప్రభుత్వ పుస్తకాలు వాడేలా చర్యలు తీసుకోవాలి, అలాగే ప్రయివేటులో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి.దశాబ్దకాలంగా గాడి తప్పిన పాఠశాల విద్యారంగాన్ని కొత్త ప్రభుత్వం చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- పాకాల శంకర్ గౌడ్, 9848377734.

'కొత్త' భారతదేశ ఆర్థిక వ్యవస్థ

శ్రీపాద్ మోతీరాం,
వకుళాభరణం వంశీ

'కొత్త' భారతదేశం అనేది సర్వవ్యాపితపదం. అది బీజేపీ పుణ్యాన అంతర్జాల మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నది. గత దశాబ్ద కాలంలో హక్కులలో, స్వేచ్ఛలో, మతసహనంలో జరిగిన మార్పులను 'కొత్త భారతదేశం' ప్రధానంగా నమోదు చేస్తున్నది. ఈ 'కొత్త భారతదేశం' గురించిన చర్చ కూడా విస్తృతంగా జరుగుతూ, అంతర్జాతీయ స్థాయి సంతరించుకుంది. దీనికి కారణం ఇతర దేశాలతో పోల్చి చూడగల ఆర్థిక అభివృద్ధి అని ఎవరైనా అనుకోవడం సహజం. అంటే, 1980ల నుంచి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఆర్థిక పరిణామాల అభివృద్ధి మాత్రమే కాదు.ఇతర అన్ని ప్రమాణాలు కూడా. ఈ విషయాన్ని మరింత వివరంగా చర్చించుకుందాం. ఐక్యరాజ్యసమితి మానవ వనరుల అభివృద్ధి నే తీసుకుందాము. ఇందులో ఆదాయాలు, ఆరోగ్యం, విద్య, జ్ఞానం మొదలైనవన్నీ పరిగణనలోకి తీసుకోబడతాయి. ఐక్యరాజ్య సమితి ఈ మధ్య కాలంలో ఈ సూచికకి జరిపిన సర్వేలో, 193 దేశాల డేటా ను తీసుకుంటే, మన స్థానం 134 లో ఉంది. చైనా 75 వ స్థానంలో ఉండగా, మన చుట్టుపక్కల ఉన్న ఆసియా దేశాలు , శ్రీలంక 78 వ స్థానం లో, భూటాన్ 125 వ స్థానంలో, ఆఖరికి బంగ్లాదేశ్ కూడా 129 వ స్థానంలో నిలిచాయి. నిజానికి భారతదేశం బీజేపీ, ఎన్డీయే నాయకత్వంలో మరింత దిగజారిందని చెప్పాల్సి ఉంటుంది. 2015 లో మనం మానవ వనరుల అభివృద్ధి సూచికలో 130వ స్థానంలో ఉన్నామని గమనించాలి. ఒక వైపు, సాపేక్షంగా ఆర్థికాభివృధి కునారిల్లుతుంటే, ప్రపంచంలో మన స్థాయి పైకి ఎదిగిపోయిందని చెప్పుకోవడం కలవరపెడుతున్నది. దీన్నెలా అర్థం చేసుకోవాలి?

అత్యంత కీలకమైన సమాచారం సేకరించక పోవడం, (ఉదాహరణకి 2011 తర్వాత జనాభా లెక్కలు తీయలేదు) సేకరించిన సమాచారం లో కూడా నాణ్యత లోపించడం, గణాంక సేకరణ ఏజెన్సీల పనిలో పాలకులు జోక్యం చేసుకోవడం, పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. అయినప్పటికీ, అందుబాటులో ఉన్న సమాచారం మేరకు, భారతదేశ ఆర్థిక వ్యవస్థ గత దశాబ్దంలో ఏ విధంగా 'పురోగమించిందో' పరిశీలించే ప్రయత్నం చేద్దాం. మొదటగా, స్థూల జాతీయోత్పత్తి పెరుగుదలను, అందులో చేర్చిన వస్తు సముదాయాన్ని పరిశీలిద్దాం. అధికారిక అంచనాల ప్రకారం, బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి దేశం పురోగతి దిశగా పరుగులు తీస్తున్నది. కొంతకాలం వెనకపట్టు పట్టినా, 2020-21 తరువాత మళ్లీ అభివృద్ధి పుంజుకుంది. ఎన్డీయే ఆధ్వర్యంలో మౌలిక వసతుల రూపకల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం వలన,అంటే రోడ్లు, రైల్వే రంగాలలో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టడం వలన, అది అభివృద్ధికి దోహపడటం నిజమే. అయితే, ఈ అభివృద్ధి పర్యావరణానికి హాని కలిగించింది, పైగా కొత్తగా జరిగిన అభివృద్ధి, ఉదాహరణకు ముంబై లాంటి నగరాలలో వేసిన మెట్రోలు, ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలకు అనుగుణంగా జరగలేదని గమనించాలి.

ఎన్డీయే ఆధ్వర్యంలో, జీడీపీ మిశ్రమంలోని వివిధ రంగాల దామాషాలలో చెప్పుకోదగ్గ మార్పులేం జరగలేదు. ఉదాహరణకు ఉత్పత్తి రంగం (2011-12 స్థిరీకరించబడిన ధరలకను గుణంగా 18శాతంలో నిలబడిపోయింది. అలాగే ఉద్యోగిత విషయంలో కూడా చెప్పుకోదగ్గ మార్పేమీ లేదు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం 2017-18 లో, 2022-23లో కూడా వ్యవసాయం, దాని అనుబంధ సంస్థలలో 43శాతం కార్మి కులు పనిచేస్తున్నారని కరెంట్ వీక్లీ స్టేటస్ ద్వారా అంచనా వేసింది .

ఉత్పత్తి రంగాన్ని ఉత్తేజపరచడంలో విఫలమవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎన్డీయే పాలనలో ఉత్పత్తి రంగం దిగజారింది. 2015-16 లో ఉత్పత్తి రంగం 13శాతం అభివృద్ధి చెందినట్టు నమోదు కాగా, 2019-20లలో అది -3 శాతానికి దిగజారింది. 2019-2020లో అభివృద్ధి రేటు పెరిగిందనడం నిజమే కానీ, అది కోవిడ్ తర్వాత జరిగిన అభివృద్ధి. ఆ తరువాత ఆ దిగజారుడు కొనసాగుతూనే ఉంది. తూర్పు ఆసియా దేశాల అభివృద్ధి చరిత్ర ఇందుకు భిన్నంగా ఉంది. భారత దేశం ఉత్పత్తిరంగంలో దిగజారడం చూస్తున్నాము. ఉత్పత్తి రంగం అభివృద్ధి చెందడంతో విఫలమవడం ఎన్డీయే వైఫల్యమే. దీన్ని ఎన్డీయే, గొప్పగా చెప్పుకునే 'మేక్ ఇన్ ఇండియా' (భారతదేశంలో తయారు చేయాలి) పథకం వైఫల్యంగా చూడాల్సి ఉంటుంది.

ఉత్పత్తి రంగంలో మరో కీలకమైన మార్పు - పెరుగుతున్న కేంద్రీకరణ. ఉత్పత్తి రంగంలో అతికొద్ది పరిశ్రమలు ఒకే చోట కేంద్రీకరించబడి, పై చేయి సాధిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది గుత్తాధిపత్యానికి దారితీస్తున్నది. ఇది ధరల పెరుగుదలకు, అసమర్థతకు దారి తీస్తుందని, ఫలితంగా వినిమయదారుల ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని ఆర్థిక వేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఈ కేంద్రీకరణ, ప్రభుత్వ వ్యాపార సంబంధాలను ప్రభావితం చేయడంలో ప్రతింబింబిస్తున్నది. ఉదాహరణకి ,కొంతమంది తమ వ్యాపార ప్రయోజనాలు కాపాడుకోడానికి ప్రభుత్వాన్ని తమ అధీనంలో పెట్టుకుంటున్నారు. విరాల్ ఆచార్య (మాజీ రిజర్వు బ్యాంకు డెప్యూటీ గవర్నర్) చేసిన పరిశోధనలో ఈ విషయమే తేలింది. 1990ల తరువాత కేంద్రీకరణ తగ్గుతుండగా, ఈ నాడు విపరీతంగా పెరిగింది. రిలయన్స్, టాటా, ఆదిత్య బిర్లా, అదానీ, భారతి టెలికం అనే అయిదు సంస్థల వ్యాపారాలు ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయి. 2014 నుండి వారి అమ్మకాలు,ద్రవ్యేతర రంగంలో సంపదలు, గణనీయంగా పెరిగాయి.

నిజానికి వారి అభివృద్ధి, వారు సమర్థవంతంగా పోటీలో నిలబడ గలగడం వలన సాధించినది కాదు. ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా ఎంపిక చేసిన కొన్ని కార్పొరేట్లను ప్రోత్సహించాలని నిర్ణయించడం వలన జరిగినది. అదానీకి మోడీ గారికి మధ్య నున్న సంబంధం ఎవరూ ఎరగనిది కాదు. ఎన్డీయే హయాంలో ప్రభుత్వాలకి- వ్యాపారులకు మధ్య నున్న సంబంధాలు మారిపోయాయి. ఆశ్రయించడం, అశ్రిత పెట్టుబడి అనే పదాలు, ఈ పెట్టుబడిదారుల గురించి చెప్పేటప్పుడు సాధారణంగా వాడబడుతున్నాయి. నిజానికి ఈ పదాలు ఇతర వ్యాపారుల కన్నా వీరికి కల్పించే ప్రత్యేకమైన సదుపాయాలు తెలియచేయడానికి వినియోగిస్తే సరిపోతాయి గానీ, వారు అనుసరించే కొత్త కొత్త అవినీతి విధానాలను, రాజ్య నియంత్రణను వర్ణించడానికి సరిపోవు. ఉదాహరణకి ఎలక్టోరల్ బాండ్ల విషయమే చూద్దాం.ఈ వ్యవహారంలో బీజేపీ అందరికన్నా అత్యధిక ప్రయోజనం పొందింది. ఇది వారి ప్రతిఫలాపేక్ష ఒప్పందాలను, బలవంతపు వసూళ్లను తెలియచేస్తుంది.

రెండోది, అసమానతలనే తీసుకుందాము. ఈ మధ్యకాలంలో ఇది గణనీయంగా పెరిగింది. 2012-2022 హురున్ చిట్టా ప్రకారం, అత్యంత సంపన్నుల (రూ.1000 కోట్ల కంటే ఎక్కువ)జాబితా, వ్యక్తులుగా గాని, సంస్థలుగా గాని ఈ కాలంలో పదింతలు పెరిగాయి. వారి సంఖ్య వందల నుండి వేలకు చేరింది. (100మంది నుండి 1103 మందికి చేరింది). డాలర్ బిలియనీర్ల సంఖ్య 59 నుండి 221 కి పెరిగింది. 2024 గణాంకాల ప్రకారం ఒక్క ఏడాదిలో, చైనాలో 55 మంది బిలియనీర్ల జాబితాలో చేరగా, భారతదేశంలో 94 మంది చేరారు.ఊహించినట్టే ముఖేష్ అంబానీ,గౌతమ్ అదానీలకి



ప్రపంచంలో భారతదేశ స్థాయి పెరిగిపోతున్నదనే అవగాహన కూడా, భారతదేశంలోని ఉన్నత వర్గాలదే. వారు ఇతర దేశాల ఉన్నత వర్గాలతో పోల్చినప్పుడు ఎలా ఎదుగుతున్నారో, భారతదేశంలో ఎలా నాటుకుపోతున్నారో తెలియ చేస్తుంది. గత పదేండ్లుగా ఎన్డీయే హయాంలో, మొత్తంగా ఆర్థిక వ్యవస్థ పతనమవుతున్న దశలో, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి చేరిన నేపథ్యంలో,ఉత్పత్తి రంగం కుదేలైన వేళ వీరు ఎదుగుతూ పోవడం గమనార్హం. ఆదాయాలలో, సంపదలలో అసమానతలు మిన్నంటుతున్నాయి. మనకిప్పుడు ప్రపంచస్థాయి ఆర్థిక వ్యవస్థ ఉన్నది. అది పై అంతస్తులోని వారి అవసరాలను శక్తివంతంగా సమకూరుస్తుంది. అదేసమయంలో, నిమ్న వర్గాలు మరింత వెనక బడుతున్నారు. ఇదే, ఒక వైపు ప్రపంచంలో భారతదేశ స్థానం పైపైకి ఎగబాకినా,ఎచ్ డి ఐ(హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్) లో అసంతృప్తికర ఫలితాలు ఉండడానికి గల కారణం.

సంపదలో సింహ భాగం దక్కింది. ఈ రోజు ముంబై (92) ఆసియాలోని మరేదేశంలో లేరు (చైనాలో బీజింగ్‌లో 91 మంది ఉన్నారు) అందుకనే దీనిని ' ఆసియా బిలియనీర్ల రాజధాని'అని అంటున్నారు. థామస్ పికెటి (21 వ శతాబ్దంలో పెట్టుబడి గ్రంథం రచయిత) అతని సహచరులు భారతదేశంలో ఈ నాటి అసమానతలను సామ్రాజ్యవాద పాలనతో సరిపోల్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1980 ల వరకు అసమానతలు తరుగుతూ వస్తుండగా, ఆ తరువాత కాలంలో మరింత పుంజుకున్నాయి అని వారు కనుగొన్నారు. 2000 నుంచి ఆ అసమానతలు మరింత వేగం అందుకున్నాయి. ఫలితంగా పై తరగతుల(1శాతం) ఆదాయాలు 22.6 శాతం సంపదలు 40.1శాతం పెరిగాయి. ఇవేం అసంబధపు చారిత్రిక స్థాయిలు కావు. కానీ, పై ఒక శాతం ఆదాయం వాటాలు ఇతర అనేక దేశాలలోని ఒకశాతం ఉన్నత వర్గ వాటాల కన్నా (బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా, చైనా, అమెరికా) ఎక్కువ.

మూడో అంశం, ఉద్యోగిత. ఎన్డీయే అధికారంలోకి రాకముందు, నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం నిరుద్యోగం 2011-12 లో 3 .7 శాతం ఉండేది. కానీ 2022-23 లో నిరుద్యోగం పి ఎల్ ఎఫ్ ఎస్, ప్రకారం 5.1శాతానికి చేరింది. ఇది అంతకు ముందెన్నటికన్నా ఎక్కువ. 2022-23 లో సెకండరీ, ఆ పైన చదివిన వారిలో నిరుద్యోగం వరుసగా 6 .4శాతం, 10. 6 శాతం ఉంది. అదే కాలంలో యువతి యువకులలో (15-29 ఏళ్ల మధ్య నున్న వారు) నిరుద్యోగం, వరుసగా 10 .6 శాతం,9.7 శాతం ఉంది. కోవిడ్ కాలంలో భారతదేశ శ్రమశక్తి విపరీతంగా నష్టపోయింది. ఆ తరువాతి కాలంలో ఆనష్టాన్ని కొంతవరకు పూరించుకోగలిగింది. అయితే భారతదేశంలో అత్యధిక శ్రామికులు సంఘటిత రంగంలో పనిచేస్తున్న విషయం అందరికి తెలిసిందే. కోవిడ్ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోలేకపోవడం వలన, ఈ రంగం విపరీతంగా నష్టపోయింది. ఇది వలస కార్మికులు వందల కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సి రావడంలో స్పష్టంగా కనిపిస్తున్నది . సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంప్లాయిమెంట్, కోవిడ్ అసంఘటిత రంగాన్ని మరింత విస్తృత పరిచిందని, ఆదాయాలను మరింత తగ్గించిందని నివేదించింది. దీని భారం ప్రధానంగా యువకులు, మహిళలు మోయాల్సి వచ్చిందని కూడా తెలిపింది.

ఈ వ్యాసం మొదట్లో లేవనెత్తిన అంశాన్ని పరిశీలించినా కూడా, నరేంద్రమోడీ గారి ఆధ్వర్యంలో, భారతదేశ 'కొత్త' ఆర్థిక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అర్థం అవుతుంది. ప్రపంచంలో భారతదేశ స్థాయి పెరిగిపోతున్నదనే అవగాహన కూడా, భారతదేశంలోని ఉన్నత వర్గాలదే. వారు ఇతర దేశాల ఉన్నత వర్గాలతో పోల్చినప్పుడు ఎలా ఎదుగుతున్నారో, భారతదేశంలో ఎలా నాటుకుపోతున్నారో తెలియ చేస్తుంది. గత పదేండ్లుగా ఎన్డీయే హయాంలో, మొత్తంగా ఆర్థిక వ్యవస్థ పతనమవుతున్న దశలో, నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి చేరిన నేపథ్యంలో, ఉత్పత్తి రంగం కుదేలైన వేళ వీరు ఎదుగుతూ పోవడం గమనార్హం. ఆదాయాలలో, సంపదలలో అసమానతలు మిన్నంటుతున్నాయి. మనకిప్పుడు ప్రపంచస్థాయి ఆర్థిక వ్యవస్థ ఉన్నది. అది పై అంతస్తులోని వారి అవసరాలను శక్తివంతంగా సమకూరుస్తుంది. అదేసమయంలో, నిమ్న వర్గాలు మరింత వెనక బడుతున్నారు. ఇదే ,ఒక వైపు ప్రపంచంలో భారతదేశ స్థానం పైపైకి ఎగబాకినా, ఎచ్ డి ఐ(హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్)లో అసంతృప్తికర ఫలితాలు ఉండడానికి గల కారణం. 2014 లో ఉన్నత వర్గాలు, అప్పటి యుపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వ్యతిరేకించిన వారు, ఎన్డీయేకి అధికారం కట్టబెట్ట డానికి కృషి చేసారు. 2019 కోవిడ్ తరువాత వ్యాపార వర్గాలు మరింత బలపడ్డాయి, స్థిరపడ్డాయి.వారు మోడీ/బీజేపీకి అండగా ఉన్నారు.

ఈ వర్గాలు మోడీని ఎందుకింత బలంగా సమర్థిస్తున్నాయి? కారణం భారతదేశ ఆర్థిక వ్యవస్థా ? సంక్షేమ పథకాలా ? ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందడమా? లేదా "కొత్త" జాతీయ వాదమా? లేదా ఈ నాటి నాయకత్వమా ?దీనికి సమాధానం ఆర్థిక వ్యవస్థలో లేదని మేము అభిప్రాయపడు తున్నాము. ఎందుకంటే ఈ నాటి ఆర్థిక వ్యవస్థ చాలా బలహీనంగా ఉంది. ఆర్థిక వ్యవస్థనే గనక పరిగణనలోకి తీసుకుంటే, ఎన్డీయే ప్రభుత్వ పాలన సంక్షేమ కార్యక్రమాలు చేసినట్టు చెప్పుకుంటున్న ప్పటికీ, యూపీఏ ముందు దిగదుడుపనే చెప్పుకోవాలి. 2004-2014 లోని యూపీఏ ప్రభుత్వం అత్యుత్తమని చెప్పలేనప్పటికీ, ఎన్డీయేకంటే మెరుగుగైన సంక్షేమ పథకాలు అమలు చేసింది. మోడీ కేవలం ఆ పథకాలనే మోడీ ప్రచార సాధనాలుగా రీ ప్యాక్ చేసి అమలు చేశారు. ఆ పథకాలను మరింత లోతుగా అమలు చేయలేదు. విస్తృత పరచలేదు.


ఇక ఆర్థికేతర విధానాల విషయానికి వస్తే, భారతదేశం ప్రపంచ స్థాయికి పెరిగిందనడం మరింత విడ్డూరం. తాము పెరుగుతున్న నిరుద్యోగం, అధికధరలు గురించి స్పృహ కలిగి ఉన్నవారమని ఎంతగా ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, ఈ నాడు భారతీయులలో అత్యధికులకు జి20 సదస్సు గురించి కూడా అసలు తెలియకపోవడమే ఇందుకు నిదర్శనం. ఇప్పుడున్న నాయకత్వ జనాకర్షణతో పాటుగా, బహిష్కరణ విధానాన్ని అనుసరించడం కూడా ఎన్డీయే ప్రభుత్వ మద్దతు పెరగడానికి దోహద పడింది. తమ ఆర్థిక/భౌతిక స్థాయి ఎంతగా దిగజారుతున్నప్పటికీ,ఎన్నాళ్లు ప్రజల్లో అత్యధిక భాగం (మెజారిటీ కాదు అని మళ్లీ నొక్కి చెపుతున్నాను) ఈనాటి పాలకుల జనాకర్షణకు, జాతీయవాదానికి మద్దతునిస్తారో, భరిస్తారో చూడాలి.

అనువాదం: కె.ఉషారాణి

(రచయితలు మాసాచుసెట్స్ విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్రవేత్తలు)

యుద్ధాలు వద్దనండి

'వద్దనండి, వద్దనండి,
యుద్ధాలు వద్దనండి
శాంతి దూతలారా! దేశాధినేతలారా!
భావిభారతీయులారా! భారతమ్మ బిడ్డలారా!
వద్దనండి.!



కె. శాంతారావు
9959745723

దేవేంద్ర విరచిత గీతం సుమారు నలభై ఏండ్ల క్రితం ఆబాలగోపాలం పాడుకుంటూ, శాంతి నినాదాల ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శనల్లో పాల్గొనేది. అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ న్యూట్రన్ బాంబుతో (సంపద ను యధాతథంగా ఉంచి మనుషలను, జీవాలను బలికొనే బాంబు ప్రపంచాన్ని బెదిరిస్తూ ఉంటే, ఆరుద్ర గారు న్యూట్రాను బాంబు కట్టి రీగనోడా! నీవు పేట్రేగిపోతున్నావు రీగనోడా! అనే పాటతో నినదించాడు.

ప్రస్తుతం అలానే ప్రజాఉద్యమాలతో అనుసంధానంగా ఎక్కడికక్కడ శాంతి ఉద్యమాలు నడపవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ప్రజలకు యుద్ధ ప్రమాదాలను తెలుపుతూ శాంతి చైతన్యం మరల పాదుకొల్పాల్సిన స్థితి నెలకొన్నది.

యుద్ధాలకు ప్రధాన కారణం 'సామ్రాజ్యవాద ఆర్థిక దోపిడే' అన్న సత్యాన్ని కామ్రేడ్ లెనిన్ పదే పదే నొక్కి చెప్పేవాడు. ప్రచ్ఛన్న యుద్ధం కాదు సాక్షాత్తు ప్రత్యక్ష యుద్ధాలే నేడు పక్కలో బల్లాల్లా మనతో పాటు మనవెంట నడుస్తున్నాయి.

రష్యా - ఉక్రెయిన్ యుద్ధం గత రెండేండ్లకు పైగా కొనసాగుతూనే ఉన్నది. ఈ యుద్ధంలో దాదాపు అయిదు లక్షల మందికి పైగా ప్రజలు విగతజీవులయ్యారని అంచనా. ఎవరూ విజేత లైనా అంతిమంగా బలైపోయేది పసిపిల్లలు, చిన్నారులు, మహిళలు, అమాయకపు ప్రజానీకమే.

ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా సైన్యం పంపితే అణుయుద్ధం జరిగే ప్రమాదం ఉన్నదని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించడంతో పరిస్థితి కొంత సద్దుమణిగింది. రష్యాతో పోరాడేందుకు తాము ఉక్రెయిన్‌కు సైన్యాన్ని పంపబోమని అమెరికా వైట్‌హౌస్ ప్రకటించవలసి వచ్చింది.

మే చివరలో రష్యా కొత్తదాడిని ప్లాన్ చేస్తున్నట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపిస్తున్నాడు. దక్షిణ ఉక్రెయిన్ దాడిలోని ఒడెసా పట్టణంలో రష్యా చేసిన క్షిపణులదాడిలో ఇటీవల పదహారు మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఈ ప్రాంతం రష్యా ఆధీనంలోనే ఉన్నది.

కాగా, ఇజ్రాయిల్‌పై ఇరాన్ తాజాగా చేసిన ఆయుధదాడి నుంచి తప్పించుకోవడానికి గగనతల రక్షణ చట్రాన్ని ఇజ్రాయిల్ ఏర్పాటు చేసుకున్నది. అలాం టి రక్షణ చట్రాన్ని తమకు ఎందుకు కల్పించలేదని జెలెన్‌స్కీ ఇప్పుడు అమెరికా నాటో దేశాలను ప్రశ్నిస్తున్నాడు. అసలు రష్యాపై ఉక్రెయిన్‌ను ఎగదోసింది ఈ నాటో దేశాలే. మాకు అవసరమైనన్ని ఆయుధా లను సరఫరా చేయకపోతే మేమె లా రష్యాను ఎదుర్కో గలం? అంటూ వాపోతు న్నాడు జెలెన్‌స్కీ. పైగా ఇజ్రాయిల్ నాటో సభ్యదేశం కాక పోయినా, నాటోదేశాలు ఇజ్రాయిల్‌కు అండగా ఉంటున్నాయని, ఈ పక్ష పాత వైఖరి ఏమిటని ఆక్రోసి స్తున్నాడు చివరకు అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తాము గెలిచే అవకాశం లేనే లేదని కుండబద్దలు కొట్టాడు.

ఇది ఇలా ఉండగా జీవాయుధ ప్రయోగశాలలు (జీవాలను చంపాలి) ఉక్రెయిన్‌లో ఉన్నట్టు, అలాంటి రసాయనాల ఆయుధాలవ్యాప్తికి అది సిద్ధమవుతున్నట్టు రష్యా పేర్కొంటున్నది. రెండేండ్లకు పైగా సాగుతున్న ఈ యుద్ధంలో ఇప్పటికి రష్యా పద్దెనిమిది శాతం ఉక్రెయిన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నది.అందులో రెండు స్వతంత్ర ప్రాంతాలు కూడా ఉండటం గమనార్హం.



హమాస్, పాలస్తీనా శత్రుశేషం లేకుండా చేయాలనుకునే నెతన్యాహు పంతం ఎప్పటికీ నెరవేరదన్న సత్యం ఈ ఆర్నెల్లల్లో తేలిపోయింది. ఇజ్రాయిల్ యుద్ధమారణకాండకు స్వస్తి చెప్పి వెనక్కి మరలడమే అంతటా శ్రేయస్కరం. కాగా ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు పూర్తిస్థాయి సభ్యత్వం కల్పించాలంటూ భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకిస్తూ వీటో చేసింది. దీంతో అమెరికా తన యుద్ధ నైజాన్ని దాచుకోలేకపోయింది.

ఇలాంటి పరిస్థితుల్లో రష్యాను ఎదుర్కొనే సత్తా ఉక్రెయిన్‌కు లేనేలేదని, అయినా జెలెన్‌స్కీ ఇంకా పశ్చిమ దేశాల సాయం కోసం ప్రాకులాడటం ఆశ్చ ర్యం గొలుపుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. ఏతావాతా తేలిందేమిటంటే అమెరికా, నాటో దేశాల చేతుల్లో బందీ అయిన జెలెన్‌స్కీ అనవసరంగా కాలుదువ్వుతూ యుద్ధం పేరిట అసంఖ్యాక ప్రాణనష్టానికి కారణం అవుతున్నట్టు అర్థమవుతున్నది.

ఆర్నెల్ల క్రితం అక్టోబరు 7న ఇజ్రాయిల్‌పై హమాస్ ఆకస్మిక దాడితో ప్రారంభమైన ఇజ్రాయిల్ - పాలస్తీనా యుద్ధం ఇప్పటికి ముప్పై వేల మందికి పైగా ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకున్నది. గాజాను సమూలంగా నేలమట్టం చేసేందుకు వెనుకాడేది లేదని ఇజ్రాయిల్ విర్రవీగు తున్నది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాల యంపై ఇజ్రాయిల్ దాడి చేసి ముఖ్య అధికారులను పన్నెండు మందిని బలితీసుకున్నది. ఇందుకు ప్రతీకారచర్యగా ఇరాన్ ఇజ్రాయిల్‌పై దండెత్తి వందల సంఖ్యలో క్షిపణులను, డ్రోన్‌లను ప్రయోగించింది. ప్రాణనష్టం పెద్దగా సంభవించన ప్పటికీ యుద్ధ మేఘాలు కారుమబ్బులా పశ్చిమాసియా అంతటా కమ్ముకున్నాయి. మరల ఇజ్రాయిల్ ఇందుకు ప్రతీకారంగా ఇరాన్‌పై, ఆదేశ అధినేత అయితుల్లా ఖొమైని 85వ పుట్టిన రోజున శుక్రవారం నాడు పెద్ద ఎత్తున క్షిపణులతో విరుచుకు పడింది. ఇలా యుద్ధ దాడులు - ప్రతి దాడులతో పరిస్థితి పూర్తిగా విషమించింది.

ఇరాన్‌కు మద్దతుగా హెజ్బులా, హైతి వంటి తీవ్రవాద సంస్థలు ఎర్ర సముద్రంలో మెరుపు దాడులు చేస్తూ నౌకా రవాణా చర్యలను స్తంభింప చేస్తున్నాయి. చమురు రవాణాకు ఆటంకం ఏర్పడి పరిస్థితులు అతలాకుతలం అవుతున్నాయి. ఈ సంస్థల దాడులు నివారించాలనే ఉద్దేశ్యంతో అమెరికా బ్రిటన్‌లు రంగంలోకి దిగుతున్నాయి.

ఇజ్రాయిల్‌తో అమెరికా బ్రిటన్‌లు ఇలా చెట్టపట్టా లేసుకుని తిరగడం పట్ల చమురు కేంద్రమైన పశ్చిమాసియా నేడు రావణకాష్టంలా మండు తున్నది. ఇలాంటి పరిస్థి తుల్లో ఇప్పటికిప్పుడు ఇరాన్‌తో ఇజ్రాయిల్‌గాని ఒకవేళ కయ్యానికి కాలుదువ్వితే తాను ఏమాత్రం రక్షించ బోనని అమెరికా పైకి మాత్రం అంటున్నది. అమెరికా పాల కులు ఎవరైనా ఇజ్రాయిల్‌ను వెనకేసుకు రావడం జగమెరిగిన సత్యం. కారణం పెట్టుబడిదారులు- ఆయుధ వ్యాపారుల మధ్యగల 'జిగిరీ' దోస్తీ .

ఒకవేళ అమెరికా గాని ఇజ్రాయిల్‌కు మద్దతుగా దాడికి దిగితే తానూ రంగప్రవేశం చేయవలసి ఉంటుందని రష్యా ఇక్కడ కూడా ప్రకటించింది. కాబట్టి గాజా యుద్ధం ప్రపంచాన్ని చుట్టు ముడుతుందా? అన్న భయాందోళనలు ఎల్లెడలా వ్యక్తం అవుతున్నాయి. అమెరికా అండదండలు లేకుండా ఇజ్రాయిల్ చెలరేగలేదు. వర్తమాన యుద్ధోన్మాది ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమన్ నెతన్యాహూకు ముకుతాడు వేయకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉన్నది.

హమాస్, పాలస్తీనా శత్రుశేషం లేకుండా చేయాలనుకునే నెతన్యాహు పంతం ఎప్పటికీ నెరవేరదన్న సత్యం ఈ ఆర్నెల్లల్లో తేలిపోయింది. ఇజ్రాయిల్ యుద్ధమారణకాండకు స్వస్తి చెప్పి వెనక్కి మరలడమే అంతటా శ్రేయస్కరం.

కాగా ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు పూర్తిస్థాయి సభ్యత్వం కల్పిం చాలంటూ భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకిస్తూ వీటో చేసింది. దీంతో అమెరికా తన యుద్ధనైజాన్ని దాచుకోలేకపోయింది.

ఆకలి, అవిద్య, అనారోగ్యంపై యుద్ధాలు చేయవలసిన దేశాధినేతలు, వాటిపై కాకుండా ఇలా ఆధిపత్య యుద్ధాలతో ఆయుధ వర్షాలు కురిపించుతున్న ప్రతిసారీ మానవాళి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ ప్రమాదం ముంచుకు రాకుండా ఉండాలంటే ప్రజలకు ఎప్పటికప్పుడు యుద్ధ కారణాలు, వాస్తవాలు తెలియ చేయాలి. ప్రపంచశాంతి ఉద్యమానికి ప్రతిఒక్కర్ని సన్నద్ధం చేయాలి. ప్రజల కోసం, ప్రపంచశాంతి కోసం మరణించేవారు ఎల్లకాలం జీవించే ఉంటారన్న ఫైడెల్ కాస్ట్రో సూక్తిని ప్రతి ఒక్కరం గుర్తెరగాలి.

మోడీపై ఎన్నికల కమిషన్ చర్య తీసుకోవాలి

- ఆయనది బాధ్యతారాహిత్యం
- ప్రధాని హోదాలో మత వైషమ్యాలు సృష్టించే కుట్ర
- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహితమైనవని పేర్కొన్నారు. ప్రధాని హోదాలో ఇలాంటి వ్యాఖ్యలు చేయటం మూలంగా మత వైషమ్యాలు సృష్టించేందుకు కుట్ర చేస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపదంతా మైనారిటీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించటం ఆక్షేపణీయమని తెలిపారు. రాజస్థాన్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు అత్యంత విద్వేష, విషపూరితమైనవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రే స్వయంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మాట్లాడటమేంటని ప్రశ్నించారు. తద్వారా ఇక నుంచి వారి పరివారమంతా ఇదే తరహా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటానికి అవకాశం కల్పించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన మోడీపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తద్వారా ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా అరికట్టాలని కోరారు. అత్యంత కీలకమైన పదవిలో ఉన్న వ్యక్తి దేశ ప్రజల మధ్య సామరస్యం, సౌభ్రాతృత్వం పెంపొందించేలా ఉండాలని హితవు పలికారు. కానీ.. ప్రతీ సారి ఎన్నికల సమయంలో వైషమ్యాలు, భావోద్వేగాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలనే యావతో మోడీ వ్యాఖ్యానిస్తారని గుర్తు చేశారు. ఇది దేశ ఐక్యతకు విఘాతమని తెలిపారు. పదేండ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి తాను చేసిన మంచి పనులేంటో ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. ప్రస్తుత మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బీజేపీని ఓడించటం ద్వారా దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాహుల్‌ది త్యాగాల కుటుంబం

- ఆ చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి : జగ్గారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాహుల్ గాంధీ కుటుంబానిది త్యాగాల చరిత్ర అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. అలాంటి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రామాయణ, మహాభారత చరిత్రలాగే స్వాతంత్ర్యం తర్వాత గాంధీ కుటుంబ చరిత్ర అంత గొప్పదని కొనియాడారు. నెహ్రూ ఎన్నికల వ్యవస్థను తెచ్చి ప్రజాస్వామ్యం కోసం పాటుపడ్డారని తెలిపారు. ప్రాజెక్టులు నిర్మించి ఆకలి చావులను నివారించారని చెప్పారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే దేశంలో రామరాజ్యం పరిఢవిల్లిందని తెలిపారు. కుల, మతాలకతీతంగా ఆయన దేశాన్ని పాలించారని గుర్తుచేశారు. అనేక పరిశ్రమలను తీసుకొచ్చి 60 లక్షల కిలోమీటర్ల మేర రోడ్లేసి, జీరో బల్బులతో వెలుగులు నింపారన్నారు.

ఏం చేశారని బీజేపీకి ఓటు వేయాలి? : వీహెచ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశాన్ని పదేండ్ల పాటు పాలించిన బీజేపీ.... ఏం చేసిందని ఓటు వేయాలని పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం అందరూ సమానమని చెబుతున్న క్రమంలో.... కాంగ్రెస్ వస్తే ముస్లింలకే సంపద పంచుతుందని ప్రధాని మోడీ ఎలా వ్యాఖ్యానిస్తారంటూ విమర్శించారు. కులగణన గురించి ఏనాడైనా మోడీ మాట్లాడారా?, రైతులకు గిట్టుబాటు ధర ఏది? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మణిపూర్‌లో మారణహోమం జరుగుతుంటే మోడీ వెళ్లలేదని గుర్తుచేశారు. బీజేపీకి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

ప్రధాని మోడీకి దేశ చరిత్ర తెలియదు

- రేణుకాచౌదరి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీకి దేశ చరిత్ర తెలియదని రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకాచౌదరి విమర్శించారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. విద్వేషాలను రెచ్చగొట్టే వారు అన్ని మతాల్లో ఉన్నారని ఆమె తెలిపారు. దేశ చరిత్రలో హిందువులు, ముస్లింలు కలిసే ఉన్నారని తెలిపారు. టెర్రరిజం, విద్వేషం కేవలం ఒక మతానికి చెందినది కాదని ఆమె చెప్పారు. మోడీ వ్యాఖ్యలపై ఎలాంటి శిక్ష వేస్తారో ఎన్నికల కమిషన్ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా అబద్ధలాడే మోడీ కట్టిన మంగళసూత్రం ఆయన భార్యకు పాలిట ఉరితాడుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు దేశ చరిత్రలో ఏ ప్రధానీ రెచ్చగొట్టనంతంగా ఒక మతం మహిళల మంగళసూత్రాలను మరో మతం వారు ఎత్తుకెళ్తారని ప్రధాని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తానని ఆమె తెలిపారు.

కేఆర్ఎంబీ నిర్వహణకు నిధులిస్తాం

- పాత బకాయిలతోపాటు : కొత్త బడ్జెట్‌కూ కేటాయింపులు
- చైర్మెన్‌కు రాహుల్ బొజ్జా హామీ
  తెలంగాణ ఇస్తేనే మీమిస్తాం: ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి
- జలసౌధలో జరిగిన వర్చువల్ మీటింగ్‌లో అంగీకారం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా నది యాజమాన్యం బోర్డు(కేఆర్ఎంబీ) 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన నూతన బడ్జెట్ ప్రతిపాదనలను తెలుగు రాష్ట్రాలు ఆమోదించాయి. పాత పెండింగ్ బడ్జెట్‌తో పాటుగా నిర్వహణ కోసం మరో రూ. 25 కోట్లు అవసరమవుతాయని బోర్డు ప్రతిపాదించగా ఎట్టకేలకు తెలుగు రాష్ట్రాలు అంగీకరించాయి. అయితే తెలంగాణ బకాయిలు ఇచ్చిన అనంతరమే తాము వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఇచ్చేందుకు ఏపీ షరతు విధించింది. కేఆర్ఎంబీ చైర్మెన్ శివానందన్‌కుమార్ పర్యవేక్షణలో సోమవారం జలసౌధలో కెఆర్ఎంబీ సభ్యకార్యదర్శి డీఎం రాయిపురే వర్చుల్ మీటింగ్ ద్వారా ఏపీ నీటిపారుదల శాఖ ఈఎన్సీ నారాయణరెడ్డితో మాట్లాడారు. తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లడంతో తొలుత ఈ మీటింగ్‌లో తెలంగాణ నుంచి అధికారులెవరూ పాల్గొనలేదు. అయితే చివరి నిమిషంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా నేరుగా శివనందన్‌కుమార్‌తో మాట్లాడి పెండింగ్ బకాయిలు ఇచ్చేందుకు అంగీకరించారు. ఇక వివరాల్లోకి వెళితే కృష్ణా నది యాజమాన్యం బోర్డు నిర్వహణకోసం రాష్ట్ర విభజన అనంతరం తెలుగు రాష్ట్రాలు నిధులు కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నిధులతోనే తెలంగాణ, ఆంధ్ర మధ్య ఏర్పడిన జలవివాదాలను కేఆర్ఎంబీ పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నది. ప్రధానంగా నదీజలాల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం, సమావేశాలు నిర్వహించడంతో పాటుగా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు సైతం చెల్లిస్తున్నది. ఇప్పటివరకు జరిగిన సమావేశాల్లో ఏపీ రూ. 11. 9 కోట్లు, తెలంగాణ రూ. 19.64 కోట్లు చెల్లించాల్సిన బడ్జెట్ లో తెలంగాణ రూ. 8. 64 కోట్ల మేర కేఆర్ఎంబీకి బకాయి ఉంది..ఈ నిధులను తెలంగాణ విడుదల చేస్తేనే ఏపీ నిధులు విడుదల చేస్తామని ఏపీ సాగునీటి శాఖ ఈఎన్సీ నారాయణరెడ్డి స్పష్టం చేయడంతో చివరి నిమిషంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా నేరుగా కేఆర్ఎంబీ చైర్మెన్ శివనందన్‌కుమార్‌తో మాట్లాడి పెండింగ్ నిధులతో పాటుగా వచ్చే బడ్జెట్ కూడా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇవ్వడంతో సమావేశానికి స్పష్టత వచ్చింది. అయితే పెండింగ్ సమస్యలను సత్వరంగా సత్వరం పరిష్కరించాలని రాహుల్ బొజ్జా కేఆర్ఎంబీకి విజ్ఞప్తి చేయగా శివనందన్‌కుమార్ సానుకూలంగా స్పందిం చినట్టు సమాచారం. త్వరలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించనున్నట్టు శివనందన్‌కుమార్ హామ ఇచ్చినట్టు సమాచారం.

రైళ్ల భద్రతకు చర్యలు

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైళ్ల కార్యకలాపాలకు సంబంధించిన భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం సికింద్రాబాద్‌లో వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జోన్‌లోని అన్ని స్టేషన్లలో తాగునీటి వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. రైళ్లలో నీరు నింపే వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశిం చారు. తాగునీటి లభ్యతపై ప్రయాణికుల నుంచి వచ్చిన స్పందనను ఆయన సమీక్షించారు. వేసవికాలంలో నడుస్తున్న ప్రత్యేక రైళ్ల ఆక్యుపెన్సీ, వాటి రన్నింగ్‌పై వివ రాలు అడిగి తెలుసుకున్నారు. సమీక్షించారు. వేసవిలో అదనంగా ప్రత్యేక రైళ్ల ఆవశ్యకత, వాటి విస్తరణ గురించి ఎప్పటి కప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు : శ్రీరామనవమి రోజు నిబంధనల ఉల్లంఘన

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

శ్రీరామ నవమి విశాల్ శోభాయాత్రను అనుమతించిన సమయం తర్వాత కూడా నిర్వహించడం పట్ల బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 17న ఎమ్మెల్యే రాజాసింగ్ ధూల్‌పేట్ నుంచి సుల్తాన్ బజార్ హనుమాన్ వ్యాయామశాల వరకు విశాల్ శోభాయాత్ర నిర్వహించారు. అయితే, ఈ సభకు ఆరోజు రాత్రి పది గంటల వరకే అనుమతి ఉంది. రాత్రి 11 గంటల 15 నిమిషాల వరకు శోభాయాత్ర, సభ నిర్వహించడంతో సుల్తాన్‌బజార్ ఎస్ఐ మధుసూదన్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ నాయకులు శైలేందర్, ఇతర నాయకులపై 188, 290, ఆర్/ డబ్ల్యూ 34, సిటీ పోలీస్ యాక్ట్ 21/76 కింద కేసు నమోదు చేశారు. యాత్ర, సభ కోసం తీసుకున్న అనుమతిని, నిబంధనలను ఉల్లంఘించడంతోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కేటీఆర్‌పై కొండా సురేఖ తప్పుడు ప్రచారం

- ఈసీ చర్యలు తీసుకోవాలని దాసోజు పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ. రామారావుపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆమెపై చర్యలు తీసుకునేలా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఉత్తర్వులు జారీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పిటిషన్ దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌ను కనీసం అనుమానితునిగా కూడా పోలీసులు పేర్కొనలేదని గుర్తుచేశారు. కేటీఆర్‌కు ఆ కేసుతో సంబంధం ఉందని, జైలుకు పంపుతామని మంత్రి మీడియాకు చెప్పారని తెలిపారు. కేటీఆర్‌ను జైలుకు పంపిస్తామని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేయడం గత 16 నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి మార్గదర్శకాలకు వ్యతిరేకమని చెప్పారు. మంత్రిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 8న ఈసీకి ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తే దానిని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఈసీ పంపి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. మంత్రిపై చర్యలు తీసు కునేలా, ఇకపై మంత్రి నోటికి వచ్చినట్లు మాట్లాడకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

మోడీని అనర్హుడిగా ప్రకటించాలి:జి.నిరంజన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ప్రధాని మోడీని ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో ఇంతలా దిగజారిన ప్రధానిని చూడలేదని విమర్శించారు. మొదటి దశ పోలింగ్ తర్వాత బీజేపీకి అనుకూలంగా రావడం లేదని భావించిన మోడీ ఆందోళనకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనతో పాటు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీని కూడా అనర్హుడిగా ప్రకటించాలని కోరారు.

పాలిసెట్ దరఖాస్తు గడువు 28 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈనెల 28 వరకు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి, పాలిసెట్ కన్వీనర్ పుల్లయ్య సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు స్వీకరణ గడువును ఈనెల 28 వరకు పొడిగించామని తెలిపారు. ఆలస్య రుసుం రూ.వందతో ఈనెల 30 వరకు, రూ.300తో వచ్చేనెల 20 వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. పాలిసెట్ రాతపరీక్షను వచ్చేనెల 24న నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష నిర్వహించిన పది రోజుల్లో ఫలితాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు. సందేహాల కోసం 040-23222192 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు

బీజేపీ ఓటమే లక్ష్యంగా 'మేడే'

- అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా జరపాలి
- కార్మిక వర్గానికి సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం "మేడే"ను రాష్ట్రంలోని పారిశ్రామిక వాడలు, పని ప్రదేశాలు, నివాస ప్రాంతాల్లో విస్తృతంగా జరపాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కార్పొరేట్, మతోన్మాద బీజేపీని ఓడించేందుకు కార్మిక వర్గం ఆ సందర్భంగా ప్రతిన బూనాలని విజ్ఞప్తి చేశారు. మే1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతీ ఏడాది విస్తృతంగా నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఈ సారి జిల్లా, మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనలు, సభలు పెద్దఎత్తున జరపాలని సూచించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ హక్కుల సాధనకై రాష్ట్ర కార్మిక వర్గం నినదించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, కార్మిక వర్గ హక్కులకు భంగం కలిగిస్తున్న కార్పొరేట్, మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. శ్రామిక ప్రజలు దీన్ని అత్యంత కీలక కర్తవ్యంగా భావించాలని విజ్ఞప్తి చేశారు. ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మిక వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కార్మిక హక్కుల ప్రతిజ్ఞ దినంగా జరిగే మేడే కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీ పాలనలోని అప్రజాస్వామిక చర్యలను నిరసిస్తూ సంస్కృతిక కళారూపాలు, విచిత్ర వేషాధారణలతో కార్యక్రమాలను జరపాలని సూచించారు. అంతర్జాతీయ దృక్పథంతో సంఘాలు, రాజకీయ అనుబంధాలకతీతంగా మేడే స్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి




- వామపక్ష, లౌకిక శక్తులను బలపర్చాలి :సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి

నవతెలంగాణ- వనపర్తి

పదేండ్లు దేశాన్ని పాలిస్తున్న కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని కార్మిక లోకమంతా ఏకమై పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు అధ్యక్షతన "పార్లమెంటు ఎన్నికలు- కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికవర్గంపై బీజేపీ 10 సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో వామపక్ష, లౌకిక శక్తులను బలపర్చాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకునా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178 బీజేపీ నిర్ణయించడం దారుణమన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్‌లుగా తెచ్చిందన్నారు. ఈ కోడ్‌ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారని తెలిపారు. సమ్మె హక్కు కాల రాయబడిందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చారన్నారు. కోట్లాది మంది అసంఘటితరంగ కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలు పెంచాలంటే బీజేపీ ప్రభుత్వానికి మనసొప్పడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. 2017లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీస మద్దతు ధరల హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రశ్నించే వారిపై ఉపా లాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నదన్నారు. ఇలాంటి బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కె.సునీత, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, నాయకులు రాములు, వెంకటేశ్వరమ్మ, నాగేంద్రమ్మ, పుష్ప, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కిషన్ రెడ్డి ఎక్కడ..?



- అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ పనులు ఎందుకు పూర్తి కాలేదు..?
- ఒకరు దేవుళ్ల పేరు చెబుతారు..ఇంకొకరు పార్టీలు మారుతారు : బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుగౌడ్

నవతెలంగాణ-ఓయూ

ఐదేండ్లలో సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ కిషన్ రెడ్డి చేసిందేమిటని బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావుగౌడ్ ప్రశ్నించారు. హామీలు నెరవేర్చని కిషన్ రెడ్డి ఎక్కడ..? అని నిలదీశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం సికింద్రాబాద్ బౌద్ధనగర్ డివిజన్‌లోని రాఘవ గార్డెన్‌లో బీఆర్ఎస్ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని, పట్టుబట్టి, కష్టపడి ఎంపీ ఎన్నికల్లో గెలుపును సాధించాలని అన్నారు. ప్రతి కార్యకర్తకూ తాను అండగా ఉంటానన్నారు. ఇప్పుడు ఇక్కడ పోటీ చేసే వారిలో ఒకరు నిత్యం పార్టీలు మారతారు.. ఇంకొకరు దేవుళ్ల పేరు చెబుతారన్నారు.. కానీ ప్రజలకు వారేం చేశారో చెప్పట్లేదన్నారు. ఐదేండ్లలో కేంద్రం నుంచి రూ.25 కోట్లు రావాల్సి ఉండగా.. వాటిని కిషన్‌రెడ్డి ఖర్చు పెట్టకపోవడంతో వృథా అయ్యాయని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి అడ్డగుట్ట ఎమ్మార్వో కార్యాలయంలో రేకుల షెడ్డు మాత్రం ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. అదే తాను తన సొంత నిధులతో 200 బోర్లు వేయించానని తెలిపారు. దానం నాగేందర్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ అవుతారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు ఓయూ విద్యార్థి నాయకుడు ఎల్చల మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో విద్యార్థులకు అండగా ఉండి, పోలీసుల దెబ్బలు తమపై పడకుండా ఆపిన నాయకుడు పద్మారావు గౌడ్‌కు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు ఢిల్లీ గుప్పిట్లో ఉంటారని, అదే పద్మారావు గౌడ్ అయితే తెలంగాణ గళం, బలం పార్లమెంట్‌లో వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లక్ష్మి ప్రసన్న, బీఆర్ఎస్ ఇన్‌చార్జి మేడే రాజీవ్‌సాగర్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

బాల భవన్‌కు పునర్వైభవం వచ్చేనా?

- నిధులేవి? సిబ్బంది కొరత తీరుస్తారా?
- తగ్గిపోతున్న పిల్లల నమోదు
- సౌకర్యాల లేమితో ఇబ్బందులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భావి భారత పౌరులైన పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి. పేద పిల్లల్లో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు పలు వేదికలు అవసరం. వారిలో దాగున్న ప్రతిభకు సాన బెట్టేందుకే జవహర్ బాల భవన్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో జవహర్ బాలభవన్ డైరెక్టరేట్ నెలకొని ఉంది. అనేక సంవత్సరాలుగా కళకళలాడిన ఈ బాలభవన్ గత కొన్నేండ్లుగా క్రమ క్రమంగా తన విశిష్టతను కోల్పోతున్నది. గత, ప్రస్తుత పాలకుల ఉదాసీనత దీనికి శాపంగా మారింది. పేద పిల్లల మానసిక వికాసానికి ఇది ఎంతో ఉపయోగపడుతున్నా ఈ భవన్ నిర్వహణ కోసం నిధుల కేటాయించేం దుకు ఆసక్తి చూపించకపోవడం, పూర్తి స్థాయి డైరెక్టర్‌ను కూడా నియమించకపోవడం, క్రమేణా నమోదు చేసుకుంటున్న పిల్లల సంఖ్య తగ్గిపోతున్నా... ఇలాంటివేమి ప్రభుత్వానికి పట్టకపోవడంతో సౌకర్యాల లేమితో బాలభవన్ కొట్టుమిట్టాడుతున్నది.

1995 ప్రాంతంలో ఈ సెంటర్‌లో దాదాపు 3 వేల వరకు పిల్లల నమోదు ఉండేది. అది కాస్తా క్రమక్రమేణా తగ్గుతూ గత కొన్నేండ్లుగా వెయ్యి లోపునకు ఆ సంఖ్య పడిపోవడం పేద పిల్లలపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. గత పదేండ్లుగా జవహర్ బాలభవన్‌కు పూర్తి స్థాయి డైరెక్టర్‌ను కూడా నియమించకుండా ఇన్‌చార్జీలు, అదనపు బాధ్యతలతో సరిపెడుతూ వచ్చారు. దీంతో వారు కూడా పూర్తి స్థాయిలో బాలభవన్ కార్యక్రమాలపై దృష్టి సారించలేకపోతున్నారు. ఒక వైపు నిధులు ఇవ్వక, డైరెక్టర్‌నూ నియమించక, పదవీ విరమణ చేసిన వారి స్థానంలో కొత్త వారిని రిక్రూట్ చేయకుండా బాలభవన్‌కు ఆదరణ లేకుండా ప్రభుత్వాలే చేశాయనడంలో సందేహం లేదు. దీంతో కార్పొరేట్, ప్రయివేటు వికాస కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించే స్థోమత లేని తల్లిదండ్రులు..... ఇటు బాలభవన్‌లో చేర్పించలేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

గతంలో బాలభవన్‌లో భరతనాట్యం, కూచిపూడి, సైన్స్ ల్యాబ్, క్యారమ్స్, స్విమ్మింగ్, కరాటే, వీణ, మ్యూజిక్ తదితర అంశాలను బోధించేవారు. అయితే ఉపాధ్యాయుల కొరత కారణంగా తబల, కూచిపూడి, స్విమ్మింగ్, కరాటే, ప్లానిటోరియం, వీణ, డ్రామా, పేరిణి వంటివి పక్కన పెట్టినట్టు తెలుస్తున్నది. దీంతో అరకొర అంశాల్లో బోధన మాత్రమే పేద పిల్లలకు మిగిలింది. దీనికి తోడు కనీస వసతుల కల్పన, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఇబ్బంది కలిగిస్తున్నది. కొన్ని సార్లు కేంద్రంలో తాగునీటికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని సిబ్బంది వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనే వేసవి శిబిరాన్ని నిర్వహించేందుకు వారు సిద్ధపడుతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఏదో అయిందనట్టుగానే శిబిరం నామమాత్రంగానే జరుగుతుందా? లేక ప్రభుత్వం పట్టించుకుని నిధులు కేటాయించి, బాలభవన్‌కు పూర్వపు ఉత్సాహాన్ని నింపుతుందో చూడాలి.



జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి

రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో ఉన్న బాలభవన్, బాల కేంద్రాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నట్టు తెలుస్తున్నది. 10 బాలభవన్లు, 12 బాల కేంద్రాలున్నప్పటికీ గతంలో కన్నా వాటిలో అత్యధికమైన వాటిలో జవహర్ బాలభవన్ డైరెక్టరేట్‌లో ఉన్న పరిస్థితులే ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఏడాదంతా విద్యా అంశాలతో బిజీగా ఉండి వేసవిలో ఉల్లాసాన్నిచ్చే అంశాల్లో శిక్షణ పొందే అవకాశమున్నా.. బాలభవన్‌లు, కేంద్రాలు నిరాదరణకు గురవుతున్నాయి. సరైన భవనాలు, శిక్షణా సామాగ్రి, సిబ్బంది కొరత, సదుపాయాల లేమిని తీర్చాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అవసరాలను గుర్తిస్తున్నాం

జవహర్ బాలభవన్ రెగ్యులర్ శిక్షణతో పాటు వేసవి శిబిరం కోసం పిల్లలను ప్రోత్సహిస్తున్నట్టు జవహర్ బాలభవన్ ఇన్‌చార్జి డైరెక్టర్ ఎస్.విజయలక్ష్మి తెలిపారు. పిల్లల నమోదు కార్యక్రమం పూర్తయిన తర్వాత అవసరాల మేరకు బయటి నుంచి సిబ్బందిని రప్పించి వినియోగించుకుంటామని చెప్పారు. అన్ని విషయాలను పరిశీలిస్తున్నామనీ, శిబిరాన్ని మరింత బాగా నడిపించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

- ఎస్.విజయలక్ష్మి, డైరెక్టర్

క్రమశిక్షణ కలిగిన కార్యకర్త లింగయ్య

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మల్లులక్ష్మీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

క్రమశిక్షణ కలిగిన కార్యకర్త, సీపీఐ(ఎం) పట్ల అచెంచల విశ్వాసం కలిగిన వ్యక్తి అయితబోయిన లింగయ్య అని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన లింగయ్య మృతదేహంపై సోమవారం పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగయ్య చిన్ననాటి నుంచి మార్క్సిజం పట్ల నమ్మకం.. ఎర్రజెండా మీద ఉన్న ప్రేమతో పార్టీ చేసే పోరాటాల్లో అమరజీవి ధనియాకుల గురవయ్య మార్గదర్శంతో నడిచారన్నారు. పేద ప్రజల విముక్తి మార్గం ఎర్రజెండా అని తుదిశ్వాస వరకు విశ్వసించారన్నారు. ఎంతో మంది పార్టీలు మారినా ఆ ఎర్రజెండాను వీడలేదని చెప్పారు. అవకాశవాద రాజకీయాలను దరిచేరనీయకుండా, అనేక ఆటుపోట్లు వచ్చినప్పటికీ జెండాను వీడని లింగయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయక మన్నారు. లింగయ్యకు నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, నాయకులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, ధనియాకుల శ్రీను, నర్సయ్య, నాగరాజు, అయితబోయిన రాంబాబు, వెంకన్న, సత్యం, పురుషోత్తం, భిక్షం, నాగరాజు, సతీష్, నాగార్జున, శ్రీకాంత్, వెంకన్న, అభిలాష్, తారమ్మ, లక్ష్మమ్మ ఉన్నారు.

నివాళులర్పించిన మాజీ మంత్రి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయితబోయిన రాంబాబు తండ్రి లింగయ్యకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మెన్ నాతల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, రాపర్తి మహేష్‌కుమార్, ధనియాకుల సత్యనారాయణ ఉన్నారు.

రేపటి నుంచి బడులకు వేసవి సెలవులు

- నేడు పాఠశాలలకు చివరి పనిదినం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ప్రారంభమైన సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-2) పరీక్షలు సోమవారం ముగిశాయి. జవాబుపత్రాలను మూల్యాంకనం చేసి మంగళవారం ఫలితాలను ప్రకటిస్తారు. అదేరోజు తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి మార్కుల రికార్డులపై వారి సంతకాలను తీసుకుంటారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలకు మంగళవారం చివరి పనిదినం. బుధవారం నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయి. ఈ మేరకు అకడమిక్ క్యాలెండర్‌లో పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. సెలవుల్లో విద్యార్థులకు ఎలాంటి తరగతులను నిర్వహించొద్దని ఆదేశించింది.

సూరత్ లోక్‌సభ స్థానం బీజేపీ కైవసం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు దాఖలు చేసిన నాలుగు నామినేషన్ పత్రాలు సరిగా లేవంటూ రిటర్నింగ్ ఆఫీసర్ తోసిపుచ్చారు. ఈ ఘటనలో సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్టు కాంగ్రెస్ లాయర్ బాబు మంగూకియా తెలిపారు. ఇక ఆ స్థానం నుంచి నామినేషన్ వేసిన మిగతా అభ్యర్థులందరూ పోటీ నుంచి తప్పుకోవడంతో అక్కడి నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ముఖేశ్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గుజరాత్ పార్టీ చీఫ్ సీఆర్ పాటిల్ తెలిపారు.

కాగా బీజేపీ అభ్యర్థి ముఖేశ్ కుమార్ చంద్రకాంత్ దలాల్ సూరత్ పార్లమెంటరీ స్థానం నుంచి విజయం సాధించారని ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కమ్ ఎలక్షన్ ఆఫీసర్ సౌరభ్ పార్ది తెలిపారు. అనంతరం దలాల్‌కు ఎన్నికల సర్టిఫికెట్‌ను అందజేశారు.

కేసీఆర్‌ను బండకేసి కొట్టాం..మోడీనీ అలాగే చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సబర్మతికి రివర్‌ను తీసుకెళ్లారని విమర్శించారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించారు.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ఆదరించాలని, ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామని సీఎం అన్నారు. రూ.2లక్షల రుణమాఫీని త్వరలోనే అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టును నిర్మిస్తామని.. ఇందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, అక్కడ 1900 ఎకరాల ముంపు పరిహారంపై ఒప్పిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు మళ్లీ డా.బీఆర్.అంబేద్కర్ పేరు పెడతామని హామీనిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ప్రారంభిస్తామని, కుప్టి ప్రాజెక్టు నిర్మించి, సీసీఐని తెరిపిస్తామని చెప్పారు. వరిని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రూ.500బోనస్ కూడా చెల్లిస్తామన్నారు. ఇంద్రవెల్లి అమరులకు ఇండ్లు, భూములు ఇచ్చామని, స్థూపాన్ని పర్యాటక క్షేత్రంగా మారుస్తామని చెప్పారు.

సెప్టెంబర్ 17లోపు చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తాం

నిజామాబాద్ జనజాతర సభలో సీఎం హామీ

బీజేపీ మతం పేరుతో రాజకీయం చేస్తూ.. ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో సీఎం ఆరోపించారు. మూతపడిన బోధన్ చక్కెర ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17లోపు తెరిపిస్తామని హామీనిచ్చారు. గత ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి.. పసుపు బోర్డును తీసుకురాకపోగా "స్పైసెస్ ఎక్స్‌టెన్షన్"నే పసుపు బోర్డు అని నమ్మించే ప్రయత్నం చేశారని విమర్శించారు. నిజామాబాద్ రైతులు గమనిస్తూనే ఉన్నారని.. ఆ దెబ్బతోనే ప్రధానమంత్రితో పసుపు బోర్డు ఏర్పాటు చేయడానికి సిద్ధం చేశామంటూ జీవోను విడుదల చేయించారని విమర్శించారు. అందులోనూ ఎక్కడ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తారో ఆ స్థలాన్ని, ఆ అంశాన్ని వివరించలేదని అన్నారు. రైతులకు అండగా ఉంటామని, అది ఇండియా కూటమితోనే సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి రైతుల సమస్యలు తెలిసిన రైతు నాయకుడని.. కేంద్రంలో ఇండియా కూటమి ఏర్పడితే జీవన్‌రెడ్డికి కేంద్ర వ్యవసాయ మంత్రిగా నియమించే బాధ్యత తను తీసుకుంటానని రేవంత్ హామీ ఇచ్చారు.

దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో..

దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో ఉండాలని మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లి జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాముడి పేరుతో ఎంత కాలం రాజకీయం చేస్తారని ప్రశ్నించారు. తానూ హిందువునేనని, దేవున్ని నమ్ముతానని, ఎవరి ధర్మం, ఎవరి జాతి వారిదేనని, అందరినీ గౌరవించుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. దేవుడు, మతం పేరుతో వ్యాపారం చేసే వారిని ఊరి పొలిమేర దాక తరిమికొట్టి శాంతి, భద్రతలను కాపాడుతామని చెప్పారు. బిడ్డ కవిత బెయిల్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఐదు పార్లమెంట్ సీట్లను బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మోడీ, కేసీఆర్ ఇద్దరూ తొడు దొంగలేనని, ఇద్దరినీ రాజకీయంగా బొంద పెట్టాలన్నారు. కేసీఆర్, కేటీఆర్ అవినీతి, కాళేశ్వరం, హైదరాబాద్ భూముల అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఈటల రాజేందర్ ఎందుకు ఫిర్యాదు చేయలేదని అన్నారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు మునుగులో మోడీ భజన చేస్తున్నారని విమర్శించారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్‌రెడ్డి ని గెలిపించాలని కోరారు.

బీజేపీని ఓడించాలి : సీపీఐ నేత చాడ

రాజ్యాంగాన్ని మార్చుతామని.. మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డికి మరింత బలం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి, ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్‌బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

తేయాకు కార్మికుల ప్రభావిత ఉత్తర బెంగాల్‌లో...


బీజేపీ, టీఎంసీ మతతత్వ ఎజెండా

- ప్రజల జీవితాన్ని హత్తుకునే అంశాలపై వామపక్ష కూటమి ప్రచారం
- సంక్షోభంలో లక్షలాది కుటుంబాలు

- జె.జగదీష్, నవతెలంగాణ

ఉత్తర బెంగాల్‌లో తొలి రెండు దశల పోలింగ్‌లో తేయాకు తోటల క్షీణత, కార్మిక కుటుంబాల దుస్థితిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలు, తృణమూల్ ప్రభుత్వ వైఖరి లక్షలాది కుటుంబాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. అలీపుర్దార్, జల్పాయి గుడి, కూచ్ బీహార్, డార్జిలింగ్ లోక్‌సభ నియోజకవర్గాలలోని జనాభాలో సగానికి పైగా ప్రజలు తేయాకు తోటల రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ తేయాకు తోటలపై సరళీకరణ విధానాల నీడ గత పదేండ్లలో అపారంగా పెరిగింది. దీంతో కార్మిక కుటుంబాల దుస్థితి ఎన్నికల్లో ప్రతిబింబించకుండా ఉండేందుకు బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్‌లు మతతత్వాన్ని, మతతత్వ భావాలను వ్యాప్తి చేస్తున్నాయి. మరోపక్క వామపక్ష కూటమి ప్రజల జీవితాలను హత్తుకునే అంశాలపై ప్రచారం చేస్తోంది.

ఆల్ ఇండియా ప్లాంటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి జియావుల్ ఆలం మాట్లాడుతూ 1953 టీఈ చట్టాన్ని బీజేపీ రద్దు చేయడంతో టీ మార్కెటింగ్, నియంత్రణ వ్యవస్థలో తరచూ మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. 'టీ ఉత్పత్తి, నాణ్యత, వేలం, ఎగుమతి, దిగుమతులు, ధరల స్థిరత్వంపై ఎటువంటి నియంత్రణ లేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తోటలు కూడా క్షీణించాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రసిద్ధ డార్జిలింగ్ టీ ఉత్పత్తి సగానికి పడిపోయింది.'.. అని తెలిపారు.



కనీస వేతనం పునరుద్ధరణకు ఇష్టపడకపోవడంతో కార్మికులు ఇతర ఉద్యోగాలు వెతుక్కుంటూ వలస వెళ్లాల్సి వస్తుంది. బెంగాల్, బీజేపీ పాలిత అస్సాంలో కనీస వేతనం రూ.250 ఉంది. కేంద్రం డిజిటల్ ఇండియా ప్రకటన ప్రకారం ఈ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు అందలేదని జియావుల్ ఆలం చెప్పారు. బెంగాల్‌లోని తేయాకు తోటలకు కేంద్ర విధానాల వల్ల చాలా నష్టం కలిగింది.

డార్జిలింగ్ మినహా మిగిలిన మూడు నియోజక వర్గాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయబడ్డాయి. అడవులపై ఆధారపడి జీవించే వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అటవీ పరిరక్షణ చట్టం, అటవీ ఖనిజాల వినియోగ చట్టంలో కేంద్రం చేసిన సవరణలు పర్యావరణ సమతుల్యతకు, గిరిజనుల జీవనోపాధికి విఘాతం కలిగిస్తున్నాయి. అటవీ ఆక్రమణలను, దోపిడీలను ప్రోత్సహించే ఈ విధానాలను ఎన్నికల సమయంలోనూ ప్రయోగిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగాలు క్షీణతను ఎదుర్కొంటు న్నాయి. పాఠశాల, కళాశాల స్థాయిల్లో డ్రాపౌవుట్లు కొనసాగుతున్నాయి.

బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణీ




నవతెలంగాణ-సిటీబ్యూరో

మండుతున్న వేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, , పాదచారులు, వాహనదారులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. అలాగే రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం తదితరులు పాల్గొన్నారు.

'కాసాని నామినేషన్‌కు పెద్ద ఎత్తున తరలివెళ్దాం'

- బీఆర్ఎస్ 'మహేశ్వరం' ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



నవతెలంగాణ-చైతన్యపురి

బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్దామని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సోమవారం గ్రీన్ హిల్స్ కాలనీ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్‌లో మరోసారి హ్యాట్రిక్ గా గులాబీ జెండా ఎగురవేద్దాం అని, రాజేంద్రనగర్‌లో మంగ ళవారం(నేడు) ఉదయం 10 గంటలకు నిర్వహించే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ కార్యక్ర మానికి మద్దతు తెలుపుదామని అన్నారు. మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లాఅధ్యక్షులు, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ పరిశీలకులు, పార్టీ జిల్లా శ్రేణులు,ఇతర ముఖ్య నేతలు హాజరవు తారని తెలిపారు.



ఎమ్మెల్యే బలాల ప్రచారం

నవతెలంగాణ-సంతోషనగర్

అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరం తరం పనిచేసే అసదుద్దీన్ ఒవైసీని ఎంపీగా మరోసారి గెలిపించాలని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా చావునీ చావుని డివిజన్‌లోని సుల్తాన్ దహరా, కుర్మగూడ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఎంఐఎంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఐఎంకు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మంచి ఆదరణ ఉందని, అభివద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నట్టు ఆయన తెలి పారు. కార్యక్రమంలో చావునీ కార్పొరేటర్ సలాం షాహిద్మాన్, ఓల్డ్ మలక్ పేట్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ, కార్పొరేటర్ ముర్తుజాఅలీ, ఎంఐఎం నాయకులు సయ్యద్ అలీం, అబ్రార్, కార్యకర్తలు నాయకులు సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలోని రామకష్ణ పురం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్, బీజేపీల నుంచి పలువురు ముఖ్య నాయకులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్య నాయకులు, మాజీ కౌన్సిలర్, డెక్యర్ నాయక్, పాంప్ యాదగిరి, మహమ్మద్ షఫీ, మహమ్మద్ పటేల్, ఎండీ పాషా, ఇస్మాయిల్, సురేష్, పలువురు భారీ ఎత్తున కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు, టీపీసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, వాగ్దానాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. చేవెళ్ల అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ,రామకష్ణ పురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, హరినాథ్ రెడ్డి, టీపీసీసీ ఎన్నికల ఇన్‌చార్జి నిజాముద్దీన్, నేరెళ్ల శారద, రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే మహమ్మద్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యామ నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ కార్యక్రమానికి సోమవారం తుర్కయంజాల్ నుంచి బీఆర్ఎస్ నాయకులు భారి ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను మభ్యపెడుతున్నదని అన్నారు. కల్లబొల్లి మాటలతో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు. భువనగిరి లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. నామినేషన్‌కు తరలివెళ్లిన వారిలో కందాడ లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, చెవుల దశరథ, కాకుమాను చిన్నయ్య, బొడ్డు శ్రీను, గౌని రాజు గౌడ్, బద్ధం వెంకట్ రెడ్డి, వసపరి బాబయ్య, వట్నాల ధనుంజయ్ గౌడ్, రాజు చారి, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గనగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మదేవి సింహవాహనం బలిపీఠం పోతాలింగం శిఖరం నూతన ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు ప్రారంభించారు. భక్తులు, ప్రధానర్చకులు వేదమంత్రోచ్చరణలతో ప్రత్యేక స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా ఎమ్మెల్యేను సత్కరించారు. శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు చీర శ్రీనివాస్,చీర సురేష్, ఇమ్మిడి బీరప్ప,చీర గణేష్,సిద్దాల నర్సింహా,బెజవాడ గణేష్,ఇమ్మిడి శ్రీశైలం,ఇమ్మిడి రాములు,ఇమ్మిడి సింగమయ్య,చీర శ్రీశైలం,చీర శివకుమార్,చీర తిరుమలేష్,సిద్దాల పొచయ్య,చీర రవి,చీర ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-శంషాబాద్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే.నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని మల్కారం గ్రామా నికి చెందిన దారా కృష్ణయ్య (55) సోమవారం మధ్యాహ్నం షాబాద్-శంషాబాద్ రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన స్కూల్ బస్సు శంషాబాద్ నుంచి షాబాద్ రూట్‌లో వెళుతున్నది. స్కూల్ బస్సును అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవర్ నడపడంతో కృష్ణయ్యను బస్సు ఢీకొట్టింది. దాంతో రోడ్డుపై పడిపోవడం తో ముఖంపై, తలకు కాళ్ళ పై తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అతని కొడుకు, రక్తగా యాలతో ఉన్న తన తండ్రిని హుటాహుటిన శంషాబాద్‌లోని సన్‌రైస్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. డ్యూటీ డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో మృతుని కొడుకు తన తండ్రి మరణానికి కారణ మైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరు తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతీ నీటి బొట్టు ప్రాధాన్యమే

- భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడేలా భూగర్భ జలాలను సంరక్షించాలి
- ఇంటి రూఫ్ పైన పడే వర్షపు నీటిని వృధా చేయకుండా స్టోరేజ్ చేయాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రాణకోటికి మూలాధారమైన నీటిని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ప్రతీ వర్షం బొట్టు ప్రాధాన్యమే. ప్రస్తుత మన అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి వర్షపు నీరు ఏ మాత్రం వధా చేయకుండా భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గంతలు ఏర్పాటు చేసుకోవడానికి వర్షపు నీటిని సంరక్షించుకోవడం, వర్షపు నీటి ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటి రూఫ్ పైన పడే వర్షపు నీటిని వృధా చేయకుండా స్టోరేజ్ చేసి, భూగర్భ జలాలను పెంచే దిశగా జీహెచ్ఎంసీ పరిధిలో చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్లో సోమవారం ప్లంబింగ్ వర్కర్లు, మేస్త్రీలకు నగరంలో నీటి సమస్యలు రాకుండా చూడటం, తగిన పరిష్కారం, వర్షపు నీటి సంరక్షించుకోవడం, భూగర్భ జలాలు పెరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణను ఇచ్చారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి అందుబాటులోకి వచ్చిన వినూత్న ప్రాసెస్‌ల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఈపీటీఆర్ఐ కన్సల్టెంట్ (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) విజయ్ కుమార్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రాజెక్ట్ సీఈవో కల్పనా రమేష్ నీటి సంగ్రహం, వినియోగం, వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి ఉపయోగించడం, కాలుష్యాన్ని నివారించడం, రీఛార్జ్ పిట్స్, నీటిని నేల పొరల్లో ఇంకించే విధానం, నీటిని శుద్ధి చేసే విధానాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఇంటి కప్పుపై వర్షపు నీటిని ఏ విధంగా సంరక్షించుకోవాలి అన్న దానిపై రూపొందించిన వీడియోల ద్వారా వివరించారు. ఓడికే యాప్ డౌన్లోడ్ చేసుకుని ఏమైనా సందేహాలు ఉంటే యాప్ ద్వారా అడగవచ్చు అని సూచించారు. ఈనెల 24, 25వ తేదీల్లో కూడా వర్షపు నీటి సంరక్షణపై ప్లంబింగ్ నిపుణుల శిక్షణ నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు గూగుల్ ఫారం https://forms.gle/rJnheoVKSEU4VDnJAలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ (యూసీడీ)వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉప్పల ఫౌండేషన్

నవతెలంగాణ- నాగోల్

నిరుపేద ఆడబిడ్డల వివాహాల కోసం ఉప్పల పౌండేషన్ ఆధ్వర్యంలో తమకు తోచిన సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఉప్పల శ్రీనివాస గుప్తా వారికి అండగా నిలుస్తున్నారు. యాదగిరి గుట్ట బీసీ కాలనీకి చెందిన భావన వివాహం ఉన్నందున కుటుంబసభ్యులు వారి బంధువులతో కలిసి సోమవారం నాగోల్ డివిజన్‌లోని కో-ఆపరేటివ్ కాలనీ లో గల ఉప్పల శ్రీనివాసగుప్త నివాసంలో ఉప్పల శ్రీనివాస గుప్తాను కలిసి తమ వివాహానికి మీకు తోచిన సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్తా వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని వెంటనే భావన వివాహానికి కావలసిన మంగళ సూత్రం, మెట్టెలు, చీరతో పాటు గాజులను అందించి అండగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలను ఆదుకోవడం ఆనందంగా ఉందని తనకు తోచిన విధంగా సహాయం చేస్తున్నట్టు తెలిపారు. తమకు అండగా నిలుస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. భాస్కర్, జి.మధుసూధన్ రెడ్డి , వధువు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గైర్హాజరైన వారిపై క్రిమినల్ కేసులు

- సస్పెన్షన్ కోసం హెచ్ఓడీలకు సిఫార్సు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల విధుల కోసం నియమితులైన అధికారుల్లో శిక్షణ తరగతులకు గైర్హాజరైన 30 మందిపై జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కొరడా ఝులిపించారు. శిక్షణ తరగతులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆర్.పీ యాక్ట్ 1951 సెక్షన్ 134 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు కమిషనర్ పేర్కొన్నారు. వారిని సస్పెండ్ చేయాలని సంబంధిత హెచ్‌వోడీలకు సిఫార్సు చేసినట్టు తెలిపారు.

కేసు నమోదైన సిబ్బంది వివరాలు

డి. సంజీవరావు, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, బొల్లారం, ఎండి. జహంగీర్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, బొల్లారం, ఎస్.లింగమూర్తి, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్, చాదర్ ఘాట్, మహమ్మద్ మహమూద్, సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ ఎడ్లికేషన్ డిపార్ట్‌మెంట్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఆనంద్ బస్తీ, దూద్ బౌలి, ఆర్.సురేష్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, సీనియర్ అసిస్టెంట్, డీ.ఈ.ఓ కార్యాలయం, హైదరాబాద్, టీ. సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, డీ.ఈ.ఓ కార్యాలయం, హైదరాబాద్, కే..మాణిక్యం, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, తిరుమలగిరి, మహమ్మద్ అన్వరుల్లా షరీఫ్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, బండ్లగూడ, జీ. సురేష్, స్కూల్ అసిస్టెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ బాయస్ హై స్కూల్, పాటిగడ్డ, ఎస్.చంద్ర శేఖర్, సూపరిండెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, సైఫాబాద్ లకిడికాపూల్, కే.కుమార్, సీనియర్ అసిస్టెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ, బీ.రామకష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ట్స్ కాలేజ్, ఓయూ, కే.కిరణ్,అసిస్టెంట్ ప్రొఫెసర్, పిజి కాలేజ్, ఓయూ, ఇ. ఉపేందర్ రావ్, అసిస్టెంట్ ప్రొఫెసర్,కోటి ఉమెన్స్ కాలేజ్, డా .ఐజీ.శ్యాంసుందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కోఠి ఉమెన్స్ కాలేజ్, సీ.సనత్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కోఠి ఉమెన్స్ కాలేజ్, ఎం.సతీశ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్, జీ. దేవేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్, షేక్ తన్వీర్ అహమ్మద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నిజాం కాలేజ్, డా.ఎం.నింగం అసిస్టెంట్ ప్రొఫెసర్, సైఫాబాద్ సైన్స్ కాలేజీ, డీ. విజయ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సైఫాబాద్ సైన్స్ కాలేజీ, బీ.తిరుపతి. పిటీఎల్,సైన్స్ కాలేజ్, సైఫాబాద్, ఎం.రాములు, పిటీఎల్,సైఫాబాద్, సైన్స్ కాలేజీ, డా.ఆర్. దేవేందర్, పిటీఎల్,సైఫాబాద్, సైన్స్ కాలేజీ, కే. వెంకటేశ్వర్ రెడ్డి, డీఎస్‌టీఓ, కమర్షియల్ టాక్స్ శాఖ, పంజాగుట్ట డివిజన్, దేసాయి జగదీశ్వర ప్రసాద్ ఏసీటీఓ / ఎస్‌టీఓ , కమర్షియల్ టాక్స్ శాఖ, చార్మినార్ డివిజన్, ఎం.కనకయ్య,ఏసీటీఓ / ఎస్‌టీఓ, కమర్షియల్ టాక్స్ శాఖ, చార్మినార్ డివిజన్, భద్రాద్రి చేపూరి, జూనియర్ లెక్చరర్, టీఎంఆర్ఐఎస్, జూనియర్ కాలేజ్, ఫాలక్ నామా, సయ్యద్ అబ్దుల్లా జుబేర్, టీచర్, టీఎంఆర్ఐఎస్, బాయ్స్ జూనియర్ కాలేజ్, బార్కాస్, వై.ప్రదీప్ కుమార్, ఇంగ్లీష్ టీచర్ టీఎంఆర్ఐఎస్, టీఎంఆర్ఎస్ (బాయ్స్-1), సికింద్రాబాద్.

అరుదైన ఖనిజాల అన్వేషణలో జీఎస్ఐ కీలక పాత్ర

- కేంద్ర గనుల మంత్రిత్వ అదనపు కార్యదర్శి సంజయ్ లోహియా



నవతెలంగాణ-నాగోల్

వ్యూహాత్మక, అరుదైన, క్లిష్టమైన ఖనిజాల అన్వేషణలో జీ.ఎస్.ఐ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర మైన్స్ మంత్రిత్వ అదనపు కార్యదర్శి సంజయ్ లోహియా అన్నారు. సోమ వారం నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల జి.యస్.ఐ శిక్షణా సంస్థ కార్యాలయంలో నాలుగు రోజులపాటు ఏర్పాటుచేసిన "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ (ఎన్‌జీడీఆర్) పోర్టల్, కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణ అధునాతన సాంకేతికతలు" అంశంపై శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. డైరెక్టర్ జనరల్ ఎన్ .జనార్దన్ ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. మాథ్యూ జోసెఫ్, డైరెక్టర్ వివేక్ కుమార్ శర్మ, డైరెక్టర్ సమక్షంలో ప్రారం భించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్, డైరెక్టర్లు, కోర్ ఫ్యాకల్టీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఖనిజ అన్వేషణ ప్రాజె క్టులకు ముఖ్యంగా వ్యూహాత్మక, అరుదైన, క్లిష్టమైన ఖనిజాల అన్వేషణకు జియో సైంటిస్టులకు అవసరమైన జ్ఞానం, సాధనాలను అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్య శాల మొదటి రోజు "నేషనల్ జియోసైన్స్ డేటా రిపోజిటరీ పోర్టల్ గురించి శిక్షణతో ప్రారంభమవుతుందని, తదుపరి మూడు రోజులు వ్యూహాత్మక, అరుదైన, క్లిష్టమైన ఖనిజాల అన్వేషణ కు కావాల్సిన అధునాతన పద్ధతులపై శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంజయ్ లోహియా మాట్లాడుతూ నేషనల్ మినరల్ ఎక్స్ప్లోరేషన్ ట్రస్ట్‌కు సమర్పించేటప్పుడు ప్రాజెక్ట్ ప్రతిపాదనల రూపకల్పన, ఆమోదం సమయంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి శిక్షణ తరగతులలో పాల్గొన్న వారికి వివరించారు. రెండు కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల కోసం అన్వేషణలో అధునాతన పద్ధతులపై వాటాదారులకు అధిక నాణ్యత శిక్షణను అందించడానికి జి.యస్.ఐ శిక్షణా సంస్థ కట్టుబడి ఉందని డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ విభాగాధిపతి అన్నారు. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, రాష్ట్ర గనుల మంత్రిత్వ శాఖలు, ఇతర ప్రయివేటు నోటిఫైడ్ ప్రయివేటు ఎక్స్ప్లోరేషన్ ఏజెన్సీల నుండి మొత్తం 64 మంది భూ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని ప్రజా సంబంధాల అధికారి డాక్టర్. మల్లేష్ గంజి తెలిపారు.

మహిళలకు చదువు ఎంతో అవసరం



- ప్రథమ్ ఫౌండేషన్ స్టేట్ హెడ్ రాంబాబు

నవతెలంగాణ-చైతన్యపురి

నేటి సమాజంలో మహిళలకు చదువు ఎంతో అవసరమని ప్రథమ్ ఫౌండేషన్ స్టేట్ హెడ్ రాంబాబు అన్నారు. సోమవారం ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెకండ్ ఛాన్స్ ప్రోగ్రాంలో సోమవారం ఓపెన్ టెన్త్ ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాంబాబు ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ప్రథమ్ కల్పిస్తున్న సెకండ్ ఛాన్స్ ప్రోగ్రాం అవకాశం ఉపయోగించుకోవాలన్నారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేంద్ర మాట్లాడుతూ టెన్త్ తరువాత కూడా చాలా అవకాశాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ పై చదువులు చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నికృష్ణ , లత, పరిమళ, కవిత, జోతి, మీనాక్షిరత్న పాల్గొన్నారు.

నయనానందకరం సుష్మ వీణల నర్తనం

నవతెలంగాణ-కల్చరల్

కళా సాగరం సంస్థ నిర్వహణలో యువ జనోత్సవంలో భాగంగా ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ భాగవతుల సేతురాం శిష్యురాండ్రు సుష్మా మహంతి ఉదయ్, వీణ గణేష్ ల కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది. వారు వసుదేవా చార్య కీర్తన మామవతు శ్రీ సరస్వతి అంశంతో ఆరంభించి త్యాగయ్య కీర్తనలు సాధించెనే మనసా, బ్రోవ భారమా, ఎన్నగ మనసు కు రానితో పాటు నారాయణ తీర్థ తరంగం ను లలిత మనోహరంగా నర్తించారు గురువు సేతురామ్ నట్టువాంగం చేయగా ఎం.శ్రీనివాస్ గాన సహకారం అందించారు నాగేశ్వర రావు అనిల్ కుమార్ మృదంగం వాయు లీనం పై సహకరించారు.





వర్షం నీరు ఒడిసి పట్టాలి..

- ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి శిక్షణ
- ఈపీటీఆర్ఐ ఆధ్వర్యంలో సంయుక్త నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలను పెంచేందుకు జలమండలి, ఈపీటీఆర్ఐ, జీహెచ్ఎంసీ సంయుక్తంగా చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్లంబర్స్, మేస్త్రీలకు సోమవారం నుంచి మూడు రోజుల పాటు (22, 24, 25 తేదీల్లో) శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి మొదటి రోజు శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వర్షం నీరు సంరక్షణలో ఇంకుడు గుంతల నిర్మాణం ఎంతో ముఖ్యమన్నారు. వర్షం నీరును ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందులో భాగంగానే వాటి నిర్మాణంపై ప్లంబర్స్, మేస్త్రీలకు 3 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. వీరంతా ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉంటారన్నారు. జూబ్లీ హిల్స్‌లో జలమండలి నిర్మించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్‌ను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందులో వర్షం నీటిని ఒడిసి పట్టే వివిధ పద్దతులను చర్చించారు. శిక్షణ తీసుకుంటున్న వారు ఒకసారి థీమ్ పార్క్‌ను సందర్శించాలని సూచించారు. 24, 25 తేదీల్లో శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు 8639619366 ఫోన్ నెంబర్ ద్వారా లేదా eptrienviro@gmail.com కు మెయిల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, జీఎం రాజేందర్, ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేకాధికారి జాల సత్య నారాయణ, రిసోర్స్ పర్సన్ కల్పన, ప్లంబర్స్, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల ముందు పారుతున్న మురుగునీరు..



నవతెలంగాణ-సిటీబ్యూరో

డ్రయినేజీ మురుగు నీరు రోడ్ల పైన , ఇండ్ల ముందర పారుతున్నా శాశ్వత పరిష్కారం కనుగొనాలని కాలనీ వాసులు విన్నవించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ బోడుప్పల్ ఈస్ట్ బాలాజీ హిల్స్‌లో వారం రోజుల కొకసారి డ్రయినేజీ నీరు పొంగుతుంటోంది. దాంతో ఆ నీరంతా రోడ్ల మీదకు ఇండ్ల ముందు పారుతూ ఉంటుంది. మున్సిపల్ అధికారులకు ఆన్‌లైన్ ద్వారా స్థానికులు ఫిర్యాదు చేస్తే వచ్చి క్లియర్ చేస్తారు. రోడ్ల పై వేసిన డ్రయినేజీ వెస్టజ్ ను తిరిగి క్లియర్ చేయమని కోరగా క్లియర్ చేస్తున్నారు. అయితే ఇదంతా అయ్యే సరికి మరలా డ్రయినేజీ పొంగడం కంప్లయింట్ ఇవ్వడం షరా మామూలైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని, అటు అధికారులకు, స్థానిక కార్పొరేటర్ కు దాదాపు సంవత్సరం నుంచి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకునే వారేలేరని వాపోతున్నారు.

అదే విధముగా గా రోడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నం గా ఉందని వారు చెబుతున్నారు. వర్షాకాలం లో పాడై పోయిన రోడ్లు ఇంత వరకు కాలనీ ల లో పాచ్ వర్క్ చేయలేదని విమర్శలు ఉన్నాయి. ఉప్పల్ కమాన్ నుంచి బోడుప్పల్ కు వెళ్ళే మెయిన్ రోడ్డు ఈ కాలనీ కుండా వెళుతుంది. అది వర్షాలకు పూర్తి గా గుంటలతో రాళ్ళు పైకి లేచి ఉండడంతో వచ్చే పోయే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న చిన్న యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం అనేక స్కూల్ బస్సులు, ఆటో లు వెళ్తుంటాయి. అయినా కూడా అధికారులకు రోడ్లు బాగుచేద్దామనే ఆలోచన లేదని స్థానికులు మండిపడుతున్నారు. పేరు కే కార్పొరేటర్ లు జెండా వందనాల రోజున హామీలు మాత్రం ఇచ్చి వెళ తుంటారని.. కాలనీ వాసులు సమస్యలు అస్సలు పట్టవని ప్రజలు అంటున్నారు. డ్రయినేజీ సమస్య చిన్నదని.. పైనుంచి వస్తున్న డ్రయినేజీ లైన్ ను స్ట్రెయిట్ గా కలిపేస్తే ఆ వాటర్ ఇట్టు పక్క కు రాకుండాఉంటుందని, ఈ విషయాలన్నింటినీ అధికారులకు కార్పొరేటర్‌కు విన్నవించామని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని నాచారంలో నిర్వహించిన బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఆయన వెంట సాయి జన్‌శేఖర్, మేడల మల్లికార్జున్‌గౌడ్, మేకల ముత్యంరెడ్డి, దాసరి కర్ణ, భూపాల్ రెడ్డి, రమణారెడ్డి, పాండురంగన్‌గౌడ్, సాయిబాబా, ప్రేమ్‌కుమార్ ఏల్లేష్, హరిప్రసాద్, సాయి, బొట్టు యాదగిరి, రాజబాబు, నర్సింగరావు, పెంటయ్య, మాజీ కార్పొరేటర్, కొత్తరామారావు, గంధం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా నాయకులను కలిసిన ఈటల



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పరిధిలోని 135 డివిజన్ వెంకటాపురంలోని సామాజిక సంఘ సేవ నాయకులను మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ కలిశారు. వెంకటాపురంలో నివసించే తాటికొండ పట్టాభి, ఆయన సోదరుడు తాటికొండ కమలయ్య అల్పాహార విందుకు ఈటలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. కేంద్రంలో మోడీ సర్కార్ ఉంటేనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని ఈటల తెలిపారు. 144 కోట్ల భారతీయుల ఆశయాలను నెరవేర్చడంలో బీజేపీతోతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు మల్లికార్జున గౌడ్, నిమ్మ కృష్ణారెడ్డి, శేఖర్, రవి, కిరణ్, లక్ష్మణ్, మాణిక్య రెడ్డి, మురళీ, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుజాత ఉన్నారు.

ఘనంగా వీ.ఐ లెనిన్ 154వ జయంతి



నవతెలంగాణ-కాప్రా

మార్క్సిస్టు నేత వీ.ఐ.లెనిన్ 154వ జయంతిని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటిరవి, జె. చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోమటి రవి మాట్లాడుతూ.. లెనిన్ ప్రపంచంలోని పీడిత ప్రజల పక్షాన పోరాడిన మార్క్సిజం అజేయమని నిరూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో నిరూపించి సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టుల రాజ్యాన్ని స్థాపించారని గుర్తు చేశారు. పీడిత ప్రజల పక్షాన నిలిచి ఏ దేశంలోనైనా సోషలిజం సాధించవచ్చని రుజువు చేశారని తెలిపారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమంలో సామ్రాజ్యవాద శక్తులను ఎదుర్కొనే ప్రక్రియను ఆచరణలో రుజువు పరిచారని చెప్పారు. కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం ఏదీ లేదన్నారు. అదే ప్రజలకు మేలు చేస్తుందని చెప్పారు. నేడు దేశంలో ఫాసిజాన్ని మతతత్వంతో జోడించి సాగిస్తున్నారని పేర్కొన్నారు. దాన్ని సైతం ఎదుర్కొనే ప్రాపంచిక ధృక్పథాన్ని లేనినిజం బోధించిందన్నారు. అనంతరం సభికులందరూ లెనిన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో పి.బి చారి, నర్సింగరావు, ఉదయ భాస్కర్, ఉన్నికృష్ణ, శివన్నారాయణ, శివరామకృష్ణ, శ్రీనివాస్, గణేష్, ప్రసాద్ బాబు, గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, చంద్రశేఖర్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు

చైన్ స్నాచర్‌ను పట్టుకున్న స్థానికులు



నవతెలంగాణ-ఉప్పల్

చైన్ స్నాచర్లకు పాల్పడుతున్న వ్యక్తిని స్థానికులు వెంబడించి పట్టుకున్న ఘటన రామంతాపూర్ పరిధిలోని గోకులం నగర్‌లో చోటు చేసుకున్నది. బాధితురాలు యాదమ్మ కుమారుడు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గోకులంనగర్‌లో సోమవారం ఉదయం ఐదు గంటలకు ఇంటి ముందట వాకిలిని శుభ్రపరుస్తున్న యాదమ్మ మెడలో ఉన్న నాలుగు తులాల గొలుసును ఓ అగంతకుడు ఆకస్మాత్తుగా వచ్చి తెంచు కొని పారిపోతుండగా స్థానికులు పట్టుకున్నారు. వెంటనే ఉప్పల్ పోలీసులకు అప్పజెప్పారు. గొలుసును బలంగా లాగడంతో యాదమ్మ మెడకు గాయాలయ్యాయి.

కీసర 108 సిబ్బందికి రాష్ట్ర స్థాయి అవార్డు



- రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిత్రం రవి

నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ చిత్రం రవి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్నారు. స్టేట్ లెవెల్ బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్‌ను ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ రాష్ట్ర డైరక్టర్ వెంకటేషం, స్టేట్ హెడ్ ఖలీద్ మేడ్చల్ జిల్లా 108 కార్యాలయంలో అందజేసి అభినందించారు. స్టేట్ లెవెల్ బెస్ట్ పర్ఫామెన్స్ ప్రశంసా పత్రంతో పాటు క్యాష్ అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ.. తన సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇక ముందు ఇంకా మంచిగా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన సంస్థ స్టేట్ హెడ్ ఖలీద్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్‌జాన్ షాహిద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సెల్ టవర్ పనులు నిలుపుదల చేయాలి



నవతెలంగాణ-కీసర

సెల్ ఫోన్ టవర్ పనులు నిలుపుదల చేయాలని నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కుమార్‌కు కౌన్సిలర్ మాధిరెడ్డి వెంకటరెడ్డి కాలనీవాసుల కలిసి వినతిపత్రం అందజేశారు. ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని రోడ్డు నెంబర్ 2లో సిద్ధి రెసిడెన్సి ఎదురుగా బిల్డింగ్ పై నిర్మిస్తున్న సెల్ ఫోన్ నెట్ వర్క్ టవర్ పనులు ఆపాలని కమిషనర్‌కు వివరించారు. కాలనీలలో సెల్ ఫోన్ నెట్ వర్క్ టవర్లు పెట్టడంతో వాటి నుంచి విడుదలయ్యే విద్యుత్ అయస్కాంత తరంగాలు, రేడియో ఫ్రీక్వెన్సీ తరంగాలతో బ్రెయిన్ ట్యూమర్, క్యాన్సర్, చర్మ వ్యాధులు, పిల్లలు పుట్టక పోవటం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ షేక్ షఫిక్, మాజీ వార్డు మెంబర్ సత్యం సాగర్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కిష్టారెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, వెంకటరమణ, పాల్గొన్నారు.

అఖిల ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని చర్లపల్లిలో ఏర్పాటు చేసిన అఖిల ఫుడ్ కోర్ట్‌ను చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందజేయాలని ఫుడ్ కోర్ట్ యజమాని అఖిల రంజిత్‌లకు సూచించారు. ఆమె వెంట నాయకులు బాల్ రెడ్డి, ప్రభుగౌడ్, రాజుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, సదానంద్, వెంకటరెడ్డి, భాను, హరి ప్రసాద్, దొరబాబు, తదితరులున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో విజయకేతనం ఎగరేయాలి

- కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేయ్యాలని సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి జనజాతర ఎన్నికల బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ సహనానికి, ధైర్యానికి, పోరాటతత్వానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా, మీ మీద అక్రమ కేసులు పెట్టి వేధించినా, ఏమాత్రం అదరక, బెదరక, ధైర్యంగా లక్ష్యం కోసం పనిచేసి 2023 ఎన్నికల్లో విజయం సాధించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో మీ త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఇక లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 25 రోజులు పార్టీకోసం పనిచేస్తే 5 ఏండ్లు మీకోసం పనిచేస్తానని హామీనిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని మనం గెలుపించుకోవాలని, రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. రైతులు, నిరుద్యోగులు, బడుగు బలహీనర్గాలు ఆనందంగా ఉండాలి అంటే కాంగ్రెస్ పార్టీని మనం గెలిపించుకోవాలన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందులో మేడ్చల్ లో ఒక డిగ్రీ కాలేజీ కావాలని, అలాగే మల్కాజిగిరి లో బోర్ వెల్స్ పునరుద్ధరణ చెయ్యాలని, గేటెడ్ కమ్యూనిటీలలో తాగునీటి సమస్యలు ఉన్నాయని, వారికి సరిపడా నీటిసరఫరా అందించాలని కోరారన్నారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పరిశ్రమల వలన గాలి, నీరు కలుషితమై అక్కడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నరని తెలిసిందన్నారు. ఈ సమస్యను మన సీఎం సహకారంతో పరిష్కరించుకుందామన్నారు. కొంపల్లి ఫ్లైఓవర్ పనులు నత్తనడకన నడవడం వలన ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్తున్నారని... ఆ పనులు వేగవం తం అయ్యేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నానన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి డివిజన్ లో 100 పడకల ఆస్పత్రి కావాలని.. ఎన్నికల తర్వాత మంజూరు చేస్తారని కోరుతున్నామన్నారు. అలాగే ఉప్పల్ నియోజకవర్గంలో ఒక డిగ్రీ కాలేజీ, ఒక జూనియర్ కాలేజీ కావాలని కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో తాగునీటి, పారిశుధ్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి...ప్రభుత్వ సాయంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సీఎం సహకారంతో పార్లమెంట్ పరిధిలోని వాటర్ లేక్‌లను పునరుద్ధరణ చేసి, వాటి చుట్టూ రిక్రియేషనల్ పార్క్‌లు నిర్మిస్తామని తెలిపారు. తన ప్రజల కోసం పార్లమెంట్ లో గళం విప్పి పోరాడటానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. మే 13 వ తేదీన చెయ్యి గుర్తు పైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కేసీఆర్ హయాంలో ఉత్తమ పరిపాలన

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- 24న రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఉత్తమ పరిపాలన చేశారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు అవుతున్నాయో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిద్దామని కార్యకర్తలకు సూచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. అందరూ కలిసి కాంగ్రెస్, బీజేపీ పార్టీని ఓడగొట్టి బంపర్ మెజార్టీతో గులాబీ జెండా ఎగరేద్దామని దిశా నిర్దేశం చేశారు. అనంతరం పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 24న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ వేస్తున్నారని పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. అమలు కానీ ఆరు గ్యారంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. మహిళలకు రూ.2500, యువతులకు స్కూటీ ఇస్తామని మోసం చేసిందన్నారు. రైతుబంధుకు రాంరాం పలికారని తెలిపారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.....కొడంగల్‌లో తన్నితే మల్కాజిగిరి వచ్చి ఎంపీ అయిన రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ప్రజలకు కోసం ఒక్క సారైనా పార్లమెంట్‌లో గొంతెత్తాడా అని ప్రశ్నించారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్ రెడ్డి ఎక్కడి నుంచో వచ్చి మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారని, వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను హుజూరాబాద్, గజ్వేల్ ప్రజలు తరిమితే నేడు మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ చెల్లని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా విమర్శించారు. 'నేను ఇక్కడి వాడిని మీ మధ్యనే ఉ ంటా ఒక్కసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేయర్లు, వైస్ చైర్మెన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఏఎస్‌రావునగర్ డివిజన్ నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం



నవతెలంగాణ-కాప్రా

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రాగిడి గెలుపు కోసం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ నాయకులతో మార్కండేయ నగర్ పద్మశాలీ భవన్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం ప్రతి గడప తిరుగుతూ ప్రచారం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనలాగే మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్ పాషా మాట్లాడుతూ మల్కాజిగిరి బరిలో ప్రాంతేతరులు ఉన్నారని, వారిని ఓడించాలని పేర్కొన్నారు. మన ప్రాంతం వ్యక్తిని గెలిపించుకోవాలన్నా రు. రాగిడి గెలుపు కోసం ప్రణాళిక బద్ధంగా గడపగడపకూ ప్రచారం చేయాలన్నారు. సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిపివేయబడ్డాయని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, బాలరాజు, మణెమ్మ, లక్ష్మి నారాయణ పటేల్, మురళీ పంతులు, శోభారాణి, శిరీషారెడ్డి, రహీం, రాజు, యాకయ్య, రాజురెడ్డి, మల్లేష్, మొగిలయ్య, సత్తెమ్మ, సత్యనారాయణ, తులసి, రమేష్ చారి, సాంబశివరెడ్డి, ప్రమోద్, బసవయ్య, రాజు గౌడ్, జనార్ధన్, నరసింహ, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు తథ్యం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్ బోస్
- కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌కు తరలిన నేతలు



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి విజయం తథ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీ.ఎస్ బోస్ అన్నారు. సోమవారం సీపీఐ ఉప్పల్, ఈసీఐఎల్ నేతలు సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు. ఈ సందర్భంగా వీ.ఎస్ బోస్ మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాలు తెలిసిన సునీతామహేందర్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలన్నారు. ప్రజా సమస్యలపై గళం వినిపించే సునీతను పెద్దల సభకు పంపాల్సిన బాధ్యత మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లదేనని ఉద్ఘాటించారు. అందుకే సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనను న్నామని పేర్కొన్నారు. త్వరలోనే సీపీఐ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అభ్యర్థి ని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఉప్పల్ మండల కార్యదర్శి పి. రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్యప్రసాద్, లక్ష్మీనారాయణ, ఎన్. నర్సింహా, నర్సింహారావు, మిరియాల సాయిలు, స్వామిదాస్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మురుగు..పరుగేనా?



- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పట్టింపు లేని పాలకులు.. స్పందించని అధికారులు

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ప్రధాన రహదారి, శిల్పారామం పక్కన గత ఆరు నెలలుగా మురుగు నీరు ఏరులై పారుతోంది. పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్ వద్ద వేలాది మంది టిఫిన్ చేయడానికి వస్తున్నారు. వారితో పాటు చుట్టు పక్కల ప్రజలు మురుగు కంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకులకు పట్టింపు లేకపోవడంతో మురుగునీరు ప్రజలకు శాపంగా మారింది. సమస్య పరిష్కరించాల్సిన అధికారులు స్పందించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇంకెన్నాళ్లు కంపు వాసనను భరించాలని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. మురుగు నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మురుగుతో ఇంకెనాళ్లు అవస్థలు పడాలి



ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకొక పోవడంతో మురుగు వాసనకు ప్రజలు, వాహనదారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. పక్కనే టిఫిన్ సెంటర్ ఉండటంతో వేలాది మంది టిఫిన్ చేస్తున్నారు. మురుగులోని ఈగలు, దోమలతో ప్రజలు అనారోగ్యలకు గురవుతున్నారు.

-భీష్మాచారి, సీపీఐ(ఎం) ఉప్పల్ డివిజన్ కార్యదర్శి

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

తూంకుంటలో కాంగ్రెస్ నిర్వహించిన జనజాతర సభకు కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ శేషు, డివిజన్ ఇన్‌చార్జి సీతారాంరెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సోమవారం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాజు, సుమన్, విఠల్‌నాయక్, మల్లారెడ్డి, ప్రశాంత్‌గౌడ్, సోమనాథ్, జగదీష్, శ్రీనివాస్ గౌడ్, సతీష్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, జీవన్, ఆరీఫ్, షాబుద్దీన్, తదితరులున్నారు.

జవహర్‌నగర్‌లో..

మల్కాజిగిరి పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యే అంతాయిపల్లిలో నిర్వహించే మల్కాజిగిరి జనజాతర సభకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, కల్లెపల్లి సదానంద్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్పొరేటర్ శ్రీదేవి ఆధ్వర్యంలో..



తూంకుంటలో నిర్వహించిన సీఎం సభకు చర్లపల్లి డివిజన్ నుంచి కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున వాహనాలతో బయలు దేరారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, డివిజన్ ఇన్‌చార్జి గిరిబాబు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా



- ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు

నవతెలంగాణ-ఉప్పల్

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు హెచ్చరించారు. సోమవారం ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్‌లో మెయిన్ రోడ్డు, కావేరి నగర్ కల్వర్ట్ వద్ద ఉన్న జీవీపీ (గార్బేజ్ వనరబుల్ పాయింట్) ఎలిమినేషన్ చేయడంలో భాగంగా జీవీపీ పాయింట్ వద్ద నూతన టెక్నాలజీ ద్వారా తయారైన సీసీ కెమెరా, విత్ మైక్ సిస్టం ఏర్పాటు చేసి కెమెరాలోని మెమొరీ కార్డును జీహెచ్ఎంసీ అధికారులు జీవీపీ పక్కన ఉన్న వ్యాపారస్తులకు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఫోన్‌కు అనుసంధానం చేశారు. దీంతో ప్రతిరోజు 24 గంటలు మానీటరింగ్ చేసేలా కెమెరాలు ఏర్పాటు చేశారు. అక్కడ చెత్త పడేసే వాహనదారులకు, పాదాచారులకు రూ. వెయ్యి జరిమానా విధిస్తామని మైకు ద్వారా తెలియజేస్తారు. ఈ విధానాన్ని కార్యాలయం నుంచి లేదా ఏ స్థలం నుంచి అయినా మానీటర్ చేసేలా ఏర్పాటు చేశారు. ఈ కెమెరాను స్థానిక వ్యాపారస్తులు టీ.రాజు, ఎండీ. ఇబ్రహీం స్పాన్సర్ చేశారు. ఈ కెమెరాలను డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం సెక్షన్ హెడ్ చందన, శానిటరీ సూపర్వైజర్లు రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, మహిళా విభాగం యూసీడీ సెక్షన్ నుంచి ఆర్పీ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికులతో కలిసి త్వరలో జీవీపీని అందరి సహకారంతో ఎలిమినేట్ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. చెత్తను జీహెచ్ఎంసీ ఆటో వారికే అందించాలని, ఆటో వారికి నెలసరి రుసుం చెల్లించాలని ప్రజలకు వివరించారు. ముఖ్యమైన జీవీపీ పాయింట్లను గుర్తించి లోకల్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

బీఆర్ఎస్‌కు మాజీ కార్పొరేటర్ రాజీనామా

నవతెలంగాణ-ఉప్పల్

బీఆర్ఎస్ పార్టీకి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోపు సరస్వతీ, రాష్ట్ర కార్యదర్శి గోపు సదానంద్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్‌కు పంపారు. ఈ సందర్భంగా గోపు సదానంద్ మా ట్లాడుతూ.. ఉద్యమ సమయంలో పార్టీకి అండగా ఉన్నానని, ఎన్నో కేసులకు గురై జైలుకు వెళ్లినా తనకు ప్రాధాన్యత ఇవ్వలేదని వాపోయారు. కాలనీ అసో సియేషన్ సభ్యులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపడుతానని తెలిపారు.

నాలుగో రోజు 11 నామినేషన్లు

- నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాన-సిటీబ్యూరో

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సోమవారం 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్టు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్నం సునీతా మహేందర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా అప్పారావు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అంతోనీ డేవిడ్, పాలది పవన్ కుమార్, పెండ్యాల శేష సాయి వర ప్రసాద్, కంటే సాయన్న, బేగారి లోకేష్, భారత సుదర్శన్, మహమ్మద్ అక్బర్ నామినేషన్లు వేయగా, బీజేపీ తరపున ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఆయుధాలను డిపాజిట్ చేయని వారిపై చర్యలు

- పోలీసులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణలో అత్యధికంగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ గన్ లైసెన్స్ హెూల్డర్లు ఉన్నారు. ఒక్క బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 894 గన్ లైసెన్సీలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం బ్యాంకు సిబ్బంది కూడా గన్స్‌ను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అయితే క్యాష్ మేనేజ్మెంట్ సర్వీసులకు దీని నుండి మినహాయింపు ఇచ్చారు పోలీసులు. క్యాష్ తరలింపునకు ఆయుధాలు అవసరం కాబట్టి బ్యాంక్ అధికారుల విజ్ఞప్తి మేరకు వారికి మినహాయింపు ఇచ్చారు. వీరితో పాటు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యులకు సైతం పోలీసులు మినహాయింపు ఇచ్చారు. ఇలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంకా ఆయుధాలను డిపాజిట్ చేయని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ప్రాణహాని ఉందని భావిస్తే సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ నాయకులతో టెలి కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపునకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం కూకట్ పల్లిలో ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ నవీన్ కుమార్, బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డి ఈనెల 24వ తేదీన నామినేషన్ వేస్తున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్‌పల్లి నియోజకవర్గాన్నివేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని తెలిపారు. దీని అంతటినీ కూడా ప్రజలకు వివరించే కార్యక్రమం ప్రతీ ఒక్కరు తీసుకుని రాగిడి లక్ష్మారెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు.

'అభా' కార్డుల జారీని నిలిపేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం



నవతెలంగాన-సిటీబ్యూరో

ఎన్నికలను ప్రభావితం చేసే అభా కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేయాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం హెల్త్ స్కీం అభా కార్డుల జారీ ప్రక్రియను తిరిగి ఎన్నికల సమయంలో ప్రారంభించిందని, ముందే అభా కార్డుల జారీ ప్రక్రియను పూర్తి చేసి ఉండాల్సిందన్నారు. అప్పుడు జారీ చేయకుండా తీరా ఎన్నికల సమయంలో జారీ చేయడం వల్ల ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఈ అభా కార్డులను జారీ చేయకుండా నిలుపుదలకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

నూతన ప్రయోగాలకు సిద్ధమవ్వాలి

- జేఎన్‌టీయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి
- జేఎన్‌టీయూలో సాంకేతిక ఉత్సవం 2024



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నూతన ప్రయోగాలు చేయడానికి సిద్ధం కావాలని జేఎన్‌టీయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో క్యాంపస్ కాలేజీ విద్యార్థులచే నిర్వహించనున్న రెండు రోజుల సాంకేతిక ఉత్సవం 2024లో భాగంగా సోమవారం జేఎన్‌టీయూలో గల ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులులచే ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న ట్టు గానే ఈ సంవత్సరం కూడా అన్ని డిపార్మెంట్‌ల విద్యార్థులతో కార్యక్రమాలు ర్వహించారు. కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టెక్నికల్ ఫెస్ట్‌కు జేఎన్‌టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రంగాల్లో అపార అనుభవం గల పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల దష్టికి మీ ఆలోచన లు మీరు చేస్తున్న ప్రయత్నం, ప్రయోగాలు తీసుకోని పోయే మొదటి ప్రయత్నం లో భాగంగా ఇప్పుడు మనం నిర్వహిస్తున్న టెక్నికల్ ఫెస్ట్ అన్నారు. మన ఆలోచన లు మెరుగు పెట్టి, తక్కువ ఖర్చు తో ఎక్కువ ప్రయోజనం ఎలా పొందగలం అన్న విషయాలు ఇక్కడ చర్చకు రావాలన్నారు. మీరు తయారు చేసిన కొత్త ఆవిష్కరణ, కొత్త ఆలోచన వల్ల ఆయా రంగాల్లో ఉన్న వారికి తెలుస్తుందన్నారు. మీ ఆలోచన ఫలితంగా మీకు వారి నుండి అవకాశాలు పెద్ద సపోర్ట్ వస్తాయన్నారు. వారు మిమ్మల్ని తీర్చి దిద్ది మీకు మంచి భవిష్యత్తును ఇస్తారన్నారు. విషయ పరిజ్ఞానం, ఆలోచన విధానం, వల్ల అప్పుడు మాత్రం మీ చదువుకున్న విలువ మీకు గౌరవం అన్నారు. డాక్టర్ వెంకట నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలు, వారి ఆలోచన లు వల్ల ఆయా రంగాల్లో వారు చేసిన కొత్త ఆవిష్కరణ, కొత్త ఆలోచన, నూతన పరిష్కారాలు ఇలా వారి వారి ఆలోచన లు పేపర్ ప్రెజంటేషన్ ద్వారా, ప్రయోగాత్మకంగా వారు కనుగొన్న కొత్త విధానం అందరికి తెలిసేలా ప్రదర్శన చేయడమే టెక్నికల్ ఫెస్ట్ ముఖ్య ఉదేశం అని అన్నారు. యూనివర్సిటీ రెక్టార్ సీనియర్ ప్రొఫెసర్ విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టెక్నికల్ ఫెస్ట్ వల్ల విద్యార్థి దశ లోనే కొత్త ఆలోచన చేసి ముందుకు పోవాలన్నారు. యూనివర్సిటీ కాలేజీ పరిసరాల ను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హాస్టల్ వసతి మీకు కల్పించి యూనివర్సిటీ మీకు మంచి గా చదువుకునే అవకాశం, మంచి భవిష్యత్ కు మార్గం చూపిస్తూ ఉందన్నారు. మీరు మీ పరిసరాల ను కాలేజీ వాతావరణం, హాస్టల్ లో పరిశుభ్రత ను పాటించాలన్నారు. చదువుతో పాటు యూనివర్సిటీ పేరు ప్రతిష్ట లు కూడ దెబ్బ తినకుండా చూడాలన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ నేడు దేశం అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో ముందు కు పోతున్నదని, అందుకు ప్రధాన కారణం యువత, వారి వారి కొత్త ఆలోచన విధానమే కారణమన్నారు. టెక్నికల్ ఫెస్ట్ లో సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెటలర్జీ కల్, ఎలక్ట్రికల్ ,ఎలక్ట్రానిక్స్ , కంప్యూటర్ సైన్స్,నానో టెక్నాలజీ, జియో ఇన్ఫర్మాటిక్స్ కెమికల్ , బయో టెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, ఐటీ విభాగం లోని విద్యార్థులు వారి వారి ఆలోచనలను పంచుకోనున్నారు. ఈ టెక్నికల్ ఫెస్ట్‌లో ప్రిన్సిపాల్ డా జి వి నరసింహ రెడ్డి, యూని వర్సిటీలో పలు విభాగాల్లోని డైరెక్టర్స్, ఆయా విభాగాల్లో ని డిపార్మెంట్ విభాగాదిపతిలు, ప్రొఫెసర్స్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిరపాలన సాధ్యం



- కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సుస్థిర పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసించి ప్రభుత్వాన్ని అప్పజెప్పారని కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ నాయకులు కాపా సుబ్బారెడ్డి,మాజీ వార్డు సభ్యులు పెండ్లి భాస్కర్ రెడ్డి లు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఆదివారం సాయంత్రం వారి మిత్ర బృందంతో కలిసి మొత్తం 1500 మంది ఐడీపీఎల్ చౌరస్తా నుండి భారీ ఎత్తున ర్యాలీగా రంగారెడ్డినగర్ టెక్నో చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని పార్టీలో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారు కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు.రానున్న ఐదేండ్లలో ఆరు గ్యారెంటీ లతోపాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రమగామిగా అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జయరాం, యువజన నాయకులు కెపి.విశాల్ గౌడ్, మొయిజ్, సీనియర్ కాంగ్రెస్,మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, సేవాదళ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మ్యాన్ హెూల్ పై కప్పు ఏర్పాటు

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మ్యాన్ హెూళ్ళు..తెరిచాయి నోళ్లు...అనే శీర్షికన ఆదివారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు స్పందించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్ ప్రాంతంలో ప్రధాన రహదారిలో ప్రమాద భరితంగా ఉన్న మ్యాన్ హెూల్ పై కప్పును ఎట్టకేలకు సోమవారం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పట్ల స్పందించి ప్రజా ఉపయోగకరమైన వార్త కథనాలను, ప్రచురించిన నవతెలంగాణ దినపత్రికకు స్థానిక బస్తీ వాసులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

టేబుల్ టెన్నిస్‌లో విజేతలుగా

సెయింట్ మార్టిన్స్ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 2కే స్పోర్ట్స్ ఫెస్ట్‌లో సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈనెల15,16 తేదీల్లో నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్ట్ లో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యా ర్థులు పాల్గొనగా టేబుల్ టెన్నిస్‌లో సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు అచంచలమైన ప్రతిభ కనబరిచారు. టేబుల్ టెన్నిస్ పురుషుల రన్నర్స్ విజేతలుగా ఎం. శశాంక్ ,లోకేష్ గౌడ్, గెలుపొందగా టేబుల్ టెన్నిస్ మహిళల రన్నర్స్‌గా అలేఖ్య ,అక్షయ గెలిచారు. ఈసందర్భంగా కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చంద్రశేఖర్ యాదవ్ ప్రొఫెసర్ అండ్ గ్రూప్ డైరెక్టర్ డా. పి.సంతోష్ కుమార్ రన్నర్స్ జట్లను అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి పోటీల లో విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

గులాబీ జెండా... అన్ని వర్గాల ప్రజలకు అండ

- బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకున్నట్టే..
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అండ.. గులాబీ జెండా...అని కుత్బుల్లాపూర్ కేపీ.వివేకానంద అన్నారు.సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సీసాల బస్తిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను ఉన్నానని,మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే కేంద్రం నుంచి అత్యధిక నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని రెట్టింపు వేగంతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్దే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలించిందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఓట్ల సమయంలోనే కనబడతారే తప్ప మిగతా ఐదేండ్లు కనపడరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలకు నాలుగు నెలల్లోనే విశ్వాసం పోయిందని పార్లమెంట్ ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితం అవ్వడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గులాబీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహుమానంగా ఈ గెలుపును అందజేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ కుత్బుల్లాపూర్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్,శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్,డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎత్తరి మారయ్య,సీనియర్ నాయకులు బసవేశ్వర్,త్రివేణి,రామరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకున్నట్టే

కుత్బుల్లాపూర్ : బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేస్తే కష్టాలను కొనితెచ్చుకున్నట్టేనని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధి కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో కొట్లాడుతూ ఎన్నో కష్టాలను ఓరుస్తూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివద్ధి చేసుకున్నామని తెలిపారు. నాలుగు నెలలుగా కాంగ్రెస్ రూపంలో ప్రజలకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయని, ఇలాంటి పార్టీలకు మన విలువైన ఓటును వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్న వారమవుతామన్నారు. కాబట్టి ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బాలయ్య, రమేశ్ యాదవ, శ్రీనివాస్, బ్రిజేష్, యాదగిరి, సంజీవరెడ్డి, అక్బర్, నసీర్, వెంకటేష్, అజయ్, రమణారెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, శివానంద్, మల్లెష్, నాగన్న, పాపిరెడ్డి, బుచ్చిరెడ్డి, కష్టారెడ్డి,నరేందర్,అరుణ, మనోహర, పుష్ప, నీలిమ, భాగ్య, రజియా, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పున: నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్య నగర్ శ్రీ కామాక్షి సమేత ఏకాంబరనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పున: నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరిష్ తో కలిసి ఆలయ ధర్మకర్తలు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 32 ఏండ్ల క్రితం తన నాన్న కేఎం. పాండు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయానికి సంబంధించిన పున : నిర్మాణ పనులను తిరిగి తన చేతులమీదుగా చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బాలయ్య, రమేశ్ యాదవ, శ్రీనివాస్, బ్రిజేష్, యాదగిరి, సంజీవరెడ్డి, అక్బర్, నసీర్, వెంకటేష్, అజయ్, రమణారెడ్డి, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, శివానంద్, మల్లెష్, నాగన్న, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమ్మా.. నాన్న.. ఓటేయండి

మా భవిష్యత్ తరాలకు బాటేయండి

- తల్లిదండ్రులకు విద్యార్థుల విన్నపం
- ఓటుతో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుందాం : వీవీఎం హెచ్‌ఎం. శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకుని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సుభాష్ నగర్ లోని వివేకానంద విద్యా మందిర్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. "అమ్మా.. నాన్న. ఓటేయండి మా భవిష్యత్ తరాలకు బాటలు వేసే సమర్థవం తమైన నాయకుడిని ఎన్నుకోవాలి" అంటూ వారి తల్లిదండ్రులకు విన్నవించి ఓటు విలువను తెలియజేస్తామని తెలిపారు. భవిష్యత్తు బాగుండాలంటే ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని , అందుకు తాము తప్పక ఓటు హక్కు కలిగి ఉన్న వారిని వినియోగించేలా ఓటరు చైతన్యానికి కృషి చేస్తామని చిన్నారులు నినాదం చేయ డంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. పట్టణాల్లో ఓటింగ్ శాతం తగ్గుతున్న దృష్ట్యా తమ ప్రయత్నంగా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలనే సందేశాన్ని చాటుతూ.. విద్యార్థులతో తల్లిదండ్రులకు లేఖ రాయిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.సునీత వైస్ ప్రిన్సిపాల్ పి.లత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు బీసీ దళ్ రాష్ట్ర యూత్ పనిచేస్తుంది

- రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ అధ్యక్షుడు రూబిన్ గౌడ్
- కర్నాటక డిప్యూటీ సీఎంకు సన్మానం



నవతెలంగాణ-కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర బీసీ దళ్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రూబిన్ గౌడ్ సోమవారం కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్‌కు పూలేబొకే అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు బీసీ దళ్ రాష్ట్ర యూత్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, ఈ కారణంగా తాను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.



కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్‌కు తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా సోమవారం కూకట్ పల్లి ఆల్విన్ కాలని నుంచి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో బయలుదేరిన పార్టీ నాయకులు బయల్దేరారు.కార్యక్రమంలో రామరాజు, నరసింహ యాదవ్, నరసింహ చారి ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరణి నగర్ సమస్యలపై చర్చించిన కార్పొరేటర్



నవతెలంగాణ - కూకట్ పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యల గురించి చర్చించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న డ్రయినేజీ, సీసీ రోడ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు, మనందరం కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, భాస్కర్, రాజబాబు, సత్యనారాయణ, డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రామారావు, సత్యనారాయణ, శివకుమార్, వెంకటేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌కు ప్రత్యేక నిధులు కేటాయించండి

● మేయర్ శాంతి కోటేష్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా వినతి పత్రం అందించారు. సోమవారం అంతాయిపల్లిలో జరిగిన జన జాతర సభలో నగర పాలక సంస్థ జవహర్ నగర్ పరిధిలో 59జీవో పట్టాను పొందుటకు రూ.4000ల నుండి రూ.2000-2500 తగ్గించాలని, ఇండ్లను 58,59 జీవో ద్వారా క్రమబద్ధీకరణ చేసి ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వడానికి అవకాశం కల్పించాలని, అదేవిధంగా 100 పడకల ఆసుపత్రి, ఇంటర్, డిగ్రీ కాలేజీ, ఇండోర్ స్టేడియంలు మంజూరు చేయాలని, హెచ్ఎండీఏలో పది ఎకరాల స్థలం వైకుంఠధామం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని, ఎస్ఎన్‌డీపీ కి ఎలక్ట్రిక్ థర్డ్ వైర్ ఏర్పాటుకు కావలసిన నిధులు, మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

నాలుగో రోజు నామినేషన్ల జోరు







☞ నాలుగు స్థానాలకు 37 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాలుగు లోక్‌సభ స్థానాలకు నాలుగో రోజు నామినేషన్ల సంఖ్య పెరిగింది. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాలకు సోమవారం 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. గడ్డం శ్రీనివాస్ యాదవ్ (బీఆర్ఎస్), అక్బరుద్దీన్ ఒవైసీ (ఏఐఎంఐఎం), సయ్యద్ షాముజాహిద్ హుస్సేనీ(కాంగ్రెస్), తులసీ(ప్రజా ఎక్తా పార్టీ), ఎం జాన్సన్(ఆల్ ఇండియా మహిళా ఎంపవర్ పార్టీ), కన్నాలాల్(కాంగ్రెస్)లు నామినేషన్లను దాఖలు చేశారు. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. రాసాలా వినోద్ కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ), బొమ్మకంటి సౌమ్య(పిరమెడ్‌పార్టీ ఆఫ్ ఇండియా), స్వతంత్ర అభ్యర్థులుగా ఎం.వెంకట్ రెడ్డి, మురళీకృష్ణా, సంగాల ఫ్లోరీ, కొన్ని దేవందర్, గండు కృపావరం, పొన్నపాటి చిన్న లింగన్న, సయ్యద్ అక్బర్‌లు నామినేషన్లు దాఖలు చేశారు.

మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి(కాంగ్రెస్), ఈటల రాజేందర్(బీజేపీ), అప్పారావు (రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ), ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అంతోనీ డేవిడ్, పాలది పవన్ కుమార్, పెంద్యాల శేష సాయి వర ప్రసాద్, కంటే సాయన్న, మహమ్మద్ అక్బర్, భారత సుదర్శన్, బేగారి లోకేష్ నామినేషన్ దాఖలు చేశారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ స్థానానికి పదకొండు నామినేషన్లు దాఖలు చేశారు. కాసాని జ్ఞానేశ్వర్(బీఆర్ఎస్), కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బీజేపీ), సానెమ్ రాజ్ గౌడ్(ప్రజా ఎక్తా పార్టీ), తోట్ల రాఘవేందర్(ధర్మ సమాజ్ పార్టీ), మహమ్మద్ సలీం (రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ, మహమ్మద్ అబ్దుల్ ఖావీ అబ్బాసీ(ఆల్ ఇండియా మజ్లీస్-ఇ-ఇంక్విలాబ్-ఇ-మిలాత్ పార్టీ), స్వతంత్ర అభ్యర్థిగా మహ్మద్ అఫ్సర్ ఖుద్దుస్, ఖడ్గేకార్ శ్రీనివాస్, జి.మల్లేషం గౌడ్, ఇస్లావత్ పాండు నాయక్, అమీర్ సాజిద్‌లు నామినేషన్లు దాఖలు చేశారు.

ఐఏఎస్‌కు ఎంపికైన వారికి ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

సివిల్స్ ఫలితాల్లో ఐఏఎస్‌కు ఎంపికైన వారికి ఓయూ వీసీ ప్రొ. రవీందర్ సోమవారం ఆయన కార్యాలయంలో సత్కరించారు. 2023 సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 82వ ర్యాంకు సాధించిన మెరుగు కౌషిక్, 545వ ర్యాంకు సాధించిన నరేంద్ర పడాల్ లు ఉస్మానియా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేశారని ప్రొ. రవీందర్ అన్నారు. సమాజానికి అవసరమైన సేవలను అందించడంలో తమదైన మార్కును చూపించాలని అదే సందర్భంలో ఉస్మానియా విద్యార్థులకు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఉస్మానియా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి నరేంద్ర పడాల్, ఇంజినీరింగ్ కళాశాల నుంచి మెరుగు కౌషిక్‌లు ఈ ఘనత సాధించటం ఓయూకు కూడా గర్వకారణమని చెప్పారు. ఈ సందర్భంగా సివిల్స్ సాధించిన ఇద్దరినీ ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ అధికారులకు పరిచయం చేశారు. తమ విజయగాథలను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఓయూ విద్యార్థులతో పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. సివిల్స్ సహా ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఓయూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉంటామని కౌషిక్, నరేంద్ర పడాల్ లు స్పష్టం చేశారు.

వాణిజ్య విభాగం ఒక రోజు కార్యశాల



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయ వాణిజ్య విభాగం పీజీ నాలుగో సెమిస్టర్ విద్యార్థులకు పరిశోధనా మెథడాలజీపై సోమవారం కళాశాలలో ఒక్కరోజు కార్యశాలను నిర్వహించారు. ఓయూతో పాటు అనుబంధ కళాశాలల నుండి 800 మందికి పైగా విద్యార్థులు, 45 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జి. రాంరెడ్డి దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ ప్రొ. జి.బి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఐపీఈ అసోసియేట్ ప్రొ.డాక్టర్ కెవి రమేష్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ డీన్ ప్రొ. గంగాధర్, విభాగాధిపతి సీనియర్ ప్రొ. చెన్నప్ప, బీఓఎస్ ఛైర్ పర్సన్ ప్రొ. కృష్ణ చైతన్య, వర్క్ షాప్ కన్వీనర్ ప్రొ. ఎస్. కవితాదేవి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రామాణికమైనవాస్తవికమైన ప్రాజెక్ట్ నివేదికలను తయారు చేయడానికి ఈ సందర్భంగా విలువైన సూచనలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొ. నరేష్ రెడ్డి, ప్రొ.ఐ.శేఖర్, డా.సంధ్యా రాణి, డా. జి. శ్రీనివాసరావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన సెషన్ లో ఐడెంటిఫికేషన్ ఆఫ్ రీసెర్చ్ అనే అంశంపై డాక్టర్ నాజియా సుల్తానా, డేటా కలెక్షన్ అండ్ అనాలసిస్‌పై ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, రిపోర్ట్ రైటింగ్ పై ప్రొఫెసర్ ఎస్. కవితా దేవి బోధించారు. మధ్యాహ్న సెషన్‌లో ఐడెంటిఫికేషన్ ఆఫ్ రీసెర్చ్ టాపిక్‌పై ప్రొ.జె.రవి కుమార్, డాటా కలెక్షన్ అండ్ అనాలిసిస్ అనే అంశంపై డా.బి. సంధ్యా రాణి, రిపోర్ రైటింగ్‌పై ప్రొఫెసర్ ఐ.శేఖర్ మాట్లాడారు.

కౌశిక్‌కు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

సివిల్స్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 82వ ర్యాంకు సాధించిన మెరుగు కౌషిక్‌ను ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్ సోమవారం ప్రిన్సిపాల్ కార్యాలయంలో సత్కరించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన కౌషిక్ ఆ తర్వాత యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్‌కు సిద్ధమయ్యారు. సివిల్స్ లో విజయం సాధించి కౌషిక్ ఐఏఎస్‌కు ఎంపిక కావటం తమ కళాశాలకు గర్వకారణమని ఈ సందర్భంగా ప్రొ. పి. చంద్రశేఖర్ అన్నారు. విద్యార్థులకు అవసరమైన మెళుకువలు పంచుకునేందుకు తరచుగా కళాశాల కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా కోరారు. ఇందుకు కౌషిక్ సముఖత వ్యక్తం చేయటంతో పాటు కళాశాల అందించిన ప్రోత్సాహాన్ని మరువలేనని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ ప్రొ.రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉచిత సివిల్ సర్వీస్ శిక్షణను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఓయూ

కాకతీయ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు అమర్నాథ్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు 24న ప్రారంభం కానున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అమర్నాథ్ తెలిపారు. కావున ఉస్మానియా యూనివర్సిటీలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అంసా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు నామ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9160571483, 9182399858 ఈ నెంబర్లను గాని నేరుగా ఆఫీసుకు వచ్చిసంప్రదించగలరు.



నేడు నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని నాంపల్లి వద్ద గల యూసుఫ్ యిన్ షరీఫన్ దర్గాలో యూ సఫ్ బాబా, షరీఫ్ బాబా, మాసోమ్ బాబాలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం అసెంబ్లీ దగ్గరలోని నాంపల్లి బంగారు మైసమ్మ దేవాలయంలో దానం నాగేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

పతి కోసం సతి ప్రచారం..

● హబ్సిగూడలో ఈటల రాజేందర్ సతీమణి ప్రచారం



నవతెలంగాణ-ఓయూ

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున సోమవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్‌తో కలిసి డివిజన్‌లోని రామిరెడ్డి నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జమున రామిరెడ్డి నగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్తూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ప్రజల నుంచి సానుకూలం గా స్పందిస్తూ ఈసారి మా ఓటు బీజేపీకి కమలం పువ్వు గుర్తుపై వేస్తామని రాజేందర్‌ని నరేంద్ర మోడీని గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, రాగి వెంకటరెడ్డి దారం వెంకటేష్ గుప్తా, సోమ శ్రీనివాస్, హరిబాబు , పుచ్చల అశోక్, మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు రాగి లతారెడ్డి ,సాదినేని గీత,అరవింద్ ముసిగంపల శివ గౌడ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీపీహెచ్‌క్యూ బ్యానర్‌లో 'బినాశక్కర్ కీ చాయ్'


నవతెలంగాణ-బంజారాహిల్స్

నిర్మాత మోహన్‌నాడార్ నేతృత్వంలోని టీమో ప్రొడక్షన్స్ హెచ్‌క్యూ లిమిటెడ్ (టీపీహెచ్‌క్యూ) తన తాజా సినిమా ప్రయత్నమైన "బినాశక్కర్ కీ చాయ్" మొదటి షుటింగ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిందని సినీ బృందం పేర్కొంది. ఈ మేరకు బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఈ ప్రాజెక్ట్ కు దాదాపు ఐఎన్ఆర్ 40 మిలియన్ ఖర్చు అవుతుందని కంపెనీకి ఐఎన్ఆర్ 55-60 మిలియన్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ యొక్క షుటింగ్ 5 మే 2024 నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ చిత్రం 31 మే 2024 నుండి వివిధ్ ఫెస్టివల్ సర్క్యూట్‌లలో ప్రదర్శించబడటానికి షెడ్యూల్ చేయబడింది. ఆ తర్వాత వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో విడుదల చేయబడుతుందన్నారు. ఈ మనోహరమైన కథనానికి ప్రాణం పోసిన సాయిదేవధర్‌ని చూసి మేము చాలా గర్వపడుతున్నామన్నారు. కేవలం ఒక కథ మేము ఈ సినిమా ప్రయాణం ప్రారంభించినప్పుడు, నిజంగా ఏమి జరుగుతుందనే దాని కోసం వేదికను ఏర్పాటు చేస్తూ, మొదటి షుటింగ్ షెడ్యూల్‌ని విజయవంతంగా పూర్తి చేసినందుకు మేము సంతోషిస్తున్నామని తెలిపారు. ఆకర్షణీయమైన సినిమా అనుభవం ఉందని దర్శకుడు సాయిదేవధర్ ఈ చిత్రం యొక్క సారాంశాన్ని ప్రతిబింబిస్తూ, "బినాశక్కర్ కీ చాయ్‌తో, లోతైన మానవ స్థాయిలో ప్రేక్షకులను ప్రతిధ్వనించే ఒక పదునైన కథను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటీనటులు రేవతి, సీమాసజ్దే, రాజేష్ శర్మ శ్రుతిప్రకాష్, రేవతిపిళ్లై (కోటా ఫ్యాక్టరీ ఫేమ్), లలిత్ ప్రభాకర్, టీపీహెచ్‌క్యూ సహ వ్యవస్థాపకుడు నిర్మాత కేత్కిపండిత్, 'మేము మొదటి షుటింగ్ జరుపుకుంటున్నాము. షెడ్యూల్‌లో, ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా స్ఫూర్తిదాయకమైన మ్యాజిక్‌ను తెరపై చూడవచ్చున్నారు.

హనుమాన్ జయంతికి భద్రత కట్టుదిట్టం

☞ పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

హనుమాన్ జయంతి సందర్భంగా పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా విజయయాత్ర (ర్యాలీ) నిర్వహించనున్న నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి తీసుకొచ్చారు. మంగళవారం ఉదయం 11:30గంటలకు గచ్చిబౌలీలోని రాంమందిర్ నుంచి కోఠీ, సుల్తాన్‌బజార్, కాచిగూడా ఎక్స్‌రోడ్, ఆర్టీసీ ఎక్స్‌రోడ్ మీదుగా అశోక్‌నగర్, గాంధీనగర్, కవాడీగూడా, బన్సిలాల్‌పేట్, పారడైజ్ నుంచి సికింద్రాబాద్, తాడ్‌బంన్ వరకు దాదాపు 12కిలోమీటర్ల మేర విజయయాత్ర కొనసాగనుంది. ఇదిలావుండగా కర్మన్‌ఘాట్ (రాచకొండ పోలీస్‌కమిషనరేట్ పరిధిలోని) నుంచి మరో ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీ చంపాపేట్, ఐఎస్ సదన్, సైదాబాద్ వై జంక్షన్ మీదుగా సరూర్‌నగర్ ట్యాంక్ మీదుగా దిల్‌శుక్‌నగర్ ఇలా తిరిగి సిటీ పరిధిలోకి చేరుతుంది. మూసారాంబాగ్ జంక్షన్, మలక్‌పేట్, ఛాదర్ ఘాట్ ఎక్స్‌రోడ్ నుంచి మేయిన్ ర్యాలీలో కలుస్తుంది. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పోలీస్ అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. సుల్తాన్‌బజార్, గౌలీగూడా చెమాన్, జీపీఓ, కాచిగూడా, నారాయణగూడా, చిక్కడ్‌పల్లి, సికింద్రాబాద్, బేగంపేట్, బోయిన్‌పల్లి తదితర ప్రాంతాలల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టారు.

మద్యం దుకాణాల మూసివేత

మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం దుకాణాలను ఓపెన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హనుమాన్ జయంతిని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని సీపీ కోరారు. ఎలాంటి వదంతులను సృష్టించొద్దని, వదంతులను సృష్టించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలకు కాంగ్రెస్, బీజేపీలు ఏం చేశాయో చెప్పాలి



● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజలకు ఏం చేశారని చేసిన పనులు చెప్పాకే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఓట్లు అడగాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెప్పాలంటే వందకు పైగా ఉన్నాయని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు తాము చేసిన అభివృద్ధి ఒక్కటైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మేలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం అని స్పష్టం చేశారు.

25న నియోజకవర్గ సమావేశం

25న ప్యాట్నీ సర్కిల్ వద్ద గల మహబూబ్ కాలేజీ ఆవరణలో గల ఎస్వీఐటీ ఆడిటోరియంలో సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌లు హాజరవుతారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయక ులు, ఉద్యమ కారులు, పార్టీ అభిమానులను ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి, టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, హన్మంతరావు, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కై, లాల్ యాదవ్, అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నాగులు, శ్రీకాంత్ రెడ్డి, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, రమణ, కూతురు నర్సింహ, గోపిలాల్ చోహన్, బాసా లక్ష్మి, లలితా చౌహన్, నాగమణి, రాణి కౌర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

- సీ- విజిల్ యాప్‌ను సద్వినియోగించుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సీ-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు సీ-విజిల్ యాప్ ద్వారా 85 ఫిర్యాదులు రావడం జరిగినదని తెలుపుతూ వచ్చిన మొత్తం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సీ-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సీ-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందని అన్నారు.

మంచిరేవులలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-గండిపేట్



చిన్నారులందరూ చక్కని మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని హెడ్‌మాస్టర్ రవిబాబు అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల గ్రామంలో అంగన్‌వాడీ మొదటి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదుగుతున్న విద్యార్థులకు విద్యాబుద్ధులతో పెంచాలన్నారు. ఐదు సంవత్సరాలు నిండి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ సుధారాణి ఆయాలు అటెండర్స్ తదితరులు పాల్గొన్నారు

పిఓలకు శిక్షణ ఇవ్వండి





- హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సీటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలను సజావుగా, సునయాసంగా నిర్వహించి విజయవంతం చేసేలా పిఓలు, ఏపీఓలకు సరియైన శిక్షణ ఇవ్వాలని హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏఆర్‌ఓ, ఏఎల్‌ఎం ఎస్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఏఎల్‌ఎంఎస్‌లు క్రియాశీలక పాత్ర నిర్వహించి నారని, ఎంతో బాగా పనిచేశారని అభినందించారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. జీవోలు ఏపీవోలు ఎన్నికలను సునా యాసంగా నిర్వహించేలా సరియైన శిక్షణ ఇవ్వాలన్నారు. థియరీ కంటే ఆచరణాత్మక (ప్రాక్టికల్) శిక్షణకు అధిక సమయం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల రోజు(పోల్ డే), ఎన్నికల ముందు రోజు(ప్రీ పోల్ డే) రోజు ఏ ఏ పంపాలి, ఎన్నికల ఫారములు ఎలా నింపాలి, పోల్ డైరీ,17 సి,17 ఏ ఫారం, ముఖ్య మైన ఫారాలు ఎలా నింపాలి, టెండర్ ఓట్లు, రికార్డెడ్ ఓట్లు, పోస్టల్ ఓట్లు, ఈవీఎం, పోల్ డైరీ, మాక్ పోల్ సర్టిఫికెట్ ఫారమ్స్ నింప డంలో పిఓలకు, ఎపిఓ లకు సరియైన శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. థియరీ కంటే ప్రాక్టికల్ శిక్షణ కు ఎక్కువ సమయం ఇస్తే సులువుగా అర్థమవుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ వెంకటాచారి, ఈ డిఎం రజిత, ఎలక్షన్ తాసిల్దార్ జహు రుద్దీన్, ఏఆర్‌ఓలు, ఏఎల్ఎంటిలు తదితరులు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకుందాం



- నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అందరికీ సుపరిచితుడని వారిని ఎంపీగా గెలిపించుకుందామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ వేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య అర్కేపురి గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, ఆనంద్ హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి మల్లేష్, నవాబ్ ముంతాజ్, కార్పొరేటర్లు తలారి పాండు, సింగిల్ విండో చైర్మెన్ రాందాస్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యులు మలాకి రత్నం, అధ్యక్షులు అంతారం నరేష్, జగదీష్, వెంకటేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయిబాబా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి చరిత్ర సృష్టిస్తారు

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో చరిత్ర సృష్టించబోతు న్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్ కాని గూడ, మారుతి నగర్, పెద్దమ్మ గడ్డ బస్తీలలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసిందని కాంగ్రెస్ మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక చతికిల పడ్డ ప్రభుత్వమని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కరి అకౌంట్‌లో కనీసం రూ. 15 వేలు కూడా చేయలేని ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమన్నారు. ఇలాంటి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసే బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలను మే 13న జరిగే ఎన్నికల్లో చిత్తు చేసి బీఆర్ఎస్ పార్టీని భారీ గెలుపుతో చరిత్ర సృష్టించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్,అడ్వకేట్ యస్. కమలాకర్,చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, బాబి, ఇబ్రహీం, మూసాఖాన్, మహేష్, గోపాల్, జునైద్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి ,సీనియర్ నాయకురాలు మామీ, ఊర్మిల, రాధ, రజిని తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపు కోసం బీఆర్ఎస్ మహిళా సమ్మేళనం





నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిల గెలుపు కోసం కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జీ రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర రెడ్డి అధ్యక్షతన ఇంప్రియల్ గార్డెన్‌లో సోమవారం రాత్రి మహిళ సదస్సు నిర్వహించారు. సమావేశానికి మాజీమంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. అభ్యర్థి నివేదితకు మద్దతుగా ప్రసాగించారు. సాయన్న చేసిన సేవలను గుర్తించి నివేదితను గెలిపించాలని కోరారు. కేసీఆర్ కంటోన్మెంట్ కోసం చేసిన అభివృద్ధిని చూసి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి నివేధిత మాట్లాడుతూ తన తండ్రి సాయన్న సేవలను గుర్తించి తనను గెలిపించాలని రోధిస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో నియెజకవర్గం భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

SUMMON TO LEGAL REPRESENTATIVE OF DECEASED DEFENDANT No.3

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

I.A. NO.265 OF 2021
IN O.S. NO.179 OF 2019

Between:-
Yella Santhosh Reddy ...Petitioner/ Plaintiff.
AND
Yella Damoder Reddy and others. ...Respondents/ Defendants.

To,
R17: Smt. G. Rajini Reddy, W/o Ramesh Reddy, aged about: 53 years, Occupation: Household, R/o H.No. 1-7-34/1, Hubsiguda Street No.8, Near Swathi Tiffin Center, Ramayalam Road, Laxmi Nagar, Opp Kodanda rama Temple, Hyderabad.
R18: A. Ravikanth Reddy, S/o Vittal Reddy, aged about 51 years; Occupation: advocate, R/o H.No.11-13-782/4, Green Hills, Road No.3, Advocates Residency Apartment, Haripuri Colony, L.B. Nagar, Hyderabad.
R19: P. Ragini Reddy, W/o Srinivas Reddy, aged about 48 years; Occupation: Housewife, R/o H.No.1-7-34/1, Street No.8, Hubsiguda, Near Swathi Tiffin Center, Laxmi Nagar, Hyderabad.
R20: C. Radhika Reddy, W/o Srinivas Reddy, aged about 46 years; Occupation: Household, R/o Door No.3, H.No. 3-12-126/6, P.S. Colony, Near Hanuman Temple, Ramanthapur, Hyderabad.

That Yella Santhosh Reddy filed a suit in this court vide O.S. No. 179/2019 against A. Sujatha (def no.3). Since A. Sujatha died. The plaintiff made an application alleging you are legal representatives of said A. Sujatha and desiring you be made you as , defendants. Since the notices issued to you by the court and through post were returned un served stating no such person in the given address. Thus the court ordered to serve the summons by publishing the same in news paper.

You are hereby summoned to attend in the above said court on 03-05- 2024 at 10.30 AM to defend the said application, in default of your appearance on the above specified date, the petition will be decided in your absence.

// BY ORDER OF COURT //
Date:20-04-2024 **M. JAN REDDY, Advocate - Jangaon.**

SUMMON TO LEGAL REPRESENTATIVE OF DECEASED DEFENDANT No.3

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

I.A. NO.263 OF 2021
IN O.S. NO.179 OF 2019

Between:-
Yella Santhosh Reddy ...Petitioner/ Plaintiff.
AND
Yella Damoder Reddy and others. ...Respondents/ Defendants.

To,
R17: Smt. G. Rajini Reddy, W/o Ramesh Reddy, aged about: 53 years, Occupation: Household, R/o H.No. 1-7-34/1, Hubsiguda Street No.8, Near Swathi Tiffin Center, Ramayalam Road, Laxmi Nagar, Opp Kodanda rama Temple, Hyderabad.
R18: A. Ravikanth Reddy, S/o Vittal Reddy, aged about 51 years; Occupation: advocate, R/o H.No.11-13-782/4, Green Hills, Road No.3, Advocates Residency Apartment, Haripuri Colony, L.B. Nagar, Hyderabad.
R19: P. Ragini Reddy, W/o Srinivas Reddy, aged about 48 years; Occupation: Housewife, R/o H.No.1-7-34/1, Street No.8, Hubsiguda, Near Swathi Tiffin Center, Laxmi Nagar, Hyderabad.
R20: C. Radhika Reddy, W/o Srinivas Reddy, aged about 46 years; Occupation: Household, R/o Door No.3, H.No. 3-12-126/6, P.S. Colony, Near Hanuman Temple, Ramanthapur, Hyderabad.

That Yella Santhosh Reddy filed a suit in this court vide O.S. No. 179/2019 against A. Sujatha (def no.3). Since A. Sujatha died. The plaintiff made an application alleging you are legal representatives of said A. Sujatha and desiring you be made you as , defendants. Since the notices issued to you by the court and through post were returned un served stating no such person in the given address. Thus the court ordered to serve the summons by publishing the same in news paper.

You are hereby summoned to attend in the above said court on 03-05- 2024 at 10.30 AM to defend the said application, in default of your appearance on the above specified date, the petition will be decided in your absence.

// BY ORDER OF COURT //
Date:20-04-2024 **M. JAN REDDY, Advocate - Jangaon.**

IN THE COURT OF THE HON'BLE II ADDL.SR.CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DIST : AT MALKAJGIRI
E.P.No.485 OF 2022
in
AA/CF/No.363OF 2015

Between:-
M/s.Margadarsi Chit Fund P Limited ...**Decree Holder**
AND
Mrs.K.Sharmila & Others., ...**Judgment Debtors.**

To.,
Mrs.Aryan James Kavitha, W/o. A.Jayakar, W/as.SGT., Olo.Central Primary School, Hubsiguda, R.R.Dist ...**JD.No.05**

Please take sale notice that the above E.P. is filed against you for recovery of **Rs.7,01,591/- (Rupees Seven Lakhs One Thousand Five Hundred Ninety One Only)** and the same posted **to: 30.04.2024** for your appearance in the court **at 10.30 a.m.** If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
T KAMALAKAR,
ADVOCATE FOR DHR,
Plot No.107 & 203, V2, TNR Shakkuntala Apsts., II Top Colony, Erramanzil, HYDERABAD.

IN THE COURT OF THE HON'BLE XIV ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.No.712 OF 2023
IN
CMA No.28 OF 2023

Between:
S.Maheswari & another ...Petitioners/Appellants
AND
Rajaiah & another ...Respondents/Respondents

To.
1.Rajaiah, S/o.Not known, aged about: Major, Occ:Private Service, R/o.13-6-839/2, Banjawadi, Karwan, Hyderabad, T.S. ...Respondent No.1
2.Sri Lakshman, S/o.aged about: Major, Not known, Occ:Private Service, R/o.13-6-839/2,Banja wadi, Karwan, Hyderabad, T.S. ...Respondent No.2

Whereas the Petitioners/Appellants herein filed the above Petition vide I.A.No.712/2023 in CMA No. 28/2023 against the respondents. You are hereby summoned to appear in the court of Hon'ble XIV Addl.Chief Judge, City Civil Court at Hyderabad, in person or through an Advocate duly instructed, **on 30-04-2024 at about 10:30 a.m.**, failing which the matter will be heard and decided as per law.

//By order of the Hon'ble Court//
C.SRI RAM
P.VEENA MADHURI
Advocates
Office at H.No.12-2-582/2/A, Sai Nagar Colony, Gudimalkapur, Hyderabad. Cell No.9346614293

SUMMON TO LEGAL REPRESENTATIVE OF DECEASED DEFENDANT No.3

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

I.A. NO.264 OF 2021
IN O.S. NO.179 OF 2019

Between:-
Yella Santhosh Reddy ...Petitioner/ Plaintiff.
AND
Yella Damoder Reddy and others. ...Respondents/ Defendants.

To,
R17: Smt. G. Rajini Reddy, W/o Ramesh Reddy, aged about: 53 years, Occupation: Household, R/o H.No. 1-7-34/1, Hubsiguda Street No.8, Near Swathi Tiffin Center, Ramayalam Road, Laxmi Nagar, Opp Kodanda rama Temple, Hyderabad.
R18: A. Ravikanth Reddy, S/o Vittal Reddy, aged about 51 years; Occupation: advocate, R/o H.No.11-13-782/4, Green Hills, Road No.3, Advocates Residency Apartment, Haripuri Colony, L.B. Nagar, Hyderabad.
R19: P. Ragini Reddy, W/o Srinivas Reddy, aged about 48 years; Occupation: Housewife, R/o H.No.1-7-34/1, Street No.8, Hubsiguda, Near Swathi Tiffin Center, Laxmi Nagar, Hyderabad.
R20: C. Radhika Reddy, W/o Srinivas Reddy, aged about 46 years; Occupation: Household, R/o Door No.3, H.No. 3-12-126/6, P.S. Colony, Near Hanuman Temple, Ramanthapur, Hyderabad.

That Yella Santhosh Reddy filed a suit in this court vide O.S. No. 179/2019 against A. Sujatha (def no.3). Since A. Sujatha died. The plaintiff made an application alleging you are legal representatives of said A. Sujatha and desiring you be made you as , defendants. Since the notices issued to you by the court and through post were returned un served stating no such person in the given address. Thus the court ordered to serve the summons by publishing the same in news paper.

You are hereby summoned to attend in the above said court on 03-05- 2024 at 10.30 AM to defend the said application, in default of your appearance on the above specified date, the petition will be decided in your absence.

// BY ORDER OF COURT //
Date:20-04-2024 **M. JAN REDDY, Advocate - Jangaon.**

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. J.F.C.M. AT :: SANGAREDDY
O.S. NO. 51 OF 2022

Between :-
Billkanti Srisailam (Alias) Eltem Srisailam ...PLAINTIFF
A N D
Billkanti Venkatesham (Alias) Eltem Venkatesham & 17 others ...DEFENDANTS

To,
DEFENDANTS NO.13 TO 17
D13. Sadruddin K. Punjani S/o. Karma Ali Bhai,
D14. Smt. Malek S. Punjani W/o. Sadruddin K. Punjani,
D15. Smt. Gulzar S.Punjani W/o. Saleem S. Punjani,
D16. Kum. Zeba Punjani D/o. Saleem S. Punjani,
D17. Aman Punjani S/o. Saleem S. Punjani,
All R/o. 5-8-504, Flat No.304, Golden Crown Apartments, Chirag Ali Lane, Abids, Hyd - 500 001.

NOTICE:

The above named plaintiff filed the suit against you before the above said Hon'ble Court for Suit for Partition and Separate Possession and to declare the registered sale deeds and all other registered documents as null and void and not binding upon the plaintiff. Please take notice that the above suit is fixed on 08-05-2024 for your appearance before the Hon'ble Court cited above at 10-30 A.M., failing which the Hon'ble Court will pass appropriate Orders against No.13 to 17 of you for proper adjudication of the case. Hence this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
ARVIND KULKARNI,
Advocate, Sangareddy Town.
PH: 8639166516.

IN THE COURT OF HONBLE XXV ADDL. CHIEF JUDGE COURT AT CITY CIVIL COURT HYDERABAD
MVOP NO.701 OF 2022

Between:-
RAFIA BEGUM ......PETITIONER
And
MOHD ABDUL RAZZAK and others ....DEFENDENT

To,
2) Salman Hafeez S/o:Mohammed Abdul Hafeez aged about 29 yrs, Occ: E9 News channel as a chairman, R/0:18-8-377/269, Raju nagar, Riyasath Nagar, Hyderabad (owner of the vehicle Baleno car bearing No.TS 11 ET 3900)
4)ICICI Lombard General Insurance Company Ltd Regional office, plot no 12 Nanakramguda, Financial district, Gachibowli Hyderabad T S.

NOTICE

Please take notice that the above case is coming up for your appearance **on 10.05.2024 at 10.30 AM** before the Hon'ble Court and if you intend to defend the above case you must enter an appearance before the Hon'ble Court, if no appearance is entered on your behalf by yourself, or your pleader or someone by law authorized to act for you in the above case it will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE HON-BLE XXV ADDL CHIEF JUDGE COURT) AT CITY CIVIL COURT, HYDERABAD TS)
SHAIK SAIFULLAH (KHALED) ADVOCATE
16-2-867/5, AKBERBAGH SAYEEDABAD HYDERABAD TS.
Cell: +9192463722 +9181793856

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE JUDICIAL FIRST-CLASS MAGISTRATE SANGAREDDY DIST, AT: SANGAREDDY
O.S.No.22 of 2023

Between:-
Mala Swarna, W/o Late Mala Praveen, Age 34 Yrs, Occ: House Wife, R/o 4018, New MIG Phase 2, Vidyuth Nagar, B.H.E.L, Near Water Tank, Ramachandrapuram, Telangana 502032. ...PLAINTIFF
AND
1)M/s Gayatri Developers, Rep by its managing Partners K.Ramulu S/o Ashappa
2)K.Ramulu, S/o Ashappa, Aged about 60 yrs, Occ: Business,
3)P.V.Ravi Kumar, S/o P.V.Ramaiah, Aged about 40yrs, Occ: Business,
All are O/o Flat No.309, Mallik Chambers, Hyderguda,Hyderabad. ...DEFENDANTS

WHEREAS the Plaintiff has filed the above suit for Perpetual Injunction against you Defendant No.1 to 3 and you are evading service of Summons in the above said case addressed to you. Therefore, please take notice of summons in O.S.No.22 of 2023 is now stands posted **to 07/05/2024 at 10.30 a.m.** for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s.DEEPAK ML.
DEEPIKA SHARMA
ADVOCATES
O/o # Flat. No. G2 Shiva Ganesh Nilayam, Beside Medchal Court,Medchal, Medchal Municipality, Medchal-Malkajgiri Dist. 9550828888.

PUBLIC NOTICE

It is hereby informed that my client **B.Udaya Bhaskar S/o.Late.B. Surya Narayana Murty,** Age:66, Occ: Rtd Employee, R/o.H.No.B-212, Prajay Alkapuri Apartments, Road No.1, Green Hills Colony, R.K Puram Saroor Nagar, Hyderabad Pin 500035. my client Udaya Bhaskar has Purchase a plot Bearing No.398, in Block B, admeasuring 267 Sq Yads, or 223.21 Sq mts in survey No. 90 situated at Pasumamula Village, Hayathnagar (Abdullapurmet) Mandal, Ranga Reddy District from M/s Sai Isvarya Estates Pvt Ltd Rep By it's Managing Director V. Gopal Reddy S/o Venku Reddy, his GPA Holder name N.Purender Reddy S/o Dhamodar Reddy, Vide Document No.2970/1997 SRO Pedda Amberpet and paid towards sale consideration. My client has lost his original sale deed document vide document No.6360/2002, near Hayathnagar any person or persons, third parties have received original document please contact my client and handed over the said document to my client contact number 8885551245.

G.MAHATMA
Advocate
Office at:H.No.3-22/b Gowrelly Village, Abdullapurmet, Mandal Ranga Reddy District.
Cell:9000139467

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL. J.F.C.M. AT :: SANGAREDDY
I.A.No. 21 OF 2022
IN
O.S. NO. 51 OF 2022

Between :-
Billkanti Srisailam (Alias) Eltem Srisailam ...PET/PLAINTIFF
A N D
Billkanti Venkatesham (Alias) Eltem Venkatesham & 17 others ...RES/DEFENDANTS

To,
RES/DEFENDANTS NO.13 TO 17
R-13. Sadruddin K. Punjani S/o. Karma Ali Bhai,
R-14. Smt. Malek S. Punjani W/o. Sadruddin K. Punjani,
R-15. Smt. Gulzar S.Punjani W/o. Saleem S. Punjani,
R-16. Kum. Zeba Punjani D/o. Saleem S. Punjani,
R-17. Aman Punjani S/o. Saleem S. Punjani,
All R/o. 5-8-504, Flat No.304, Golden Crown Apartments, Chirag Ali Lane, Abids, Hyd - 500 001.

NOTICE:

The above named Pet/plaintiff filed the above said interim application in the above said suit to restrain you from alienating or creating charge inrespect the suit schedule lands till pending disposal of main suit. Please take notice that the above I.A.No.21 of 2022 in O.S.No.51/2022 is fixed on 08-05-2024 for your appearance before the Hon'ble Court cited above at 10-30 A.M., failing which the Hon'ble Court will pass appropriate Orders against No.13 to 17 of you for proper adjudication of the case. Hence this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
ARVIND KULKARNI,
Advocate, Sangareddy Town.
PH: 8639166516.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
O.S.No.1638 OF 2024.

BETWEEN:-
1.MRS.VEENA MARDA, W/o.Late Mr.Umesh Kumar Marda, Age: 62Yrs, Occ: Housewife, R/o.H.No: 8-2-686/B/E/11, Brij Bhoomi, Road No.12, Mount View Enclave, Banjara Hills, Hyderabad, Telangana State - 500034.
2.MR.VEDANT MARDA, S/o.Late Mr.Umesh Kumar Marda,Age: 41Yrs, Occ: Business, R/o.H.No: 2123,Prestige Kensington Gardens 17 HMT Main Road, Jalahalli, Bangalore North, Bengaluru, Karnatake State 560013.
3.MR.SIDDHANT MARDA S/o.Late Mr.Umesh Kumar Marda, Age: 33Yrs, Occ: Business, R/o. H.No:8-2-686/B/E/11, Brij Bhoomi, Road No.12, Mount View Enclave, Banjara Hills, Hyderabad, Telangana State - 500034. ...PLAINTIFFS.
AND
1.THE TAHSILDAR, (MANDAL REVENUE OFFICER), SHAIKPET MANDAL, HYDERABAD DISTRICT.
2.ALL CONCERNED. ...DEFENDANTS.

Please take notice that, the Plaintiffs have filed suit for declaration, declaring the Plaintiffs as Legal Heirs and Successors of **LATE.MR. UMESH KUMAR MARDA** against the defendants and the same is posted **to 07.06.2024** for appearance of the Defendant No.2. The Defendant No.2 should be present either by themselves or through their counsel on the above said date, failing which the Defendant No.2 will be set Ex-Parte and appropriate orders may be passed by the Hon'ble Court as per the Law.

//BY ORDER OF THE COURT//
K.ANOOP KUMAR
BHAGWANDAS JHWAR
P.SURYA PRAKASH
ABHIJAY JHAWAR
OFFICE AT: 3-6-313, BASHEERBAGH, HYD-29.
PHONE NO: 9000497571.

DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD (DRT-1)
3rd Floor, TRIVENI COMPLEX :: ABIDS:: AT HYDERABAD-500001
Case No. O.A./65/2024

Summons under sub section(4) of Section 19 of The Act (RDDBFI Act) read with sub Rule (2A) of Rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993.

BANK OF INDIA, SULTAN BAZAR BRANCH
VS
M/s SRI SAI BALAJI POOJA SAMAGRI AND OTHERS

To,
1. M/s Sri Sai Balaji Pooja Samagri, Represented by its Proprietor Sri. G. Mahesh, MIG-281&282, Shop No.1 and 2, KPHB Colony, Kukatpally, Hyderabad-72.
2. Sri. Gourisetty Mahesh, S/o. G.Vaikuntam, Aged 49 years, Occ: Business, R/o. MIG-281 & 282, Flat No.104, Mahavir Towers, Road No.4, KPHB Colony, Kukat pally, Hyderabad-72.
3. Smt. Gourisetty Saitha, W/o. Sri. G. Mahesh, Aged 43 years, Occ: Business, R/o. MIG-281 & 282, Flat No.104, Mahavir Towers, Road No.4, KPHB Colony, Kukat pally, Hyderabad -72. .....Defendants

SUMMONS/ SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

WHEREAS OA/65/2024 was listed before Hon'ble Registrar on 15-04-2024.
And Whereas this Hon'ble Tribunal is pleased to issue summons of the said application under section 19(4) of the Act, OA filed against you for the recovery of debts of **Rs.43,68,791-50** Ps.

In accordance with sub section (4) of Section 19 of Act, You the defendants are directed as under :

To Show cause with in the 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
(i) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under Sr.No.3A of the original application.
(ii) You are restrained from dealing with or disposing of secure assets or such other assets and properties disclose under Sr.No.3A of the original application, pending hearing and disposal of the application for attachment of Properties.
(iii) You shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of your business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under Serial No.3A of the original application without the prior approval of the Tribunal.
(iv) You shall be liable to account for the sale proceeds realized by sale of secure assts or other assets and properites in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the Written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 03-06-2024 at 10.30 Am failing which the application shall be heard and decided in your ab sence.

Given under my hand and the seal of this Tribunal on this 19th day April 2024.

Signature of the Officer
Authorised to isse summons, Debts Recovery Tribunal-I, Hyderbad.

IN THE COURT OF THE HONB'LE CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO.5012 OF 2023
IN
I.A.NO.6647OF 2023
IN
A.S.Sr.NO.15843 OF 2021

Between:
Mohd Laiq Ali Khan S/o.Mohd Taher Ali Khan Aged about 63 yrs, Occ: Business, R/o.H.No.22-2-510, CIB No.93/C, Balsetti Khet, Bazar, Noor-Ul-Umara Hyd T.S. ...Petitioner
AND
1.The Secretary, A.P.Housing Board, Nampally, Hyderabad
2.Mazhar Ali Khan S/o.Mohd Taher Ali Khan Aged about 58 yrs, Occ: Pvt Employee, R/o.H.No.22-2-510, CIB No.93/C, Balsetti Khet, Bazar, Noor-Ul-Umara Hyderabad, T.S.
3.Iqbal Begum W/o.Taher Ali Khan Aged about 86 yrs, Occ: House hold, R/o.H.No.22-2-510, CIB No.93/C, Balsetti Khet, Bazar, Noor-Ul-Umara Hyderabad, T.S.
4.Mohd Jaffar Ali Khan S/o.Taher Ali Khan Aged about 66yrs, Occ: Pvt Employee, R/o.H.No.19-3-305/1/2/1/A, Bibika Chashma Jahanuma, Hyderabad, T.S.
5.Siraj Sultana W/o.Jr.Alamdar Hussain Aged about 66yrs, Occ: Household, R/o.H.No.19-3-595, Misrigunj, Hyderabad, T.S.
6.Kausar Sultana W/o.Mohd Abdul Rasheed Aged about 53 yrs, Occ: Household, R/o.H.No.8-2-757/A, Bhola Nagar Hyderabad, T.S. ...Respondents

Please take notice that the above Petitioner has filed the above said I.A.No.of 2023 In I.A.No.of 2021 In A.S.Sr.No.15843 of 2021 seeking resoration of I.A.No.6647 of 2021 and the above said matter is posted **on 02-05-2024 10:30 A.M.** before the above said Hon'ble Court for your appearance of Respondents 4 & 6 and they can appear in person or through Advocate or otherwise the Hon'ble Court will proceed with the matter as per Law.

KHUZAIMAH JAMALI
ADVOCATE
#21-7-782/1/1, Ooo: Post Office, HIGHT Court Road , Hyderabad-500006, T.S
Cell :9885069032

సికింద్రాబాద్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

● పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-అంబర్‌పేట

సికింద్రాబాద్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గం సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, దిడ్డి రాంబాబు, నాయకులు తోలుపునూరి కృష్ణ గౌడ్, బండ సూరి, శ్రీమన్, ఏనుగంటి దిలీప్ తదితర నాయకులు దానం నాగేందర్‌తో సమావేశం అయ్యారు. నియోజకవర్గంలో మెజార్టీ సాధించే విధంగా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలిపారు.

ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావుకు అభినందనలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

భార్యాభర్తల సమస్యల కేసులను సత్వరమే పరిష్కరించడంలో ప్రతిభ కనబరిచిన సౌత్, వెస్ట్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావును నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కవిత, ఏసీపీ ప్రసన్నలక్ష్మి అభినందించి రివార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రహీం, పోలీసులు వీరయ్య, చైతన్య, తేజేశ్వర్‌లకు రివార్డ్, ప్రశంసా పత్రం అందజేశారు.

సకాలంలో ధ్రువీకరణ పత్రాలు మంజూరు

● నాంపల్లి తహశీల్దార్ డి. హారిక



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాంపల్లి రెవెన్యూ మండల పరిధిలో దరఖాస్తు దారులకు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో మంజూరు చేస్తున్నామని నాంపల్లి మండల నయాబ్ తహశీల్దార్ డి. హారిక అన్నారు. సోమవారం నాంపల్లి మండల కార్యాలయంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలు దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను సత్వరమే మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఆన్‌లైన్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, విచారణ జరిపిన అనంతరం అర్హులకు సత్వరమే పత్రాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మండల పరిధిలో 21 మీ సేవ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.

ఆలయాల్లో బంగారు ఆభరణాలు దొంగలించిన నిందితుడు అరెస్ట్



నవతెలంగాణ-ముషీరాబాద్

జల్సాల కోసం ఆలయాల్లో దేవుళ్ల విగ్రహాలు, బంగారు ఆభరణాలు దొంగలిస్తున్న ఓ నిందితుడిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 9న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఐదు పంచలోహ విగ్రహాలు, బంగారు ఆభరణాలు దొంగిలించారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా విగ్రహాలను కొనుగోలు చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో దొంగిలించిన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టాం. చిక్కడపల్లి మెట్రో స్టేషన్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా పురాణం రాజశేఖర్ అనే వ్యక్తి వద్ద దేవుళ్ల ఆభరణాలు, మంగళ సూత్రం పట్టుబడ్డాయి. అతడి విచారించగా తానే గతంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. నిందితుని వద్ద నుండి 8.5 తులాల బంగారం, మూడు బైక్‌లను సీజ్‌చేసి రిమాండ్‌కు తరలించారు.



నల్లకుంటలో జీప్ యాత్ర ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై అమృత, సీనియర్ నాయకులు మధుసూదన్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.
-నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ తాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

తాగునీటి, డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ నగర్‌లో కలుషితనీరు డ్రయినేజీ సమస్య తాగునీటి సమస్య ఉన్నదని స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక అధికారులను పిలిపించి వీలైనంత త్వరలో శాశ్వత సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని అందుకు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్ రుద్ర తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ సమీపంలో గల బంగారు మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, గోషామహల్ నియోజకవర్గం నాయకులు సంతోష్ గుప్తాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
-నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ లక్డికాపూల్ లోని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. **-నవతెలంగాణ-సుల్తాన్‌బజార్**

పాకిస్థాన్, బంగాదేశ్ కంటే భారత్ వెనుకంజ

● మోడీ, కేసీఆర్ ఇద్దరూ తోడు దొంగలే
● సీఎం రేవంత్ రెడ్డి
● అంతాయిపల్లిలో కాంగ్రెస్ మల్కాజిగిరి జన జాతర సభ





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆకలి సూచిలో మొత్తం 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉన్నందుకు మోడీ సిగ్గుతో తల దించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ లెక్కలను బట్టి చూస్తే బంగ్లాదేశ్, పాకిస్థాన్ కంటే భారతదేశం వెనుకబడి ఉందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి జనజాతర ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకుల అవినీతి సొమ్మును స్విస్ బ్యాంక్ నుంచి తెప్పించి పేదల జన్ ధన్ ఖాతాల్లోరూ.15 లక్షలు వేస్తానని చెప్పి, ఒక్క పైసా కూడా ఖాతాలో వేయని మోడీకి ఓటెందుకు వేయాలని ప్రశ్నించారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు పెంచుతామని చెప్పిన మోడీ వారి ఆత్మ గౌరవాన్ని అదానీ, అంబానీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. లక్షల మంది రైతులు కొట్లాడి మోడీ మెడలు వంచి క్షమాపణలు చెప్పించారని చెప్పారు. కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయకుండా రైతులను మోడీ ధోకా చేశారని తెలిపారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ.. గడిచిన పదేండ్లలో 20 కోట్లకు బదులు 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారన్నారు. మోడీ, కేసీఆర్ ఇద్దరూ తొడు దొంగలేనని, ఇద్దరినీ బొంద పెట్టాలన్నారు. పార్లమెంట్ బరిలో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను నిలిపిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓ దొంగను ఓడగొట్టిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో మరో దొంగను ఓడగొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపూరిత, కుమ్మక్కు రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కేంద్రం నుంచి హుజురాబాద్‌కు నిధులు తీసుకొస్తే ఎందుకు అక్కడి ప్రజలు ఆయనును ఓడించారని సీఎం ప్రశ్నించారు. టెలిఫోన్ ట్యాపింగ్‌పై ఈటల ఎందుకు స్పందించరని నిలదీశారు. ఇద్దరి మధ్య ఒప్పందం ఏంటో ప్రజలకు గ్రహించాలని కోరారు. మోడీ ఇచ్చిన హామీలపై చర్చలకు ఈటల రాజేందర్ సిద్ధమైతే తమ తరుపున మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిని పంపిస్తామని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా తనను కార్యకర్తలే ముందుండి గెలిపించారని, సునీతను కూడా అలాగే గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం అనేక ప్రయత్నాలు చేయగా కొన్ని సమస్యలను పరిష్కారం కాకుండా గత ప్రభుత్వ పెద్దలు అడ్డుకున్నారని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు వారి చేతిలో ఉన్నాయనీ, మన ప్రభుత్వం ఉన్నప్పుడు మన వారే ఎంపీగా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. చేవేళ్లలో సునీతా మహేందర్ రెడ్డి పోటీ చేయాల్సి ఉండగా.. తాను అధిష్టానంతో మాట్లాడి మల్కాజిగిరి బరిలో దింపానని చెప్పారు. పట్నం మహేందర్ రెడ్డి 35 ఏండ్లుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సుపరిచితులని, కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఇద్దరూ సేవ చేస్తారని తెలిపారు. మల్కాజిగిరి పరిధిలో ఆనాడు మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందన్నారు. కోకాపేటలో ఎకరానికి రూ.100 కోట్లు ఉంటే మేడ్చల్‌లో ఆ ధర పలుకకపో డానికి గత ప్రభుత్వమే కారణమని రేవంత్ రెడ్డి దుయ్య బట్టారు. నగరానికి నలు దిక్కులా ఐటీ, ఇండ్రస్టీయల్ హబ్లను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మేడ్చల్‌కు ఫార్మా, ఐటీ హబ్, పరిశ్రమలను తీసుకొచ్చి కొత్త ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. పడిపోతున్న తనను నిలబెట్టి రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన మల్కాజిగిరిని గుండెల్లో పెట్టుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

మేము ఢిల్లీలో కూడా గొంతు వినిపించాలి

● బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్



నవతెలంగాణ - ముషీరాబాద్

మేము ఢిల్లీలో కూడా మా గొంతు వినిపించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. మీడియా లిక్కర్ స్కాం, ఫోన్ ట్యాపింగ్‌లపై అడగొద్దని, ఎన్నికలపై మాట్లాడాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్‌లో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పద్మారావుగౌడ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, తనకు ప్రజల సమస్యలన్నీ తెలుసన్నారు.



పదేండ్ల నుంచి లేని కరెంటు ప్రాబ్లం ఇప్పుడే వచ్చిందన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందుకే ఏడు సీట్లు గెలిపించుకున్నామని తెలిపారు. తాను కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకరుగా పనిచేశానని పేర్కొన్నారు. నన్ను ప్రజలు అందరూ గుర్తు పడతారని, అందుకే భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ భూస్థాపితం కాలేదని చెప్పారు. ఈ రోజు పది మంది, రేపు వంద మంది, ఎల్లుండి వెయ్యి మంది పార్టీల్లో ఉండడం సహజమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా ప్రజలకు ఏమీ చెయ్యలేదన్నారు. ప్రజల సమస్యలను వదిలేసి కేసీఆర్, కేటీఆర్, కవితలపై దృష్టి పెడతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జయసింహ, బీఆర్ఎస్ నాయకులు పెంటా రెడ్డి, రాజీవ్ సాగర్, షరీఫుద్దీన్, మచ్చుకుర్తి ప్రభాకర్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, రాజేష్, పరకాల రజినీ కాంత్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఆకుల అరుణ్, మాధవీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిక్కుల బైశాఖీ ఉత్సవాలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

సిక్కుల సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబింపజేసే బైశాఖీ ఉత్సవాలు విజయవంతమయ్యాయని టి. రవీందర్ సింగ్ రానా వెల్లడించారు. సోమవారం సాయంత్రం అఫ్జల్ గంజ్ అశోక బజార్ గురుద్వారా శ్రీ గురుసింగ్ సభకు అనుబంధంగా కొనసాగుతున్న తెలంగాణ పంజాబ్ సభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో ఇటీవలే నిర్వహించిన ఈ బైశాఖీ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన సిక్కు కళాకారులు, మేధావులు పాల్గొన్నారని తెలియజేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేశ రక్షణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి భరత మాత రుణం తీర్చుకోవడంలో సిక్కుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రముఖ సంగీత దర్శకులు ఎ.ఆర్. రెహ్మాన్, ఇళయరాజ, ఇతర ప్రముఖుల గీతాలకు లయబద్ధంగా యువత నృత్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు వెనకి తెలియజేశారు. ఈ సందర్భంగా సిక్కులకు సుబంధించిన ప్రత్యేకంగా రూపొందిన రూహ్ పంజాబీ మాసపత్రికను ఆవిష్కరించినట్లు ఆయన వెల్లడించారు సిక్కుల సాంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతిబింబింపజేసే వంటకాలు, అల్పాహారం వంటివి ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయన్నారు. ఈ బైశాఖీ ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు

చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ - ముషీరాబాద్

రాత్రి వేళలో ఫుట్‌పాత్‌లపై, ఆటోలలో పడుకున్న వారిని, ఒంటరిగా కనబడిన వారిని టార్గెట్‌గా చేసుకొని కత్తులతో బెదిరించి వారి వద్ద ఉన్న డబ్బులు,సెల్ ఫోన్స్, నగలు దోచుకుంటున్న ముగ్గురు వ్యక్తులను నల్లకుంట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒక కత్తి, త్రిశూలం, బ్లేడ్, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లు, రూ.1600 నగదును స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు ఈస్ట్ జోన్ డీసీపీ గిరిధర్, నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రావు తెలిపారు. ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి, ఎవరిపై అయినా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మణికొండ ప్రార్థన, డైరెక్టర్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ రామంజుల, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **-నవతెలంగాణ-అంబర్‌పేట**

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే దేశానికి విముక్తి



● ప్రజా ఉద్యమాలతో ఫాసిస్టులను ఓడించగలం
● సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతిరావు

నవతెలంగాణ-ముషీరాబాద్

దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే భారతదేశానికి విముక్తి మార్గం ప్రజా ఉద్యమాల ద్వారానే దేశంలో ఫాసిస్టు ప్రమాదాన్ని ఓడించగలం అని సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె.వి చలపతిరావు అన్నారు. మార్క్సిస్టు నేత కామ్రేడ్ లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావం సందర్భంగా విద్యానగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఎగురవేసి, సభను జరిపారు. ఈ సందర్భంగా జేవి చలపతిరావు మాట్లాడుతూ..దేశంలో విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి నేటికీ 55ఏళ్లు నిండుతున్నాయని, దాని స్ఫూర్తితో దేశంలోని అసమానతలపై ఉద్యమించాలన్నారు. పార్లమెంటరీ పంథాను తిరస్కరిస్తూ 1969లో నయారివిజినిజంతో తెగదెంపులు చేసుకొని కామ్రేడ్స్ చారుమజుందార్, సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో ఎంఎల్ పార్టీ కామ్రేడ్ లెనిన్ జయంతి రోజున ఆవిర్భవించిందని చెప్పారు. భారతదేశంలో విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని మితవాదం, అతివాదం రెండూ పెద్ద సమస్యగా పరిణామించాయన్నారు. అంతరంగికంగా, సైద్ధాంతికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటూనే విప్లవోద్యమం అనేక విజయాలను సాధించిందన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర విప్లవోద్యమానిదన్నారు. దొరలు, భూస్వాములు, పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర విప్లవోద్యమానికి ఉన్నదన్నారు.ఈ పోరాటాల ద్వారానే అనేక చట్టాలను సాధించామన్నారు. దేశంలో సామాజిక, సంస్కృతిక, ఆర్థిక అంతరాలను తొలగించి సమసమాజ స్థాపన కోసం పోరాడుతున్న క్రమంలో అనేకమంది వీరులు అమరత్వం చెందారన్నారు. కామ్రేడ్స్ చారు మజుందార్, సత్యనారాయణ సింగ్, చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు,మండడి సత్తిరెడ్డి, దొరన్న, బాటన్న, ఎల్లన్న, కోటన్న, సూశేన ,చింతాలక్ష్మి, రాయల సుభాష్ చంద్రబోస్, గణేశన్న, పూనెం లింగన్న, జన్ను సార్ లాంటి ఎందరెందరో అమరవీరులు తమ జీవితాలను ధారపోసి ఎర్రజెండాను మరింత ఎరుపెక్కిచ్చారని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం పునరంకితమవుదాం అన్నారు. కామ్రేడ్ లెనిన్ 1917లో ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని రష్యా దేశంలో అంతర్యుద్ధంగా మార్చి కార్మికవర్గం ద్వారా విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. భారతదేశంలో రోజురోజుకు నిరుద్యోగం, ఆకలి, అసమానతలు పెరిగిపోతున్నాయని చెప్పారు. దేశంలో 60 శాతం సంపద ఒక శాతం మంది కార్పొరేట్ వ్యక్తుల దగ్గర ఉందన్నారు. పదేండ్ల మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రుణ మాఫీలు ప్రకటిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని, అధిక ధరల భారాన్ని మోపిందన్నారు. మరోసారి గెలిస్తే రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థగా వాడుకుంటుందన్నారు. సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉద్యమకారులు, ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించి అక్రమ అరెస్టులను చేస్తుందన్నారు. వేల కోట్ల రూపాయలను ఎలక్టోరల్ బాండ్ల పేరుతో దోచుకుందన్నారు. గిట్టుబాటు ధర అడిగినందుకు ఢిల్లీలో రైతాంగంపై కాల్పులు జరిపిందన్నారు. బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ యు జాతీయ నాయకులు బి.ప్రదీప్, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి శ్రీను, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మనెమ్మ, ప్రమీల,గౌతమ్,గణేష్, మంగ్లా, గణేష్, సత్యనారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడుదాం



నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడుదాం అని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ సెక్రటేరియట్ సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్ పిలుపునిచ్చారు. లెనిన్ జయంతి, సీపీఐ (ఎం.ఎల్.) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యానగర్ లోని మార్క్స్ భవన్ రాష్ట్ర కార్యాలయం ముందు సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ సెక్రటేరియట్ సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం. హన్మేశ్, ఐఎఫ్ఎయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, ఐఎఫ్ఎయు నగర అధ్యక్షులు ఎస్.ఎల్. పద్మలు హాజరయ్యారు. అనంతరం ఎం. హన్మేశ్ మాట్లాడుతూ లెనిన్ 154వ జయంతి, సీపీఐ (ఎం.ఎల్.) పార్టీ పుట్టిన రోజు ఏప్రిల్ 22 కావడం చారిత్రకం అన్నారు. ఆనాడు మితవాద, రివిజనిస్టు విధానాలకు వ్యతిరేకంగా 1969 ఏప్రిల్ 22న విప్లవ సిద్ధాంతం ఆవిష్కరింపబడింద న్నారు. 1964, 1968లో రెండుసార్లు కూడా విప్లవకారులు బయటకు రావాల్సి వచ్చిందన్నారు. 1969 తర్వాత కూడా విప్లవకారులు వ్యవస్థను సరిగ్గా అంచనా వేసుకోలేక అతివాద విధానాలనే అనుసరించారన్నారు. అందుకనే వందేళ్ళ కమ్యూనిస్టు పార్టీ కూడా విప్లవాన్ని విజయవంతం చేయలేక పోయిందన్నారు. నేడు మాస్ లైన్లో విప్లవ సిద్ధాంత ఆవిష్కరణ జరుగుతుందన్నారు. దేశం నేడున్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్ఎయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం మాట్లాడుతూ. ఈ దేశ విముక్తి కోసం ఎందరో అమరులయ్యారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ప్రస్తుతం దేశంలో ఫాసిజపు పాలన నడుస్తోందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారన్నారు. మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని అంటున్నారు. అంటే ప్రజాస్వామ్యానికి తావు లేకుండా చేస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఐఎఫ్ఎయు నగర అధ్యక్షులు ఎస్. ఎల్. పద్మ మాట్లాడుతూ దేశంలో 18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. మతాన్ని, రాజ్యంలోకి తీసుకురావడం ద్వారా దేశం సర్వనాశనమవుతుందన్నారు.



పక్షుల కిలకిల రావాలైనా.. పసిపాపల స్వరాలైనా.. అమ్మ పలికే లాలిపాటలైనా.. ఆమె గొంతులో సరాగాలై విరుబూస్తాయి. దుర్యోధన దుశ్శాసన దుర్వినీతిని ఎండగట్టినా... సిరిమల్లె పువ్వా..అంటూ హస్కి వాయిస్‌తో ప్రేక్షకులకు తీపి గాయాలను చేసినా ఆమెకే చెల్లింది. ఈ విధంగా స్వరాలతో చేయగలిగినన్ని ప్రయోగాలు చేయడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారు. తన పాటలతో ప్రేక్షకుల మనసులను 'నీలి మేఘాలలో' తేలిపోయేలా చేశారు. తన సుస్వరాలతో 'పగలే వెన్నెలను' పూయిస్తారు. పాటల పూదోటలో తన గానామృతంతో మధురిమలు పంచిన మైనా. 'గున్న మామిడి కొమ్మ' మీది పలుకులతో వెండితెరకు వసంతాన్ని తీసుకొచ్చిన గాన కోకిల. ఇలా నవరసాలు ఆమె గొంతులో అలవోకగా జాలువారుతాయి. తేనెలూరే తన స్వరంతో దక్షిణాది శ్రోతలను ఆకట్టుకున్న లెజెండరీ గాయకురాలు. ఆమే ప్రముఖ గాయని సిస్టా జానకి. ఈరోజు ఆమె 86వ పుట్టిన రోజు సందర్భంగా మానవి స్పెషల్.

స్వరాలతో ప్రయోగాలు ఆమె ప్రత్యేకం



సంగీత ప్రియులు 'జానకమ్మ', 'దక్షిణ భారతదేశపు నైటింగేల్ అంటూ పిలుచుకుంటారు. భారతీయ అత్యుత్తమ నేపథ్య గాయకులలో ఈమె ఒకరు. కన్నడ, మలయాళం, తెలుగు, తమిళం, హిందీ, సంస్కృతం, ఒడియా, తుళు, ఉర్దూ, పంజాబీతో సహా 17 భాషల్లో సోలోలు, యుగళగీతాలు, కోరస్, టైటిల్ ట్రాక్‌లు, ఆల్బమ్‌లు, టీవీ, రేడియోలలో 48,000 పాటలు పాడు రికార్డ్ సృష్టించారు ఆమె. అంతేకాదు బడగా, బెంగాలీ, కొంకణి, ఆంగ్లం, జపనీస్, జర్మన్, సింహళం వంటి విదేశీ భాషల్లో కూడా పాటలు పాడారు. 1957లో తమిళ చిత్రం విధియిన్ విలయట్టుతో ప్రారంభమైన ఆమె కెరీర్ ఆరు దశాబ్దాలకు పైగా విస్తరించింది. నేటివిటీతో ఏ భాషలోనైనా వ్యక్తీకరణల రాణిగా ప్రశంసలు అందుకున్నారు. కర్ణాటకలో 'గాన కోగిలే', తెలుగు రాష్ట్రాల్లో 'గాన కోకిల', తమిళనాడులో 'ఇసైక్కుయిల్' అని ఆమెను పిలుస్తారు.

అవార్డులకు లెక్కే లేదు

దాదాపు అనేక భాషల్లో 30వేలకు పైగా పాటలు పాడిన జానకిని వరించిన అవార్డులకు లెక్కే లేదు. నాలుగు జాతీయ అవార్డులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 25కు పైగా స్టేట్ అవార్డులు ఆమె వశం అయ్యాయి. తెలుగులో పది నంది అవార్డులు దక్కడం విశేషం. తెలుగులో వచ్చిన సితార చిత్రంలో ఆమె పలికిన 'జిలిబిలి పలుకులకు' జాతీయ అవార్డు వెతుక్కుంటూ వచ్చింది. తమిళనాడు ప్రభుత్వం నుంచి ప్రతిష్ఠాత్మక కలైమామణి, కర్ణాటక ప్రభుత్వంచే బసవభూషణ అవార్డు, మైసూరు యూనివర్సిటీ వారి నుంచి గౌరవ డాక్టరేట్‌లు జానకి కీర్తి కిరీటంలో వచ్చి చేరాయి. వయసు రీత్యా 84వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఇప్పటికీ స్టేజ్ షోల ద్వారా అప్పుడప్పుడు తన గాత్రంతో ప్రేక్షకులని మంత్రముగ్ధులను చేస్తున్న ఈ గాన కోకిల మరిన్ని పుట్టినరోజులు చేసుకోవాలని కోరుకుందాం...

కూతురు సంగీతాభిలాష గమనించి

జానకి 1938 ఏప్రిల్ 23న ప్రస్తుత బాపట్ల జిల్లా, రేపల్లెలోని పాలపట్ల గ్రామంలో జన్మించారు. పుడుతూనే మాటల కంటే పాటలను నేర్చిందా అన్నట్టుగా ఉండేది ఈమె స్వరం. తండ్రి శ్రీరామమూర్తి ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు. చిన్నతనంలో కూతురు సంగీతాభిలాష గమనించి శ్రీ పైడిస్వామి దగ్గర సంగీతంలో శిక్షణ ఇప్పించాడు. అప్పటి నుంచి తన పదోయేట వరకూ వివిధ సంగీత కచేరీల్లో పాడి పేరు తెచ్చుకున్నారు జానకి. 18 ఏండ్లు వచ్చే సరికి జాతీయ స్థాయిలో సంగీత పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. 1957లో ఆల్ ఇండియా రేడియో నిర్వహించిన జాతీయ స్థాయి సంగీత పోటీలో ఉత్తమ గాయనిగా అవార్డు అందుకున్నారు. దీంతో ఆమె ప్రతిభ అందరికి తెలియాలని జానకి మామయ్య చెన్నై తీసుకెళ్లారు.

తొలి ఏడాదిలోనే వంద పాటలు

చెన్నైలో ఎ.వి.ఎం. ఆస్థాన సంగీత దర్శకుడు గోవర్ధనం సంగీతంలో పరీక్ష పెట్టగా అందులో నెగ్గి అక్కడి స్టాఫ్ సింగర్‌గా ఎంపికయ్యారు. ఇక అప్పటి నుంచి ఆమె సినీ కెరీర్ మొదలైంది. జానకి గాయనిగా అడుగుపెట్టిన తొలి ఏడాదిలోనే దాదాపు ఆరు భాషల్లో 100కు పైగా పాటలు పాడడం విశేషం. తొలిపాట 1957 ఏప్రిల్ 4న రికార్డ్ అయ్యింది. తెలుగమ్మాయి తన తొలి పాట తమిళంలో పాడడం మరో విశేషం. మొదటిసారి అవకాశం వచ్చినపుడు విషాదగీతం అయితే సాధారణంగా ఎవరూ అంగీకరించరు. కానీ జానకి ఇలాంటి సెంటిమెంటు ఏది పట్టించుకోలేదు. గాయినిగా ఆమె ఏ భాషలో పాడిన తొలి గీతం విషాద గీతమే కావడం ఓ అద్భుతం.

విషాద గీతాలతో మొదలై...

తెలుగులో జానకి పాడిన తొలిపాట 'నీ ఆశ.. అడియాస..'. పెండ్యాల సంగీత దర్శకత్వంలో వచ్చిన 'ఎం.ఎల్.ఏ' చిత్రంలో ఘంటసాలతో కలిసి ఈ పాటను జానకి ఆలపించారు. ఈ చిత్రంలో 'ఇదేనండీ భాగ్య నగరము' అనే పాట కూడా పాడారు. ఇలా ఏడుపు పాటలతో మొదలైన ఆమె పాటల ప్రయాణం.. ఆ తర్వాత మంచి హుషారైన గీతాలతో మేలిమలుపు తిరిగింది. అయితే తొలినాళ్లలో తమిళంలో వచ్చినంత పేరు తెలుగులో రాలేదు. గాయనిగా జానికికీ మంచి బ్రేక్ ఇచ్చిన చిత్రం 'కొంజుం సలంగై' అనే తమిళ చిత్రం. ఈ చిత్రంలో సన్నాయితో పోటీ పడి జానకి పాడిన పాట ఆమెకెంతో పేరు తీసుకొచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగులో 'మురిపించే మువ్వలు'గా డబ్బింగ్ చేశారు. ఈ మూవీలో వచ్చే 'నీ లీల పాడెద దేవా' అంటూ ఆలపించిన ఈ పాటకు ఆమెకు తెలుగులో ఎనలేని క్రేజ్ తీసుకొచ్చింది. ఈ చిత్రం తర్వాత జానకి తెలుగులో అవకాశాలు చాలానే వచ్చాయి. అయినా తెలుగులో గాయనిగా స్థిర పడటానికి ఆమెకు చాలా సమయం పట్టింది.

ప్రత్యేక స్థానం దక్కింది

అప్పటికే పి.సుశీల తెలుగులో టాప్ సింగర్‌గా ఒక వెలుగు వెలుగుతోంది. దాంతో టాలెంట్ ఉన్నా సెకండ్ గ్రేడ్ హీరోయిన్ల పాటలకు మాత్రమే జానకి పరిమితమయ్యేవారు. 1961లో విడుదలైన బావామరదళ్లు చిత్రంలోని 'నీలి మేఘాలలో.. గాలికెరటాలలో' పాటతో తెలుగు ప్రేక్షకలకు వీనులవిందు చేశారు జానకి. 1964లో విడుదలైన పూజఫలం చిత్రంలో వచ్చే 'పగలే వెన్నెల' పాటతో ఆమెకు గాయనిగా ప్రత్యేక స్థానం దక్కింది. ఈ చిత్రం తర్వాత జానకమ్మకు సుశీలతో సమానంగా అవకాశాలు రావడం మొదలయ్యాయి. 70వ దశకంలో ప్రముఖ సంగీత దర్శకుడు చక్రవర్తి, జానకి గాత్రంతో అనేక ప్రయోగాలు చేసాడు. బాలూ, జానకిల సూపర్ హిట్ కాంబినేషన్‌కు బీజం పడేలా చేసాడు. ఒక రకంగా జానకి కెరీర్‌కు ఉపయోగపడే సోలో గీతాలు, డ్యూయట్లు ప్రేక్షకులను మైమరిపించేలా చేసాయి.



ఎనలేని కీర్తి ప్రతిష్టలు

సప్తపది చిత్రం జానకి సినీ జీవితంలో మైలురాయిగా నిలిచిపోయింది. చిన్నపిల్లాడిలా, గోవులుకాసే గోపాలుడిగా.. రెండు వైవిధ్య గాత్రాలతో పాడిన 'గోవులు తెల్లన, గోపయ్య నల్లనా' పాట ఆమెకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చాయి. ఇలా తన గొంతుతో అన్ని వయసుల వారిని అనుకరించి మెప్పించిన ఘనత జానకికే దక్కుతుంది. ప్రేమ, విషాదం, హాస్యం, సోలో, విరహ గీతాలతో 80వ దశకం మొత్తం జానకమ్మ పాటలే ఎక్కువగా వినిపించాయి. జానకి సినీ కెరీర్‌లో సంగీత దర్శకత్వం వహించిన ఏకైక చిత్రం 'మౌనపోరాటం'. తెలుగులో భానుమతి, పి.లీల తర్వాత సంగీతం దర్శకత్వం వహించిన మహిళ ఎస్.జానకి కావడం విశేషం.

వారి హావభావాలకు తగ్గట్టు

అలనాటి సావిత్రి, అంజలీదేవి నుంచీ నిన్నమొన్నటి విజయశాంతి, సౌందర్య, రంభ వరకూ.. దాదాపు ఐదు తరాల హీరోయిన్లకు పాడిన ఘనత జానకి సొంతం. వ్యాంపు పాటలకు, క్లబ్ పాటలకు ఎల్.ఆర్.ఈశ్వరీ తర్వాత అంతగా ఖ్యాతి గడించిన గాయని ఎస్.జానకి. అప్పటి నటీమణులకు వారి హావభావాలకు తగ్గట్టు పాడటంలో జానకి నిష్ణాతురాలు. సంగీత వాద్య పరికరాలకు అనుగుణంగా పాటలు పాడడంలో దిట్ట. ఒక కన్నడ చిత్రంలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షెహనాయ్‌కి అనుగుణంగా పాడి మెప్పించారు. అలాగే మరోకన్నడ మూవీలో ఎం.ఎస్.గోపాలకృష్ణన్ వయోలిన్ వాద్య సమ్మేళనాన్ని తన గాత్రంతో డామినేట్ చేశారు.



ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయకపోతే.. రాజీనామా చేస్తావా?

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఇప్పటికీ రైతుబంధే పూర్తిగా ఇవ్వలేదని.. అలాంటిది ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. వారిచ్చిన గ్యారంటీలే పార్లమెంట్ ఎన్నికల్లో వారికి భస్మాసురహస్తం అవుతా యంటూ తెలిపారు. బీఆర్ఎస్‌ను ఎందుకు ఓడించాలో ఒక్క కారణం చెప్పాలని, కాని కాంగ్రెస్‌ను ఓడించడానికి 100 కారణాలున్నాయన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి బోనస్, ఆసరా పెన్షన్ పెంపు, మహిళలకు రూ.2500 సాయం, కళ్యాణలక్ష్మికి తులం బంగారం, నిరుద్యోగ భృతిపై మాట తప్పడం లాంటి ఎన్నో మోసాలు చేసిన కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అంటేనే మాటల కోతలు.. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అంటూ ఎద్దేవా చేశారు. నాలుగున్నర నెలల్లోనే ఏదేదో చేసినట్టు.. ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ అంటే కరువు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి.. బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కేజ్రీవాల్‌ను పరీక్షించేందుకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం స్కాంకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను పరీక్షించేందుకు మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఎయిమ్స్‌ను కోర్టు ఆదేశించింది. అలాగే కేజ్రీవాల్ దాఖలు చేసిన హెల్త్ పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. అయితే కేజ్రీవాల్‌కు అవసరమైన వైద్యాన్ని జైలులో అందించాలని జైలు అధికారులకు సీబీఐ స్పెషల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఆదేశించారు. డయాబెటిక్ వైద్యం కోసం ప్రతిరోజు 15 నిముషాల పాటు వర్చువల్‌గా డాక్టర్ కన్సల్టేషన్, ఇన్సులిన్ తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్ ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. కేజ్రీవాల్ షుగర్ లెవల్స్ సాధారణంగానే ఉన్నాయని, డాక్టర్లు సూచించిన డైట్ అందిస్తున్నామని, అలాగే అరెస్టుకు ముందే కేజ్రీవాల్ ఇన్సులిన్ తీసుకోవడం ఆపేశారని తీహార్ జైలు అధికారుల వాదనలను కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో జైలులో కేజ్రీవాల్‌కు ప్రత్యేక సంప్రదింపులు అవసరమైతే, ఎయిమ్స్ డైరెక్టర్ ఏర్పాటు చేసే మెడికల్ బోర్డును సంప్రదిం చాలని తీహార్ జైలు అధికారులకు కోర్టు సూచించింది. ఎయిమ్స్ మెడికల్ బోర్డు కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ అందించడంపై నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. అలాగే ఆయనకు డైట్, వ్యాయామ ప్రణాళికను మెడికల్ బోర్డు నిర్దేశిస్తుందని వెల్లడించింది.

అప్పటి వరకు ఇంటి భోజనం

వైద్యపరంగా సూచించిన డైట్‌లో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. మెడికల్ బోర్డు సూచించిన డైట్ ప్రకారం... కేజ్రీవాల్‌కు ఇంటి భోజనం అందించ వచ్చని స్పష్టం చేసింది. అయితే ఈ ఆహారం పిటిషనర్, వ్యక్తిగత వైద్యులు సూచించిన డైట్ చార్ట్, అలాగే ఏప్రిల్ 1న కోర్టు ఆదేశాల ప్రకారం ఉండాలని పేర్కొంది. కేజ్రీవాల్ డైట్ పాటించని పక్షంలో కోర్టు దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించింది. కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వాల్సిన అవసరం ఉందా? లేదా అనే దానిపై తన నివేదికను త్వరగా సమర్పించాలని ఎయిమ్స్ మెడికల్ బోర్డుకు సూచించింది. భవిష్యత్తులో ఏదైనా నిపుణుడి ద్వారా కేజ్రీవాల్‌కు వైద్యపరమైన చికిత్స అవసరమైతే, ఈ విషయంలో జైలు అధికారులు మెడికల్ బోర్డుతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

వాడవాడలా సీపీఐ(ఎం) ర్యాలీలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంటింటికీ ప్రచారం చేశారు. జనంలో చైతన్యం తీసుకొచ్చేలా కళాకారుల ఆటపాటలతో ఆకట్టుకున్నారు.

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. మునుగోడు, చండూరు మండలాల్లో నిర్వహించిన ప్రచార ర్యాలీల్లో ఆయన ప్రసంగించారు. పదేండ్లుగా బీజేపీ కార్మికులు, రైతు, పేదలకు వ్యతిరేకంగా విధానాలను అనుసరిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పౌరహక్కులను కాపాడుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించి అహంకారపూరితంగా వ్యవహరించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని చెప్పారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ.. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ వెనుకబాటుకు గత పాలకులే కారణమని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు, తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో సీపీఐ(ఎం) కీలకపాత్ర పోషించిందని చెప్పారు. బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్ గతంలో చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలన్నారు. ప్రజా పోరాటాల ద్వారా నియోజకవర్గ సమగ్రాభివద్ధికి కషి చేస్తానని, తనకు ఓటేసి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుంచడానికి నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే తమను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎర్రజెండాకు పూర్వ వైభవం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గతంలో నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు వాదనలు ముగించింది. ఈ పిటిషన్ పై తీర్పును మే 2కు రిజర్వ్ చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం సీబీఐ కేసులో అరెస్టైన కవిత ఈనెల 15న మొత్తం 664 పేజీలతో ట్రయల్ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకు ముందు ఇదే లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కవిత బెయిల్ కోరారు. ఈ రెండు పిటిషన్లపై సోమవారం రౌస్ అవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జి కావేరి బవేజా విచారణ జరిపారు. ఉదయం సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్‌పై వాదనలు కొనసాగాయి. కవిత తరపున న్యాయవాది విక్రమ్ చౌదరి, నితీష్ రాణా, మోహిత్ రావులు, సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంకజ్ గుప్తాలు హాజరయ్యారు. తొలుత కవిత న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ... మహిళగా కవిత పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు అర్హురాలని తెలిపారు. ఈ కేసులో కవిత అరెస్ట్ నుంచి ఆమె విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదని వాదించారు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండానే దర్యాప్తు సంస్థలు ఆమెను అరెస్ట్ చేశాయన్నారు. ఇదే కేసుకు సంబంధించి ఈడీ కస్టడీలో ఉండగానే... సీబీఐ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపైయినర్‌లలో కవిత ఒకరిగా ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల ప్రచారంలో పాల్గొనేలా బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇక కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కేసులోని తీర్పు కవిత విషయంలో సరిపోతుందన్నారు. ఏడేండ్ల లోపల శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని వాదించారు. మరోవైపు అరెస్టుకు సరైన కారణాలు లేవని, ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కోర్టును అభ్యర్థించారు.

కవితకు బెయిల్ ఇవ్వొద్దు

కవితకు బెయిల్ ఇవ్వాలన్న ఆమె న్యాయవాది వాదనలపై సీబీఐ తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంకజ్ గుప్తా అభ్యంతరం తెలిపారు. లిక్కర్ కేసులో ఆమె కింగ్ పిన్‌గా ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు ఆమెకు తెలుసన్నారు. ఇతరులు ఇచ్చిన స్టేట్మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదన్నారు. ఉన్నత రాజకీయ పలుకుబడి ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ప్రభావితం చేయగలరని ఆరోపించారు. అందువల్ల ఆమెకు బెయిల్ నిరాకరించాలని కోరారు. అయితే ఇరువైపు వాదనలు విన్న స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా... ఈ పిటిషన్‌పై వాదనలు ముగిస్తున్నట్లు స్పష్టం చేశారు. మే 2న తుది ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. మరోవైపు ఢిల్లీ మద్యం విధానంలోని ఈడీ కేసులోనూ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో విచారణ కొనసాగుతోంది.

ఈడీ కేసులో విచారణ నేటికి వాయిదా

ఈడీ కేసులో కవిత పిటిషన్‌పై విచారణను ట్రయల్ కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్ పై కవిత తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు. దాదాపు ఐదారు విచారణలకు హాజరైనా...ఆమెను ఒక టెర్రరిస్టు, కరుడుగట్టిన నేరస్తులను ట్రీట్ చేసి నట్లు, దర్యాప్తు సంస్థలు వ్యవహరిస్తున్నాయని చెప్పారు. అనంతరం కవిత తరపు న్యాయవాది, ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హుస్సేన్, అడిషనల్ డైరెక్టర్ భాను ప్రియ వాదనలు విన్న జడ్జ్ కావేరి బవేజా జోక్యం చేసుకొని ఈ బెయిల్ పిటిషన్ పై మంగళవారం వాదనలు వినిపించేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. ఇందుకు వాది, ప్రతివాదులు అంగీకరించడంతో పిటిషన్‌పై విచారణను మంగళవారం మధ్యాహ్నం తర్వాత చేపడతామని స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా వెల్లడించారు.

నేడు ట్రయల్ కోర్టు ముందుకు కవిత

మరోవైపు ఈడీ, సీబీఐ కేసులో కవితకు విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో మంగళవారం కవితను ట్రయల్ కోర్టు ముందు హాజరుపరుచనున్నారు. ఈడీ కేసులో ఆమెకు ఈ నెల 9న కోర్టు 14 రోజులు కస్టడీ పొడిగించగా... సీబీఐ కేసులో ఈనెల 15న ఎనిమిది రోజుల కస్టడీ విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లలో సీబీఐ కేసులో తీర్పు మే 2కు రిజర్వ్ చేయగా, ఈడీ కేసులో విచారణ నేడు కూడా జరగనుంది. ఈ సందర్భంలో ఆమె జ్యుడీషియల్ కస్టడీని ట్రయల్ కోర్టు మరో 14 రోజులు పొడిగించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

రేపు ఇంటర్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేస్తారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఫలితాలు https://tsbie.cgg.gov.in లేదా http://results.cgg.gov.in వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటాయని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28న ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. గతనెల 19 వరకు అవి జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,78,718 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది కలిపి మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. గతనెల నాలుగో తేదీ నుంచి ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 16 కేంద్రాల్లో నిర్వహించారు.

పశ్చిమ బెంగాల్‌లో 25,753 మంది ఉపాధ్యాయుల తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిడెడ్ పాఠశాలల్లో ఉద్యోగాల ఎంపిక కోసం నిర్వహించిన ఈ పరీక్ష ప్రక్రియ చట్ట ప్రకారం చెల్లుబాటు కాదని హైకోర్టు ప్రకటించింది. అలాగే, ఈ నియామక ప్రక్రియపై సీబీఐ విచారణకు జస్టిస్ దేవంగ్శు బసక్, జస్టిస్ మహ్మద్ షబ్బార్ రషీదిలతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. మూడు నెలల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేశారు. సుమారు 350 పిటీషన్లు, అప్పీళ్లను ఈ బెంచ్ విచారించింది. మార్చి 20నే విచారణను ముగించిన బెంచ్ తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. సోమవారం 282 పేజీల తీర్పును వెల్లడించింది. 2016 ఎస్ఎల్ఎస్‌టి ద్వారా జరిపిన అన్ని నియామకాలను రద్దు చేసిన ధర్మాసనం అధికారిక రిక్రూట్‌మెంట్ తేదీ ముగిసిన తరువాత నియమించబడినవారు, ఖాళీ ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ (ఒఎంఆర్) షీట్లను సమర్పించి అపాయింట్‌మెంట్ పొందిన వారు అప్పటి నుంచి ఇప్పటి వరకూ పొందిన అన్ని వేతనాలు, ప్రయోజనాలను 12 శాతం ఏడాది వడ్డీతో నాలుగు వారాల్లో తిరిగి ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. అన్ని నియామకాలను రద్దు చేయడంపై కోర్టు స్పందిస్తూ 'వేరే ఇతర మార్గం లేకనే' ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. కాగా, హైకోర్టు తీర్పును చట్టవిరుద్ధమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విమర్శించారు. హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ప్రకటించారు.ఉద్యోగాలు కోల్పోయిన వారికి అండగా నిలుస్తామని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్-ఎస్‌సి) చైర్మన్ సిద్దార్థ్ మజుందార్ తీర్పుపై స్పందిస్తూ హైకోర్టు ఆదేశాలను పూర్తిగా పరిశీలించిన తరువాత సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. కాగా, ఎస్ఎల్ఎస్‌టి 2016ను 24,640 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించారు. సుమారు 23 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. 24,640 ఖాళీల కోసం 25,753 అపాయింట్‌మెంట్ లెటర్లు జారీ చేసినట్లు పిటీషన్‌దార్లు ఆరోపిస్తున్నారు.

మోడీ ద్వేషపూరిత ప్రసంగంపై వెల్లువెత్తుతున్న జనాగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

విద్వేషపూరిత ప్రసంగాలకు వ్యతిరేకంగా ఎన్నికల సంఘం ఎటువంటి చర్య తీసుకోకపోవటం దాని విశ్వసనీయత, స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పౌర బృందం ఆందోళనను వ్యక్తం చేసింది.

రాజస్థాన్‌లోని ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడుతూ... "కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, దేశంలోని ఆస్తులపై ముస్లింలకు మొదటి హక్కు ఉన్నదని చెప్పారు. అంటే ఎక్కువ సంతానం కలిగిన వారికి, చొరబాటుదారులకు సంపదను పంచుతారు. ఇది మీకు ఆమోదయోగ్యమైనదేనా?" అని అక్కడి ప్రజలను అడిగారు. ఇప్పుడిది రాజకీయంగా తీవ్ర దుమారాన్నే రేపుతున్నది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి తీవ్ర నష్టాన్ని తెస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఐపీఎల్ 2024 పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	వి	ఓ	పా
1 రాజస్థాన్	07	06	01	12
2 కోల్‌కత	07	05	02	10
3 హైదరాబాద్	07	05	02	10
4 చెన్నై	07	04	03	08
5 లక్నో	07	04	03	08
6 గుజరాత్	08	04	04	08
7 ముంబయి	08	03	05	06
8 ఢిల్లీ	08	03	05	06
9 పంజాబ్	08	02	06	04
10 బెంగళూర్	08	01	07	02

మ్యా : మ్యాచులు, వి : విజయాలు, ఓ : ఓటములు, పా : పాయింట్లు

'ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాలనేది నా స్వప్నం'.. 12 ఏండ్ల ప్రాయంలోనే గ్రాండ్‌మాస్టర్ హోదా పొందిన డి. గుకేశ్ 2019లో నమ్మకంగా చెప్పిన మాట ఇది. గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన అతి పిన్న వయస్కుడైన భారతీయుడిగా నిలిచిన గుకేశ్.. ఐదేండ్లలో ప్రపంచ కిరీటం దిశగా అడుగులు వేశాడు. 2024 ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ చాంపియన్‌గా అవతరించిన డి. గుకేశ్.. ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న వరల్డ్ చాంపియన్‌షిప్ టైటిల్ వేటలో చైనా దిగ్గజం డింగ్ లిరెన్‌తో పోటీపడనున్నాడు.

క్యాండిడేట్స్ కింగ్ మన గుకేశ్



- ఫిడె క్యాండిడేట్స్ టోర్నీ విజేతగా అవతరణ
- ప్రపంచ కిరీటం వేటలో డింగ్ లిరెన్‌తో ఢీ
- చాంపియన్‌గా నిలిచిన పిన్న వయస్కుడిగా రికార్డు

టోరంటో (యుఎస్‌ఏ)

17 ఏండ్ల దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించాడు. 2024 ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ విజేతగా అవతరించాడు. ప్రపంచ మేటీ ఎనిమిది మంది గ్రాండ్‌మాస్టర్లు పోటీపడిన మెగా టోర్నీలో 14 రౌండ్ల పోటీల అనంతరం భారత చదరంగ రారాజు డి. గుకేశ్ చాంపియన్‌గా నిలిచాడు. 2014లో చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత క్యాండిడేట్స్ విజేతగా నిలిచిన తొలి భారత గ్రాండ్‌మాస్టర్‌గా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ఆద్యంతం ఉత్కంఠ రేపిన 14 రౌండ్ పోటీల్లో ఆరు గంటల హోరాహోరీ ఎత్తులకు తెరదించుతూ గుకేశ్ విజయబావుటా ఎగురవేశాడు. వరల్డ్ నం.3 హికారు నకముర (యుఎస్‌ఏ)తో మ్యాచ్‌ను గుకేశ్ డ్రా చేసుకోగా.. ఇదే సమయంలో వరల్డ్ నం.2 ఫాబియానో (యుఎస్‌ఏ), వరల్డ్ నం.4 ఐయాన్ నెపొమ్నియాచి (రష్యా) మ్యాచ్ సైతం డ్రాగా ముగిసింది. దీంతో గుకేశ్ 9.0 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన విజేతగా అవతరించగా.. నెపొమ్నియాచి, ఫాబియానోలు 8.5 పాయింట్లతో తర్వాతి స్థానాలకు పరిమితం అయ్యారు. ఆఖరు రౌండ్లో అబసోవ్ (అజర్‌బైజాన్)పై విజయం సాధించిన ఆర్. ప్రజ్ఞానంద 7.0 పాయింట్లతో ఐదో స్థానంలో నిలువగా.. విదిత్ గుజరాతీ 6.0 పాయింట్లతో ఆరో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

అదిరే ఎత్తులతో.. : ఫిడె క్యాండిడేట్స్ టోర్నమెంట్ ఆఖరు రౌండ్ అత్యంత ఉత్కంఠకు దారితీసింది. ఆరు గంటల పాటు సాగిన సస్పెన్స్‌కు గుకేశ్ విజయంతో తెరదించాడు. చాలెంజర్ బెర్త్ కోసం గుకేశ్‌తో ఫాబియానో, నెపొమ్నియాచి గట్టిగా పోటీపడ్డారు. ఈ ఇద్దరు ముఖాముఖి తలపడిన మ్యాచ్‌లో ఎవరు విజయం సాధించినా.. క్యాండిడేట్స్ టోర్నీ విజేతను తేల్చేందుకు టైబ్రేకర్స్‌కు వెళ్లాల్సి వచ్చేది. 109 ఎత్తుల పాటు సాగిన మ్యాచ్‌లో 41వ ఎత్తులో ఫాబియానో వ్యూహాత్మక తప్పిదంతో నెపొమ్నియాచి పట్టు బిగించాడు. ఆఖర్లో ఫాబినాయో మళ్లీ నియంత్రణ సాధించినా.. సమయాభావంతో వేగంగా పావులు కదపాల్సి వచ్చింది. దీంతో నెపొమ్నియాచి అలవోకగా ఓటమి కోరల్లోంచి బయటపడ్డాడు. ఇద్దరూ 109 ఎత్తుల అనంతరం డ్రాకు అంగీకరించారు. అప్పటికే 71 ఎత్తుల్లో హికారు నకమురతో మ్యాచ్‌ను గుకేశ్ డ్రా చేసుకున్నాడు. క్వీన్స్ గ్యాంబిట్ డిక్లైన్డ్‌లో పోటీపడిన గుకేశ్, హికారులు ఆఖరుకు బోర్డుపై రాజులు మాత్రమే మిగలటంతో డ్రాకు అంగీకరించారు. ఇక నామమాత్రపు మ్యాచ్‌లో ఆర్. ప్రజ్ఞానంద 52 ఎత్తుల్లో అబసోవ్‌పై విజయం సాధించాడు. విదిత్ గుజరాతీ 14 ఎత్తుల్లో అలిరెజాతో డ్రా చేసుకున్నాడు.



రూ. 1 కోటి ప్రైజ్‌మనీ : 17 ఏండ్ల ప్రాయంలోనే క్లాసికల్ చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్ వేటలో నిలిచిన దొమ్మరాజు గుకేశ్.. ఫిడె క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ విజేతగా నిలిచి భారీ నగదు బహుమతి సైతం దక్కించుకున్నాడు. ఎనిమిది మంది అగ్రశ్రేణి గ్రాండ్‌మాస్టర్లు డబుల్ రౌండ్ రాబిన్ పద్దతిలో పోటీపడిన టోర్నీలో.. గుకేశ్ విజేతగా నిలిచాడు. క్యాండిడేట్స్ టోర్నమెంట్ నిబంధనల ప్రకారం ప్రతి 0.5 పాయింట్లకు రూ.3.10 లక్షల నగదు బహుమతి దక్కుతుంది. విన్నర్ టైటిల్, 9.0 పాయింట్లతో కలుపుకుని గుకేశ్ రూ. 1 కోటి ప్రైజ్‌మనీ ఖాతాలో వేసుకున్నాడు. ఆర్. ప్రజ్ఞానంద రూ.21 లక్షలు, విదిత్ గుజరాతీ రూ.18.5 లక్షలు నగదు బహుమతి రూపంలో దక్కించుకున్నారు.

వరల్డ్ నం.6 : క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ చూపిన గుకేశ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఎగబాగాడు. 14 రౌండ్ల పాటు జరిగిన క్యాండిడేట్స్ టోర్నీలో గుకేశ్ కేవలం ఒక్క మ్యాచ్‌లో ప్రత్యర్థికి తలొగ్గాడు. ఏడో రౌండ్లో అలిరెజాతో మ్యాచ్‌ను గుకేశ్ కోల్పోయాడు. కానీ ఆ పరాజయమే గుకేశ్‌ను విజయం దిశగా నడిపించిందని అతడు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపాడు. 'ఆ ఓటమితో నిరాశకు లోనయ్యాను. కానీ విరామం రోజు బాగానే ఉన్నాను. బాధాకరమైన ఓటమి చవిచూసినా.. నా ఉత్తమ ఆటతీరు కనబరిచాననే అనిపించింది. ఆ ఓటమి నాలో ప్రేరణ కలిగించింది. విజయం దిశగా అడుగులు వేసేందుకు దోహదం చేసింది' అని గుకేశ్ తెలిపాడు. ఫిడె రేటింగ్స్‌లో 2763 పాయింట్లు సాధించిన గుకేశ్.. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకున్నాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమ ర్యాంక్ భారత గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచాడు.

రన్నరప్స్‌గా హంపీ, వైశాలి : ఫిడె మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో చైనా గ్రాండ్‌మాస్టర్ టాన్ విజేతగా నిలిచింది. తొలి రౌండ్ నుంచి ఆధిక్యంలో కొనసాగిన టాన్.. 14 రౌండ్ల అనంతరం అగ్రస్థానం నిలుపుకుని చాంపియన్‌గా అవతరించింది. 9.0 పాయింట్లతో టాన్.. చాలెంజర్ బెర్త్ సాధించగా.. భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపీ, ఆర్. వైశాలి రన్నరప్‌గా నిలిచారు. వైశాలి వరుసగా ఐదు మ్యాచుల్లో విజయాలు నమోదు చేసింది. ఆఖరు రౌండ్లోనూ లాగ్నోపై 45 ఎత్తుల్లో గెలుపొందింది. కోనేరు హంపీ సైతం 62 ఎత్తుల్లో లీపై పైచేయి సాధించింది. 7.5 పాయింట్లతో నిలిచిన కోనేరు హంపీ, వైశాలిలు.. లీ తో కలిసి ఉమ్మడి రన్నరప్‌గా నిలిచారు.

శతక జైస్వాల్

- ఛేదనలో యశస్వి అజేయ సెంచరీ
- ముంబయిపై రాజస్థాన్ ఘన విజయం

ముంబయి 179/9, రాజస్థాన్ 183/1

నవతెలంగాణ-జైపూర్

రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ 17లో ఏడో విజయం సాధించింది. 180 పరుగుల ఛేదనలో యశస్వి జైస్వాల్ (104 నాటౌట్, 60 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సులు) అజేయ సెంచరీతో చెలరేగాడు. సంజు శాంసన్ (38 నాటౌట్, 28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), ఓపెనర్ జోశ్ బట్లర్ (35, 25 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 74 పరుగులు జోడించగా.. యశస్వి జైస్వాల్, సంజు శాంసన్ రెండో వికెట్‌కు అజేయంగా 109 పరుగుల భాగస్వామ్యంతో చెలరేగారు. దీంతో 18.4 ఓవర్లలోనే రాజస్థాన్ రాయల్స్ 183 పరుగులు చేసి లాంఛనం ముగించింది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ పేసర్ సందీప్ శర్మ (5/18) ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించినా.. తెలుగు తేజం తిలక్ వర్మ (65, 45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) అర్థ సెంచరీతో కదం తొక్కటంతో ముంబయి ఇండియన్స్ మెరుగైన స్కోరు సాధించింది. నెహల్ వదెరా (49, 24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మణికట్టు మాయగాడు యుజ్వేంద్ర చాహల్ (1/48) ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా నిలిచాడు.

నువ్వా.. నేనా : సొంతగడ్డ జైపూర్‌లో టాస్ ఓడిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బౌలింగ్‌కు వచ్చింది. గత మ్యాచ్‌లో ముంబయికి బంతితో చుక్కలు చూపించిన రాయల్స్ పేసర్లు.. మరోసారి ఆ జట్టును భయపెట్టారు. ట్రెంట్ బౌల్ట్, సందీప్ శర్మ విజృంభించటంతో టాప్-3 బ్యాటర్లు రోహిత్ శర్మ (10), ఇషాన్ కిషన్ (0), సూర్యకుమార్ యాదవ్ (10) 20 పరుగులకే డగౌట్‌కు చేరుకున్నారు. పవర్‌ప్లే మధ్యలోనే కీలక బ్యాటర్లను కోల్పోయిన ముంబయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ (65), మహ్మద్ నబి (23) ముంబయిని ఆదుకున్నారు. పవర్‌ప్లేలో మరో వికెట్ పడకుండా జాగ్రత్త వహించారు. ఆరు ఓవర్ల అనంతరం 45/3తో నిలిచిన ముంబయి స్వల్ప స్కోరుకు పరిమితం అయ్యేలా కనిపించింది. కానీ తిలక్ వర్మ షోతో ఆ జట్టు బలంగా పుంజుకుంది. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు సంధించిన తిలక్ వర్మ 38 బంతుల్లో స్ఫూర్తిదాయక అర్థ సెంచరీ సాధించాడు. మహ్మద్ నబి నిష్క్రమించినా.. నెహల్ వదేరాతో కలిసి జోరు కొనసాగించాడు. తిలక్ వర్మ, నెహల్ మెరుపులతో ముంబయి ఊపందుకుంది. 15.5 ఓవర్లలో 150 పరుగుల మార్క్ అందుకుంది. దీంతో 200 పరుగులు సాధ్యమే అనిపించింది. కానీ డెత్ ఓవర్లలో రాయల్స్ బౌలర్లు మరోసారి ఆకట్టుకున్నారు. వరుస వికెట్లతో ముంబయిని దెబ్బకొట్టారు. తిలక్ వర్మ, నెహల్ నిష్క్రమణ తర్వాత హార్దిక్ పాండ్య (10), టిమ్ డెవిడ్ (3), గెరాల్డ్ (0) నిరాశపరిచారు. చివరి 18 బంతుల్లో 4 వికెట్లు కోల్పోయిన ముంబయి 18 పరుగులే చేసింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులకే పరిమితమైంది.



ఐపీఎల్‌లో నేడు
చెన్నై X లక్నో
వేదిక : చెన్నై, రా။ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

ఏకధాటిగా 26 రోజులు


చిరంజీవి

చిరంజీవి నటిస్తున్న కొత్త చిత్రం 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ఫాంటసీ ప్రపంచంలోని కథాంశంతో అత్యాధునిక వీఎఫ్ఎక్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు రెడీ అవుతోంది. యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు.

ప్రస్తుతం చిత్ర బృందం ప్రొడక్షన్ డిజైనర్ ఏ.ఎస్.ప్రకాష్ నిర్మించిన 54 అడుగుల హనుమాన్ విగ్రహంతో ఉన్న హ్యూజ్ సెట్‌లో మ్యాసీవ్ స్టంట్ సీక్వెన్స్‌ను అత్యద్భుతంగా చిత్రీకరిస్తోంది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యాక్షన్ సీక్వెన్స్‌ని పర్యవేక్షిస్తున్నారు. చిరంజీవి, ఫైటర్స్ మధ్య ఉత్కంఠభరితంగా రూపొందించిన ఈ ఫైట్‌తో ఇంటర్వెల్ బ్లాక్ బ్యాంగ్-ఆన్ కానుంది. ఈ సీక్వెన్స్ ఇండియన్ సినిమాలో మును పెన్నడూ లేని విధంగా 26 వర్కింగ్ డేస్‌లో చిత్రీకరించారు. చిరంజీవి ఒక్క ఫైట్ సీక్వెన్స్ కోసం ఇన్ని వర్కింగ్ డేస్ కేటాయించడం ఇదే అత్యధికం. ఈ సీక్వెన్స్ షూటింగ్ నేటి(మంగళవారం)తో పూర్తవుతుంది. ఈ హైవోల్టేజ్ యూనిక్ యాక్షన్ బ్లాక్ అభిమానులు, మాసెస్‌ను థియేటర్‌లలో మెస్మరైజ్ చేయనుంది. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూరుస్తుండగా, డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

నవచిత్రం

ఈ సమ్మర్‌లో
నవ్వుల వర్షం ఖాయం



అల్లరి నరేష్ నటిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. సోమవారం ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను నాని లాంచ్ చేశారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఆ ఒక్కటీ అడక్కు'.. నరేష్ నాన్న ఈవీవీ డైరెక్ట్ చేసిన టైటిల్ వాడటం వలన స్పెషల్ కనెక్షన్ ఉందని అనుకుంటున్నాను. నరేష్ అద్భుతమైన నటుడు. తను బ్యాక్ టు బ్యాక్ కామెడీ సినిమాలు చేస్తుంటే వాటికి కొంచెం బ్రేక్ ఇవ్వమని నేనే కోరాను. కానీ ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ బ్రేక్‌లో తన కామెడీ మిస్ అయ్యానని అనిపించింది. ఇందులో పెళ్లి కంటెంట్ అందరూ రిలేట్ అయ్యేలా వుంది. అందరూ హాయిగా ఎంజాయ్ చేసే సినిమా అని ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. ట్రైలర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. మే 3న నరేష్‌తో కలసి సినిమాని ఎంజాయ్ చేయడానికి ఎదురుచూస్తున్నాను' అని తెలిపారు.

'అందరం కలసి కష్టపడి, ఇష్టపడి అద్భుతంగా చేసిన సినిమా ఇది. చాలా ఏళ్ళ తర్వాత మళ్ళీ కామెడీ మూవీతో వస్తున్నాను. ఖచ్చితంగా ఈ సమ్మర్‌లో మిమ్మల్ని బాగా నవ్విస్తాను' అని హీరో అల్లరి నరేష్ చెప్పారు.

'ఇందులో సిద్ధి పాత్రలో నటించా. ఈ పాత్ర తప్పకుండా మిమ్మల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తుందని ఆశిస్తున్నా' అని హీరోయిన్ ఫరియా అబ్దుల్లా అన్నారు. నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ,'ఈ సినిమాని దర్శకుడు మల్లి చాలా చక్కగా తెరకెక్కించారు' అని అన్నారు.

కూలీగా రజనీకాంత్


రజనీకాంత్

ఎప్పటికప్పుడు సరికొత్త కథలు, పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తూ తనకంటూ ఓ ప్రత్యేక స్టయిల్‌ని క్రియేట్ చేసుకున్న రజనీకాంత్ అతి త్వరలో 'కూలీ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

రజనీకాంత్, దర్శకుడు లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది రజనీకాంత్ నటిస్తున్న 171వ చిత్రం. సోమవారం ఈచిత్ర టైటిల్‌తోపాటు రజనీకాంత్ ఫస్ట్‌లుక్‌ని సైతం మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో రజనీ ఎప్పటి మాదిరిగానే తనదైన స్టయిల్‌లో సరికొత్త లుక్‌తో కూలీగా కనిపిస్తూ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న లోకేష్ కనకరాజ్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ,'ఇదొక ప్రయోగాత్మక చిత్రం. ఇందులో రజనీకాంత్ పాత్ర చాలా చాలా విభిన్నంగా ఉంటుంది. అలాగే కొంచెం నెగటీవ్ షేడ్స్‌లో ఉన్న రోల్‌లో ఆయన కనిపించే అవకాశం ఉంది. ఇది పూర్తి స్థాయి యాక్షన్‌ఎంటర్‌టైనర్. రజనీ మరోమారు ఆయన అభిమానులతో పాటు ప్రేక్షకుల్ని అలరించనున్నారు' అని అన్నారు.

సత్యభామ రిలీజ్‌కు రెడీ


కాజల్

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఈ సినిమాను మే 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ సోమవారం ప్రకటించారు.

ఈ సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. అమరేందర్ అనే కీలక పాత్రను నవీన్ చంద్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల దీన్ని తెరకెక్కిస్తున్నారు.

ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం డిజైన్ చేసిన వీడియో క్రియేటివ్‌గా ఉంది. క్రైమ్ సీన్ నుంచి రికవరీ చేసిన గన్ విడి పార్ట్స్ లోడ్ చేసి కాజల్ షూట్ చేయగా..అది క్యాలెండర్‌లో మే 17 డేట్‌ను టార్గెట్ చేస్తూ దూసుకెళ్తుంది. ఈ సినిమా రిలీజ్‌ను ఇలా ఇన్నోవేటివ్‌గా మేకర్స్ అనౌన్స్ చేయటం విశేషం. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే క్రియేట్ అయిన బజ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నారు మేకర్స్.

నా చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా..


నివేక్ష, వరలక్ష్మి శరత్‌కుమార్

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే...' పాటను మేకర్స్ విడుదల చేశారు.

'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడారు. 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది.

'నా చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా...
మబ్బుల్లో తేలిపోదా రివ్వు రివ్వునా...
ఓ కొత్త లోకం చేరి తుళ్లి తుళ్లి ఆడుకుందాం
ఎంతసేపైనా..' అంటూ సాగిందీ గీతం.

వరలక్ష్మీ శరత్ కుమార్, సినిమాలో ఆమె కుమార్తెగా నటించిన నివేక్ష మీద ఈ పాటను తెరకెక్కించారు. కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. ఈ సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ, 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. వరలక్ష్మీ శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణ. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. ఆమె తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారు. తల్లీ కూతుళ్ళ మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటాయి. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.

బ్యూటీ షూటింగ్ షురూ



డైరెక్టర్ మారుతి టీమ్ ప్రోడక్ట్, వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ హీరో, హీరోయిన్లుగా రూపొందనున్న చిత్రం 'బ్యూటీ'. బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకత్వంలో ఎ.విజయ్ పాల్ రెడ్డి నిర్మాతగా, ప్రకాష్ రౌతు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా దీన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీర శంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషనల్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మే రెండు నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు సిద్ధం మనోహర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్‌గా, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

విభజన హామీలు నెరవేరేది ఎప్పుడు?

- కలగానే మామునూరులో విమానాశ్రయం
- వరంగల్ సమస్యలపై పార్లమెంటులో పోరాడే ఎంపీ కావాలి



నవతెలంగాణ- హన్మకొండ

రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సాక్షిగా తెలంగాణ విభజన సమయంలో వరంగల్ ప్రజలకు ఇచ్చిన విభజన హామీలతోపాటు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న మామునూరులో విమానాశ్రయం, వరంగల్ నగరంలో అండర్ డ్రయినేజీ, టెక్స్‌టైల్ పార్క్ లాంటి హామీలు ఎప్పుడు నెరవేరుతాయని వరంగల్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సమస్యల కోసం పార్లమెంట్‌లో పోరాడే అభ్యర్థిని గెలిపించాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. కాగా, ఏపీ పునర్విభజన చట్టంలో కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం పొందుపరిచింది. పార్లమెంట్ సాక్షిగా ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేండ్లు గడిచినా ఇంతవరకు ఒక్క హామీని కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదు. గతంలో ఈ ప్రాంతం నుంచి గెలిచిన వారు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేదన్న ఆరోపణలు ప్రజల్లో ఉన్నాయి.

కోచ్ ఫ్యాక్టరీ కోరిక తీరేదేప్పుడు?

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమందికి ఉద్యోగ కల్పన కల్పించే అతి ప్రధానమైన కోచ్ ఫ్యాక్టరీ దశాబ్దాల కాలంగా వరంగల్ ప్రజలను ఊరిస్తూనే ఉంది. కేంద్రంలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పుతామని హామీ ఇచ్చింది. కానీ ఆ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడంతో హామీలన్నింటినీ పక్కకు పడేసింది. దేశంలో సరిపడా రైల్వే వ్యాగన్లు ఉన్నాయని ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని బీజేపీ ప్రకటించి దాన్ని గుట్టు చప్పుడు కాకుండా గుజరాత్‌కు తరలించింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో తూతూ మంత్రంగా రైల్వే ఓవరాయిలింగ్ ఫ్యాక్టరీని మోడీ ప్రారంభించారు. దీనివల్ల ఏమీ ఉపయోగం లేదని గతంలో వార్తలూ వచ్చాయి. అలాగే, బయ్యారంలో సరిపడా ఉక్కు నిలువలు ఉన్నా ఆ ప్రాంతాన్ని కనీసం పరిశీలించకుండానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ముందుకు రావడం లేదు.

ఎట్టకేలకు ప్రారంభమైన గిరిజన యూనివర్సిటీ..

గత ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలో బీజేపీ అధికారంలోకి రావడానికి విభజన హామీల్లో ఏదో ఒక హామీని నిలబెట్టుకోకపోతే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని భావించిన బీజేపీ.. ఆగమేఘాల మీద ములుగు ప్రాంతంలో ఒక ప్రయివేటు భవనంలో ప్రధాన మోడీ చేతుల మీదుగా యూనివర్సిటీని ప్రారంభించారు. అయితే అది ఎన్నికల వరకే ఉంటుందా లేక పూర్తిగా గిరిజన యూనివర్సిటీని నిర్మాణం చేస్తారా అనేది వేచి చూడాల్సిందే. వీటితోపాటు వరంగల్ మామునూరులో విమానాశ్రయం, ప్రధానంగా వర్షాకాలంలో నీట మునుగుతున్న వరంగల్ నగరాన్ని కాపాడటానికి అండర్ డ్రయినేజీ సిస్టమ్, సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రధాన సమస్యలు తీరాలంటే రాబోయే ఎన్నికల్లో వరంగల్ సమస్యలపై పార్లమెంటు సాక్షిగా పోరాడే అభ్యర్థిని గెలిపించాలని వరంగల్ ప్రజలు కోరుకుంటున్నారు.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో డీజీపీ పర్యటన

- మూడు జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్ష
- పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా పనిచేయాలి : డీజీపీ రవి గుప్తా



నవతెలంగాణ-చర్ల

ఇటు తెలంగాణ అటు ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ఆదివాసీ గ్రామాలైన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డీజీపీ రవి గుప్తా సోమవారం పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చేరుకున్న ఆయన.. అక్కడినుంచి చెన్నాపురం, పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు. డీజీపీతో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్, సీఆర్పీఎఫ్ సౌత్ జోన్ అడిషనల్ డీజీపీ రవిదీప్ సింగ్, సీఆర్పీఎఫ్ సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజీపీ చారుసిన్హా, ఎస్ఐబీ ఐజీపీ సుమతి ఉన్నారు. క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు సిబ్బందికి డీజీపీ పలు సూచనలు చేశారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వల్ల రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌కు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్ పోస్టుల వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని తెలిపారు. గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అనంతరం డీజీపీతో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. సమావేశంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు ఎస్పీ డా.శబరీష్, భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే, ఎస్ఐబీ ఎస్పీ రాజేష్, ఓఎస్డీ కొత్తగూడెం సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్, సీఆర్పీఎఫ్ అధికారులు ఆర్.కె పాండ, ఎం.కె మీన, మోహన్, రితేష్ కుమార్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బిజినెస్

రిలయన్స్ లాభాల్లో 2 శాతం తగ్గుదల

- క్యూ4లో రూ.18,951 కోట్లుగా నమోదు



న్యూఢిల్లీ : ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) లాభాలు తగ్గాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లోని మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 18,951 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.19,299 కోట్ల నికర లాభాలు సాధించింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ4 లాభాల్లో 1.8 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ రెవెన్యూ 11.3 శాతం పెరిగి రూ.2,40,715 కోట్లకు చేరింది. కంపెనీ మొత్తం వ్యయాలు 11.45 శాతం పెరిగి రూ.2,17,529 కోట్లుగా నమోదయ్యాయి.

ఆర్ఐఎల్ 2023-24కు గాను రెండో సారి డివిడెండ్‌ను ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.10 డివిడెండ్ చెల్లింపునకు ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. ఇంతక్రితం రూ.9 డివిడెండ్‌ను చెల్లించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో మొత్తంగా 2.6 శాతం వృద్ధితో రూ.9,14,472 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇంతక్రితం ఏడాదిలో రూ.8.91 లక్షల కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.8.09 కోట్లుగా ఉన్న వ్యయాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.9.14 లక్షల కోట్లకు పెరిగాయి. 2023-24లో రూ.79,020 కోట్ల నికర లాభాలు నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది రూ.73,670 కోట్ల లాభాలు ఆర్జించింది.

జియోకు బంఫర్ లాభాలు..

2023-24 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ జియో 13.2 శాతం పెరిగి రూ.5,337 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.4,716 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ.25,394 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో జియో స్థూల రెవెన్యూ 10.4శాతం పెరిగి రూ.1 లక్ష కోట్లను చేరగా.. నికర లాభాలు 11.48 శాతం పెరిగి రూ.20,607 కోట్లుగా నమోదయ్యాయి.

హైదరాబాద్‌లో రూ.4వేల కోట్ల ఆస్తుల విక్రయం

- నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్



హైదరాబాద్ : నగరంలో అధిక విలువైన ఇళ్ల రిజిస్ట్రేషన్లు పెరిగాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ప్రస్తుత ఏడాది మార్చిలో రూ.4,000 కోట్ల పైగా విలువ చేసే ఆస్తులు విక్రయించబడ్డాయని సోమవారం ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. మొత్తం 6,416 నివాస ప్రాపర్టీలు నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే విలువ 12 శాతం పెరిగింది. గత నెల రిజిస్ట్రేషన్ అయిన వాటిలో దాదాపు 70 శాతం గృహాలు 1,000 నుండి 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి. అయితే 16 శాతం ఆస్తులు రూ.1 కోటి కంటే ఎక్కువ విలువ చేసేవి ఉన్నాయి. ధరల పరంగా రూ. 25 లక్షల నుండి 50 లక్షల శ్రేణిలో ఉన్న ఆస్తుల వాటా 45 శాతంగా ఉన్నాయి. కాగా.. రూ.25 లక్షల కంటే తక్కువ ధర ఉన్న ఆస్తుల వాటా మొత్తం రిజిస్ట్రేషన్లలో 14 శాతానికి తగ్గింది. మరోవైపు రూ.1 కోటి పైగా ధర ఉన్న ప్రాపర్టీల రిజిస్ట్రేషన్‌లలో భారీ పెరుగుదల కనిపించింది. వీటి వాటా 2023 మార్చిలో 10 శాతంగా ఉండగా.. మార్చి 2024 నాటికి 16 శాతానికి పెరిగింది. ఈ రిపోర్ట్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలను పరిగణలోకి తీసుకుంది.

భారత్‌లోకి టొయోటా ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్

బెంగళూరు : ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ కంపెనీ టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) కొత్తగా భారత మార్కెట్లోకి తన ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ ఎస్‌యువిని 2.8 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో 201 హెచ్‌పి పవర్‌తో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్‌లో అనేక కొత్త ఫీచర్‌లను జోడించినట్లు టికెఎం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తెలిపారు. కాగా దీని ధరను ఆ కంపెనీ వెల్లడంచలేదు.

ఎల్‌జికి 10 లక్షల ఎసిల ఆర్డర్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జి ప్రస్తుత ఏడాదిలో 10 లక్షల యూనిట్ల ఎసి ఆర్డర్లను పొందినట్లు తెలిపింది. వివిధ శ్రేణీల్లోని తమ పోర్టుపోలియోలోని 77 మోడల్స్ ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. తమ ఉత్పత్తులు అధికంగా విద్యుత్‌ను ఆదా చేస్తాయని ఆ సంస్థ పేర్కొంది.

లోరెంజీ అపెరల్స్ బోనస్ షేర్ల లిస్టింగ్

హైదరాబాద్ : లోరెంజీ అపెరల్స్ లిమిటెడ్ జారీ చేసిన దాని బోనస్ షేర్లు లిస్టింగ్ అయినట్లు ఆ సంస్థ తెలిపింది. దాదాపు 5 కోట్ల బోనస్ షేర్లు ఏప్రిల్ 16 నుంచి ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ట్రేడింగ్ అవుతున్నట్లు పేర్కొంది. రెడీమేడ్ వస్త్రాల తయారీ, రూపకల్పన, మార్కెటింగ్ రంగంలో లోరెంజీ అపెరల్స్ కార్యకలాపాలను కలిగి ఉంది.

అంతుచిక్కని అధిష్టానం నిర్ణయం

- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు నామినేషన్ : హైకమాండ్ సూచన మేరకేనన్న మంత్రి పొన్నం
- అలిగిరెడ్డిని బుజ్జగించేందుకు అధిష్టానం పిలుపు?



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం అంతుచిక్కకుండా ఉంది. రాష్ట్రంలో ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలకు ఇంకా అధికారికంగా అభ్యర్థులను ప్రకటించలేదు. అందులోనూ ఉత్తర తెలంగాణకు కేంద్ర బిందువుగా ఉన్న కరీంనగర్‌లో మాత్రం ఆ పార్టీ నుంచి వెలిచాల రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు. సోమవారం వెలిచాల రాజేందర్ భారీ జనసందోహంతో ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. అయితే, అధికారికంగా వెలిచాలను ప్రకటించకపోయినప్పటికీ హైకమాండ్ సూచన మేరకు ఆయనతో నామినేషన్ వేయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో స్పష్టం చేశారు. దీనిపై అలిగిరెడ్డి వర్గీయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ ప్రక్రియ ముగింపు దశకు వస్తున్నా.. అభ్యర్థిని అధికారికంగా ప్రకటించకుండా కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల ఉత్కంఠకు తెరదించకుండా ఆ పార్టీ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయంపైనే అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పార్టీ సింహభాగం వెలిచాల వెంట నడుస్తుండగా.. తాను పోటీలో ఉన్నట్టుగా అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి చడీచప్పుడు లేకుండా ఉండిపోయారు. ఇదే సమయంలో టిక్కెట్ కోసం ఆయన పీసీసీ స్థాయిలో ఇంకా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్న వార్తలూ వస్తున్నా..

ఈ ఎన్నికల్లో వెలిచాలను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతుండటం వెనుక వెలిచాల అభ్యర్థిత్వం ఖరారే అన్న సంకేతాలకు బలం చేకూర్చుతోంది. అయితే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి పిలిపించినట్టు తెలిసింది. అధిష్టానం పెద్దలు ఆయనతో మాట్లాడి సర్దిచెప్పే అవకాశాలు లేకపోలేదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

ప్రతిపక్షాలు సిద్ధాంతాలను పక్కనపెట్టాయి



- కూటమిలో కుంపట్లు మొదలయ్యాయి
- మరో సారి నరేంద్రమోడీ ప్రధాని అవుతారు
- చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో.. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రతిపక్షాలు తమ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి ఇండియా కూటమి పేరుతో ఏకమయ్యాయని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఎన్నికల నిర్వాహణ కార్యాలయంలో మంత్రి పీయూష్ గోయెల్, రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్‌తో కలిసి చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పీయూష్ గోయెల్ మాట్లాడుతూ.. కూటమిలోని పార్టీలకు ఒకరంటే మరొకరికి పడదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ కేరళకు వెళ్లి విజయన్‌ను, బెంగాల్‌కు వెళ్లి మమతా బెనర్జీని విమర్శించడం ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలోని నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, యువత సహా అన్ని వర్గాల ప్రజల కోసం మోడీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. మోడీ అనుసరించిన సమర్థవంతమైన విధానాలతో భారతదేశంలో పేదరికం తగ్గిందన్నారు.

భూమి పోతే ఆత్మహత్యలే శరణ్యం

- గ్రీన్‌ఫీల్డ్ హైవే సర్వేను అడ్డుకున్న రైతులు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మంచిర్యాల నుంచి వరంగల్ వరకు చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వ్యవసాయ భూములు పోతే ఆత్మహత్యలే శరణ్యమని ములుగు జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట బాధిత రైతులు స్పష్టం చేశారు. సోమవారం ఇస్సిపేట శివారులో చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వేను రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నుంచి హన్మకొండ జిల్లా ఊరుకొండ వరకు చేపట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే.. మండలంలోని మొగుళ్లపల్లి, మేదరమెట్ల, ఇస్సిపేట, రంగాపూర్ గ్రామాల ద్వారా వెళుతుంది. ఆర్ఐ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులు సర్వే నిర్వహిస్తుండగా రైతులు పురుగుల మందు డబ్బాను పట్టుకొని నిరసన వ్యక్తం చేసి సర్వేను అడ్డుకున్నారు. జాతీయ రహదారికి ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయ భూములు ఇవ్వమని భూ నిర్వాసిత రైతులు తెలిపారు. జాతీయ రహదారిలో చాలామంది రైతులు తమ వ్యవసాయ భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా భూమిని నమ్ముకుని వ్యవసాయాన్ని చేస్తున్న తమకు.. భూమి పోతే జీవనోపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ప్రకారం కాకుండా ప్రభుత్వ రేటు ప్రకారం భూములకు ధరలు నిర్ణయించడం రైతులను మోసం చేయడమేనన్నారు.

బలవంతంగా రోడ్డు నిర్మాణం పనులు చేపడితే కుటుంబమంతా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామన్నారు. అనంతరం రైతులందరూ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునితకు సర్వేను ఆపాలంటూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు రాంరెడ్డి, అన్నారెడ్డి, లింగారెడ్డి, ముత్తరెడ్డి, సంపత్‌రావు, కృష్ణ, కొమురయ్య, సుధాకర్ రావు, నరసింగరావు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలి

- పరిశ్రమలతో పర్యావరణానికి తీవ్ర హాని
- భూమిని కాపాడుకుందాం.. జీవకోటిని రక్షిద్దాం
- ఏక్లాస్‌పూర్ గ్రామస్తులు



నవ తెలంగాణ -మరికల్

నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఏక్లాస్‌పూర్, చిత్తలూరు గ్రామాల పరిధిలో ఉన్న ఇథనాల కంపెనీకి వ్యతిరేకంగా గ్రామస్తులు నిరసన తెలిపారు. సోమవారం ధరిత్రీ దినోత్సవం నిర్వహించారు. చిత్తలూరు గ్రామంలో ఏక్లాస్‌పూర్ రైతు మండలి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వస్తున్న విత్తనాల కంపెనీ రద్దు చెయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 28 ఇథనాల్ కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గాలి, నీరు, భూమిని కాలుష్యం చేసే ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేడు పర్యావరణ కాలుష్యం పెరిగిపోవడంతో భూతాపం పెరిగి.. మంచు కరిగి.. సముద్రమట్టం పెరిగి వివిధ సముద్రతీర పట్టణాలు కొట్టుకపోయే ప్రమాదాలు ఎక్కువయ్యాయన్నారు. కాలుష్యకారక పరిశ్రమలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పోషించడంతో భూమి మండిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా జీవకోటికి, మానవుల మనుగడకు పూర్తి ప్రమాదం ఏర్పడే అవకాశం ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని భూమిని కాపాడటానికి అడవులను పెంచడం, కాలుష్యాన్ని నివారించడం, కాలుష్యకారక పరిశ్రమలను నిలుపుదల చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని ధరిత్రి దినోత్సవాన్ని ఏక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహించారు.

ప్రజలు కూడా నిత్యజీవితంలో ప్లాస్టిక్‌ను వాడటం తగ్గించుకొని పర్యావరణానికి హాని కలిగే పనులు చర్యలు చేపట్టొద్దని సూచించారు. చెట్లను నరక వద్దని, గుట్టలను, సహజ వనరులను కాపాడాలని కోరారు. వాగుల నుంచి ఇసుకను అడ్డగోలుగా తరలించొద్దన్నారు.

సహజ వనరుల పరిరక్షణ కోసం ఎవరికి వారు చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే జీవావరణం, పర్యావరణం కాపాడబడి జీవవైవిధ్యం కొనసాగుతుందన్నారు. ఏక్లాస్ పూర్ రైతు మండలి ప్రతినిధులు ఉచోళ్ల రామచంద్రయ్య, మహేష్, బి.రామచంద్రయ్య, ఎండి ఆలీసబ్, పూజారి రాయప్ప, వెంకటప్ప, కుమ్మరి ఆంజనేయులు, ఎండి కథల్ తదితరులు పాల్గొన్నారు.

నిండా ముంచిన అంకుర్ సీడ్స్

రైతుల నిరసన.. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-గణపురం

అంకుర్ సీడ్స్ వాడితే మంచి దిగుబడి వస్తుందని రైతులకు ఆశ చూపి మాయమాటలు చెప్పి.. దిగుబడి వచ్చాక ఆ సీడ్స్‌ను తామే కొనుగోలు చేస్తామని నమ్మించి నిండా ముంచిన సంఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో చోటుచేసుకుంది. బాధిత రైతులు చేసేదేమీ లేక సోమవారం అంకుర్ సీడ్స్ వరితో రోడెక్కి ధర్నా చేశారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండల కేంద్రానికి చెందిన 23మంది రైతులకు అంకుర్ సీడ్స్ వాడితే బాగా దిగుబడి వస్తుందంటూ 86 ఎకరాలకు సరిపోను ధాన్యాన్ని అంకుర్ సీడ్స్ ప్రతినిధులు ఇచ్చారు. దాంతో రైతులు దండు రాములు, దయ్యాల భద్రయ్య, మల్లయ్య, వడ్లకొండ దుర్వాసులు, వడ్లకొండ తిరుపతి, మామిండ్ల సారంగపాణి, పొట్లూరి సురేష్, రవి, కుమార్, తదితర రైతులు అంకుర్ సీడ్స్ వరి సాగు చేస్తున్నారు. 130 రోజులకు పంట దిగుబడి వస్తుంది. 60 రోజులకు పొట్టకు రావాల్సి ఉండగా 35 రోజులకే వచ్చింది. దాంతో ఆందోళన చెందిన రైతులు కంపెనీ ప్రతినిధులకు సమాచారం అందించారు. అప్పటి నుంచి కంపెనీ ప్రతినిధులు రైతుల ఫోన్లు ఎత్తకుండా నిర్లక్ష్యం వహించారు.

దాంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. వేసిన పంట కూడా ఎకరాకు ఐదు బస్తాలు కూడా రాని పరిస్థితి. మొత్తం ధాన్యం తాలుగా ఉంది. దాంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సాంబమూర్తి.. సీడ్స్ ప్రతినిధులతో మాట్లాడి రెండు రోజుల్లో రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలలపై నిషేధం

- హాంకాగ్ ప్రభుత్వం నిర్ణయం



న్యూఢిల్లీ : భారత్‌కు చెందిన ప్రముఖ మసాలల తయారీ సంస్థలు ఎవరెస్ట్ ఫుడ్స్, ఎండిహెచ్‌లకు హాంకాంగ్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. ఆ రెండు కంపెనీలకు చెందిన మసాల ఉత్పత్తుల్లో క్రిమిసంహారకాలు మోతాదుకు మించి ఉన్నాయని స్పష్టం చేసింది. ఎవరెస్ట్ మసాల దినుసుల్లో ఇథిలీన్ ఆక్సైడ్ మోతాదుకు మించి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని సింగపూర్ ప్రభుత్వం గత వారం తెలిపింది. తాజాగా హాంకాంగ్ సెంటర్ ఫర్ ఫుడ్ సేఫ్టీ (సిఎస్ఎఫ్)అథారిటీ విభాగం ఏప్రిల్ 5న నిర్వహించిన సాధారణ తనిఖీల్లో ఎండిహెచ్ గ్రూప్ తయారు చేసిన మద్రాస్ కర్రీ ఫౌడర్, సాంబార్ మసాల్ ఫౌడర్, కర్రీ ఫౌడర్‌లలో ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తించామని అధికారికంగా ప్రకటించింది. దీంతో మసాల దినుసుల్ని అమ్మకాల్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఎవరెస్ట్ గ్రూప్ తయారు చేసిన కూరల మసాలల్లో పురుగుమందుల్ని గుర్తించినట్లు తెలిపింది. ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా వాడొద్దని అక్కడి ప్రజలకు సింగపూర్ ఫుడ్ ఏజెన్సీ సూచించింది.

జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు 25శాతం పెంపు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన ఫుడ్ డెలివరీ ఫీజు 25 శాతం పెంచింది. ప్రతి ఫుడ్ ఆర్డర్ మీద ఇకపై రూ.5 చొప్పున వసూలు చేయనున్నట్లు వెల్లడించింది. పెంచిన ఫీజు ఈ నెల 20 నుంచే అమల్లోకి వచ్చిందని తెలిపింది. ప్రారంభంలో ప్రతి ఆర్డర్ మీద రూ.2 చొప్పున వసూలు చేసిన ఫీజును గతేడాది అక్టోబర్‌లో రూ.3, జనవరిలో రూ.4లకు పెంచేసింది.తాజాగా రూ.5కు చేర్చింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి,హైదరాబాద్, లక్నో నగరాల్లో పెంచిన ఫీజును అమలు చేస్తు న్నట్లు పేర్కొంది. ఏడాదికి దాదాపు 90 కోట్ల ఆర్డర్లను డెలివరీ చేస్తోంది.

టాటా మ్యాజిక్ 4 లక్షల యూనిట్ల అమ్మకాలు

న్యూఢిల్లీ : టాటా మోటార్స్ తన టాటా మ్యాజిక్ అమ్మకాలను 4 లక్షల యూనిట్ల మైలురాయికి చేరినట్లు తెలిపింది. ఈ రెండు ఇంధనాల వాహనాన్ని 60 లీటర్ల సిఎన్‌జి, 5 లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఆవిష్కరించింది. 694 సిసి ఇంజిన్, పది సీటర్ల ఈ వాహనానికి 2 ఏళ్ల లేదా 72వేల కిలోమీటర్ల వారంటీతో అందిస్తుంది. గత కొన్నేళ్లుగా ఈ వాహనాలు విజయవంతంగా రాణిస్తున్నాయని టాటా మోటార్స్ ప్యాసింజర్స్ బిజినెస్ హెడ్ ఆనంద్ ఎస్ తెలిపారు.